
# SAMSODHANA

Quarterly Journal of Telugu Research

Volume 2    July 2018    Number 3



# సంశోధన

త్రైమాసిక తెలుగు పరిశోధన పత్రిక


సంపుటి 2    జులై 2018    సంచిక 3



# SAMSODHANA

## Quarterly Journal of Telugu Research

Volume 2 July 2018 Number 3



# సంశోధన

## త్రైమాసిక తెలుగు పరిశోధన పత్రిక

సంపుటి 2 జులై 2018 సంచిక 3



# శైవ సాహిత్యం-భక్తితత్త్వం

డా. ఎం. రామనాథం నాయుడు

"నమశ్శివాయ" అనే పంచాక్షరాలకు న-నభము (ఆకాశం), మరుత్ (వాయువు), శి-శిఖి (అగ్ని), వా-వారి (జలం), పంచభూతాత్మకుడు, పరమశివుడు, శక్తి స్వరూపుడయిన ఆదిదేవుని అనుగ్రహం పొంది, సర్వపాపాలు పోతాయనేది శివభక్తుల నమ్మకం.

'శివం' అనే మాటకు కల్యాణం, శుభం అనే అర్థాలున్నాయి. కల్యాణాన్ని, శుభాన్ని కలిగించేవాడు శివుడు. శుభంకరుడు కాబట్టి శివారాధాన ఎప్పుడూ శుభాన్నే కలిగిస్తుందని, తమ మనస్సును అదుపులో వుంచుతుందని శివభక్తులకు అమితమైన నమ్మకం. "శివునాజ్ఞలేనిదే చీమయినా కుట్టద"నేది జానపదుల నమ్మకం. హైందవ మత సంప్రదాయంలో పరమశివుడిని అధిదేవతగా ఆరాధించే శాఖను 'శైవం' అంటారు. 'శైవం' అంటే శివుడే తమ దేవుడు అనుకునే ఒక మతమని, శివసంబంధమైనదని, శైవుడంటే 'శివుని భక్తుడు' అనే అర్థాలు నిఘంటువుల్లో చెప్పబడ్డాయి.

శైవానికి సంబంధించిన ఎన్నో విశేషాలు మన వేదాల్లోనూ, పురాణ ఇతిహాసాల్లోనూ కన్పిస్తాయి. చారిత్రకంగా పరిశీలిస్తే శైవారాధన గురించి మెగస్తనీసు కూడా చెప్పుకొచ్చాడు. పల్లవుల కాలంలో శైవ, బౌద్ధ, జైన మతాల మధ్య ఘర్షణలు జరిగినట్లు తెలిపే ఆధారాలు కూడా వున్నాయి. అనాదిగా శివశక్త్యాత్మక ఆరాధనలు మనదేశంలో జరుగుతుండడం వల్ల 'శైవం' ఎంతో ప్రాచీనమైనదిగా భావింపబడుతోంది.

శైవమత అనుయాయుల్లో పాశుపతులు, కాపాలికులు, కాలాముఖులు, గోరక్షనాథులు మొదలైన తెగలు ఏర్పడ్డాయి. తెలుగు దేశంలో కాలాముఖ, పాశుపత శైవమత సంప్రదాయాలు వ్యాపించిన నాటికే ద్రవిడ దేశంలో శివభక్తులైన నయనారులు ఉదయించారు. వాళ్ళు 'భక్తి' ప్రధానమైన శైవమతాన్ని బాగా వ్యాప్తిలోకి తీసుకు వచ్చారు. నయనారులనే శివభక్తుల గాథలు దేశంలో బాగా వ్యాపించి ప్రజల హృదయాల్లో నూతన ఉత్తేజాన్ని రేకెత్తించి భక్తితో జనసామాన్యులకు శైవం మీద



అభిమానాన్ని, ప్రగాఢ విశ్వాసాన్ని కలిగించి భక్తి ఉద్యమానికి గట్టిపునాదులు వేయబడ్డాయి.

మధ్యయుగం నాటి భారతీయ సాహిత్యంలో రెండు విభిన్న ధోరణులు కన్పిస్తాయి. ఒకటి 'భక్తితత్త్వం', రెండు 'సామాజిక నిరసన', ఇస్లాం మతం దేశంలో ప్రవేశించినప్పుడు హిందూ-ఇస్లాం మతాల భావ సమన్వయం కోసం భక్తితత్త్వం ఎంతో దోహదం చేసింది. మతం పేరిట సాగే కర్మకాండలకు విసిగివేసారిన ప్రజలు నిర్గుణ, నిరాకారుడైన భగవంతుని పట్ల గురిపెంచుకున్నారు. ఇస్లాం, హిందూ మత విభేదాలకు, సంఘర్షణలకు అతీతమైన 'భక్తి' ఒక ఉద్యమంలా దేశంలోని అన్ని ప్రాంతాలలో పెంపొంది, చక్కని సాహిత్య సృష్టికి దారితీసింది.

భక్తి కవుల రచనల ద్వారా సంఘంలో ఐక్యత సమన్వయం సాధ్యమైంది. భక్తి తత్త్వ కవులు మతాన్ని, కులాన్ని నిరసించారు. మతాల కట్టుబాట్లను ఖండించారు. ప్రజలందరికీ అర్థమయ్యే తేలిక భాషలో, ప్రజలు పాడుకునే విధంగా రచనలు చేశారు. అందువల్ల 'భక్తి' విశేషంగా వ్యాప్తి చెందింది.

భక్తిని శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం అని నవ విధాలుగా చెపుతారు. ఎన్నో జన్మల ఫలితంగా లభించిన మానవ జన్మ ధర్మమార్గంలో నడవాలని, "పరోపకారార్థమ్ ఇదం శరీరమ్" అన్నట్టు ఇతరులకు ఉపకారం చేయాలేకాని అపకారం మాత్రం తలపెట్టకూడదని కూడా చెప్తుతారు. అలాగే మనకు మానవ జన్మను ప్రసాదించిన భగవంతునిపై నిర్మలమైన భక్తిని చూపితే జన్మ ధన్యమవుతుందంటారు. 'భక్తి' అనేది భగవంతునికి, భక్తునికి అనుసంధానంగా వుంటుంది.

అందుకే వేమన "భక్తి యున్నచోట పరమేశ్వరుడుండు
భక్తిలేని చోట పాపముండు
భక్తి గలుగు వాడు పరమాత్ముడేనయా" అని భక్తి కలిగివున్న భక్తుడిని పరమేశ్వరుడితో సమానంగా చూచాడు.

అలాగే "ఆఱు మతములందు నధికమైన మతము
లింగమతము కన్న లేదు భువిని" అని కూడా ఆయన అన్నాడు. (శైవం, వైష్ణవం, కాపాలికం, జైనం, శాక్తేయం, చార్వాకం) అలాంటి మతాల్లో అధికమైన శైవమతాన్ని ప్రచారం చేయడమే పరమలక్ష్యంగా శివకవులు పెట్టుకుని సాహిత్య

రచనలు చేయసాగారు. భక్తిని ప్రధానంగా పెట్టుకుని సమాజంలో వర్ణాశ్రమ భేదాల్ని రూపుమాపడానికి ఆవేశపూరితమైన వీరశైవులు పూనుకున్నారు.

తెలుగు సాహిత్య చరిత్రలో 1200-1300 వరకుగల కాలాన్ని శివకవి యుగంగా ప్రతిపాదించి సమాజంలో వున్న శైవమత ప్రాముఖ్యాన్ని తెలుపుతూ, దానిని ప్రచారం చేయడానికి వచ్చిన సాహిత్యమే "శైవ సాహిత్యమ"ని అచార్య పింగళి లక్ష్మీకాంతంగారు ప్రతిపాదించగా, శివాధిక్యాన్ని ప్రతిపాదిస్తూ శివభక్తుల కథలను, వారి ఆచారాలను వివరిస్తూ సామాన్య ప్రజలను శైవమతం వైపు మరల్చడానికి రాయబడ్డ సాహిత్యమే శైవసాహిత్యమని ఆచార్య గంటిజోగి సోమయాజిగారు అన్నారు.

పండితత్రయంగా పిలువబడే శ్రీపతి పండితుడు, శివలెంక మంచన పండితుడు, మల్లికార్జున పండితుడు తెలుగునాట శివభక్తిని ప్రదర్శించి, శైవమత ప్రచారం కోసం విశిష్టమహిమలను చూపారు. శైవ కవిత్రయం అనబడే నన్నెచోడుడు, మల్లికార్జున పండితారాధ్యుడు, పాల్కురికి సోమనాథుడు శివభక్తిని ఉద్బోధించు గ్రంథాల్ని రచించారు. వీరు అసాధారణ శక్తి సంపన్నులు, మహాకవులు, గొప్ప పండితులు.

శైవుడైన నన్నెచోడుడు పరమేశ్వరుడిని వేదకర్తగా సకల కర్మ ఫలదాతగా వర్ణించి, శివాధిక్యతను ప్రదర్శించే "కుమార సంభవం" అనే రచన చేశాడు. దీంతో తెలుగు సాహిత్య చరిత్రలో శైవమత ప్రధానాన్ని తెలిపే రచన వ్యాప్తిలోనికి వచ్చిందని చెప్పవచ్చు.

కన్నడ నాట బసవేశ్వరుని ప్రాశస్త్యాన్ని గమనించి తనదంటూ ఒక శైవతత్త్వాన్ని ప్రతిపాదించిన గొప్ప పండితుడు పండితారాధ్యుడు. ఆయన తన శివతత్త్వ సారంలో

"పూజింపుడు పూజింపుడు

పూజింపుడు శివుని భక్తి బూజింపుడు" అని శివునిపైగల భక్తి భావాన్ని ప్రదర్శించాడు. అలాగే మహదేవయ్య అనే శివభక్తుడు పూజాసామగ్రికి తన పాదాలు తగిలాయని తన కాళ్ళను ముక్కలు ముక్కలుగా నరుకుకుని పాప ప్రాయశ్చిత్తంతో పడివుండడాన్ని పండితారాధ్యుడు చూచి అతని వీరభక్తికి మెచ్చి శివాలయంలోని దీప తైలాన్ని తెచ్చి తుత్తునియలై పడివున్న అతని పాదాలను చక్కగా కూర్చి తైలం పూశాడు. దాంతో మునుపటి వలనే మహదేవయ్యకు పాదాలు వచ్చాయి. అక్కడున్న భక్తులు పండితుని మహిమలను అనేక విధాలుగా ప్రశంసించారు. తర్వాతి కాలంలో అన్నమయ్య వెంగమాంబ లాంటి మహిమాన్వితులు ఇలాంటి మహిమలను ఎన్నింటినో

శివకవులలో పాల్కురికి సోమనాథుడు అగ్రగణ్యుడు. అయన పరమ శివుని ప్రమథగణాలలో ఒకడైన భృంగిరిటి అవతారమని శైవుల విశ్వాసం. శివుని ఆదేశాను సారమే అతడు లోకంలో శివభక్తిని ప్రచారం చేశాడు. అతడు నియమ నిష్ఠలు పాటించి శైవ సమయదీక్షను నిర్వహించిన అవిరళ శివభక్తి తత్పరుడు. అతనికి వీరశైవ మత ప్రచారమే పరమధ్యేయం. అందుకు కంకణం కట్టుకుని సాహితీ రూపంలో బాగా ప్రచారం తీసుకువచ్చిన అసమాన మేధాశాలి. శైవం మానవుల మధ్య, కులాలమధ్య అసమానతల్ని ఎత్తిచూపింది. సహపంక్తి భోజనాలను ఆహ్వానించింది. మోక్షానికి భక్తి ఒక్కటే మార్గమని నొక్కి చెప్పింది.

పాల్కురికి సోమనకు శివుడంటే బసవేశ్వరుడే. బసవేశ్వరుని కథలను వస్తువుగా స్వీకరించి స్వయం ప్రతిభతో దేశి సంప్రదాయంలో వీరశైవ భక్తిని నవరసభరితంగా బసవపురాణంలో రచించాడు.

శివుడు అయోనిజుడు. ఆదిమధ్యాంతరహితుడు. అది తెలిసినా సోమనాథుడు సామాన్య ప్రజల్లో తల్లి లేని బిడ్డ ఏవిధంగా జీవిస్తాడన్న విషయాన్ని శివునికి అనువర్తింపజేశాడు. అతనికి కూడా తల్లి వుండి వుంటే బాగుండునని పాఠకులు తల్లడిల్లే విధంగా సోమన వర్ణించాడు.

"తల్లి గల్గినయేల తపసిగావచ్చు
తల్లి గల్గిననేల తలజడల్గట్టు
తల్లియున్న విషంబు ద్రావనేలిచ్చు
దల్లి యుండిన దోళ్ళు దాల్పనేలిచ్చు" అని కవి తల్లి పాత్రయైన బెజ్జమహాదేవి నోట పలికించాడు.

శివయ్య స్మశానంలో తిరుగుతున్నాడు. తలలోని వెంట్రుకలు పురిగట్టుకు పోయాయి. విషం తాగి విష కంఠుడయ్యాడు. బట్టలు లేక పులిచర్మం కట్టుకునాన్నడనే విషయాన్ని కళ్ళకు కట్టినట్టు, ఎంతటి కఠిన హృదయమైనా ద్రవించే విధంగా వర్ణించడం అద్భుతం.

బెజ్జమహాదేవి లింగాన్ని చూచి శివుడని భ్రమించి పసిబిడ్డగా చేసుకుని తొడపై పెట్టుకుని లాలిస్తుంది. ఉయ్యాలలో పడుకోబెట్టి జోకొడుతుంది. అప్పుడు పసిబాలుడైన శివయ్య ఆమె మహిమను జగత్తుకు తెలియజెప్పడానికి వ్యాధి సోకిన విధంగా నటిస్తాడు. నా శివయ్యకు ఏమైందని తల్లి దల్లడిల్లిపోతుంది. భయంతో వణికిపోతుంది. దుఃఖిస్తూ కేకలు పెడుతుంది. నా బిడ్డలేని నా జన్మ ఎందుకని చివరకు తన తలనే

జగత్తుకే ఈశుడు జగదీశ్వరుడు. అటు వంటి వాడిని పసిబాలుడుగా భావించి, లాలించి అతని ఆలనా పాలనలో ఆనందాన్ని అనుభవిస్తూ, మూర్తీభవించిన మాతృత్వంతో అతనిని సేవించడం సామాన్యులకు వీలుపడదు. ఒక తల్లి తన బిడ్డపై గల అవ్యాజ్యమైన అనురాగంతో మమకారంతో తన బిడ్డ పరమేశ్వరుడని తెలిసినా అది మరచిపోయి బిడ్డపై గల ప్రేమతో మాతృధారను కురిపించడం అమోఘం. ఇది వాత్సల్య భక్తికి చక్కటి ఉదాహరణ యశోద కూడ చిన్ని కృష్ణుడిని ఇలాంటి వాత్సల్య భక్తితో సేవించింది.

### ముగ్ధ సంగయ్య

కపటంలేని ప్రవర్తనకు సంగయ్య పాత్ర చక్కటి నిదర్శనం. ఇతనొక మహాత్ముడు. ఇలాంటి వాళ్ళు వెలుగులోకి రావడం చాలా అరుదుగా కనిపిస్తుంది. ఇతను ఎలాంటి ముగ్ధుడంటే చాలా ఆశ్చర్యం వేస్తుంది. కొంతమంది మగ వాళ్ళు అందంగా తయారై వేశ్యల ఇళ్ళకు వెళ్ళడం చూచి శివపూజకు వెళ్ళుతున్నారేమోనని భ్రమించే వాడు. అంతే కాదు నన్ను కూడా వాళ్ళందరూ వెళ్ళేచోటుకు వెళ్ళేవిధంగా చేయమని బసవణ్ణను వేడుకుంటాడు. అతను కూడా వేశ్యల ఇంటికి వెళ్ళే విధంగా అవకాశం కల్పిస్తాడు బసవణ్ణ.

సంగయ్య వేశ్యావాటికకు వెళ్ళి అక్కడ ఒక ఇంటిలోని మంచంపై కూర్చుంటాడు. అతనికెదురుగా అలంకార భూషితయైన ఒక వేశ్య వచ్చి నిల్చుంటుంది. అతను ఆమెను చూచి అమాయకంగా నీనుదుట విభూతి ఎక్కడ? మెడలో రుద్రాక్షలు ఏమాయె? జట లేదే అని అడిగాడు. అతని అమాయకత్వానికి ఆమె నవ్వుకుని సుగంధ ద్రవ్యాల్ని చూపి విభూతి అని, మణులను రుద్రాక్షలని, తన జడను జట అని చూపుతుంది. సంగయ్య నమ్ముతాడు. తర్వాత శివపూజకు పూనుకుంటాడు. అతని ప్రవర్తనను చూచి ఆమె హృదయం ద్రవించింది. అతనికి పూజా సామగ్రిని అందజేస్తుంది. సంగయ్య పట్ల వేశ్యల హృదయంలో భక్తిభావం అల్లుకుపోతుంది. సంగయ్య కథ నిశ్చలభక్తికి చక్కటి ఉదాహరణ. తనమనస్సు ఎప్పుడైతే నిర్మలంగా నిశ్చలంగా వుంటుందో అప్పుడు మన మనస్సు చంచలం కాదు.

### గొడగూచి

శివభక్తి మెండుగాగల అమాయకపు బాలిక గొడగూచి. ఈమె తన తండ్రి చెప్పిన మాటను తు.చ. తప్పకుండా పాటించాలనుకున్న ముగ్ధబాల. తాను తెచ్చిన పాలను శివయ్య ఆరగించలేదని తాపత్రయపడుతుంది. శివయ్యకు పాలు



తాగించకపోతే తన తండ్రి దండనకు గురి అవుతానేమోనని భయపడుతుంది. అందుకు అమాయకపు బాల తన ముగ్ధమనస్సుతో పాలేల యారగింపవు లింగమూర్తి? పాలు వేడిగా లేవా లేక కమ్మదనం తగ్గిందనా? పలుచబడ్డాయా? నెయివేయలేదనా? పొద్దుపోయిందా? అని నానారకాలుగా ప్రశ్నల వర్షం కురిపిస్తుంది. అతను సమాధానం చెప్పకుండా మౌనం వహించగా 'గుక్కెడైనా తాగు స్వామీ! అని బ్రతిమలాడుతుంది. చేతులెత్తి మొక్కుతుంది. కోపగించుకుంటుంది. చేతులు విరుచుకుంటుంది. ఆందోళన పడుతూ కాళ్ళు విదిలించుకుంటుంది. నేలపై పడి పొర్లుతూ ఏడుస్తుంది. చివరకు శివయ్య కరుణించి పాలను ఆరగించి పసిబాలను బుజ్జగిస్తాడు. ఇక్కడ మనకు ముగ్ధ భక్తి కనిపిస్తుంది.

### సిరియాళుని కథ

ఈ కథ శివకవుల వస్తుప్రీతికి నిదర్శనం. ఆనాడు సమాజంలో ఈ కథ జరిగినట్టు భావించవలసి వస్తుంది. మాయా తపసిగా వచ్చిన పరమేశ్వరునికి కన్న కొడుకునే వంటగా తయారుచేసి ప్రసాదం పెట్టే తల్లిదండ్రుల వృత్తాంతంగల సిరియాళుని కథ శివభక్తి తత్పరతకు పరాకాష్ట. శివభక్తులు, జంగమదేవరలు, ప్రమథల అవతారంగా భావించే తత్త్వం వీరి కథలో కనబడుతుంది.

### భక్త కన్నప్ప

శివయ్యకు తన కన్నులను అందించిన పరమ నిష్ఠావంతుడు. పాల్కురికి సోమనాథుని రచనలు పూర్తిగా శివభక్తియుక్తితో ప్రస్తుతించటం వీరి ధ్యేయం. పరమాత్మునితో సమానంగా శివభక్తుల్ని భావించి ఆయా పాత్రలను మలచడం శివకవుల ప్రత్యేకత. అలాగే పాత్రలను ఒకే మూసలో పోసినట్టు కాకుండా వైవిధ్యం కలిగివుండేటట్టు చేయడం మరో ప్రత్యేకత. సోమన అనంతర కాలంలో శ్రీనాథ మహాకవి సోమన కంటే రెండడుగులు ముందుకు వేసి తన హరవిలాసమనే కావ్యంలో "భక్తులకు భస్మమే కదా ప్రాణరక్ష" అని భక్తుల నోట పలికించి చరితార్థుడయ్యాడు.

తెలుగు సాహిత్య చరిత్రలో 12వ శతాబ్దంనాటి శివకవులు శైవమత వ్యాప్తిని దృష్టిలో పెట్టుకుని కవిత్వం రాశారు. వారు సంస్కరణ దిశగా నడచిన ఉద్యమకారులు. సామాన్య ప్రజాజీవితానికి అక్షర రూపం ఇచ్చారు. వారు ప్రతిపాదించిన భక్తిలో ప్రధానంగా ప్రేమకనిపిస్తుంది. శివభక్తి అపారంగా వుంటుంది. లింగపూజ చేయడం ఒక ఎత్తు. జంగమయ్యను సేవించడం మరో ఎత్తు. వీరిది భక్తునికీ, భగవంతునికీ తేడా చూపని నిర్భరభక్తి.

శివకవులు సమానత్వం కోసం "వీరశైవ మతాన్ని" ప్రతిపాదించారు. కావ్య ప్రయోగాలలో కూడా అతి సామాన్యునికి అర్థమయ్యే భాషను వాడారు. ద్విపదను ఎంచుకున్నారు. జానుతెనుగును ఆదరించారు. మార్గ, దేశి పద్ధతుల్లో దేశి పద్ధతికే పట్టం కట్టారు.

కన్నడనాట క్రీ.శ. 12వ శతాబ్దంనాడు బసవణ్ణ అసమానత, అస్పృశ్యతలపై పోరాటం చేసి కులమతాలకన్నా 'మానవత్వం' గొప్పదని చాటి చెప్పిన మానవతావాది. ఆయన సమసమాజ నిర్మాణానికి ఎనలేని సేవచేసిన విప్లవ కారుడు. విశ్వమానవుడు. ఆయన బసవ భవ్యతకు దర్పణం. బసవణ్ణ వీరశైవానికి మూలపురుషుడు.

బ్రాహ్మణ ఆధిక్యాన్ని నిరసిస్తూ, వర్ణాశ్రమ ధర్మాన్ని వ్యతిరేకిస్తూ వీరశైవ సంప్రదాయాన్ని స్థాపించాడు బసవణ్ణ. దేశవ్యాప్తంగా 11వ శతాబ్దం చివరికి 'శైవం' బాగా వృద్ధిచెంది. తర్వాత 12వ శతాబ్దాం నాటికి శైవ బలం కొంత తగ్గింది. ఈ క్రమంలో కన్నడనాట ఉద్భవించిన శైవమతంలో నూతన ఒరవడిని బసవణ్ణ ప్రవేశపెట్టాడు. ఆనాడు మనుషుల మధ్యగల భేదభావాల్ని తొలగించి, సాంప్రదాయ ఛందో సాహిత్యాన్ని పక్కకు నెట్టి, వచన సాహిత్యానికి అగ్రతాంబూలమిస్తూ వీరశైవ సాహిత్యం నిర్మించబడింది. ఆనాడు బసవణ్ణ కన్నడ దేశాన్ని శివభక్తి పారవశ్యంతో ముంచెత్తాడు.

బసవణ్ణ గొప్ప శివభక్తుడు. భక్తే బసవన మతం. భక్తభండారి అనే పేరుతో ప్రసిద్ధికెక్కాడు. 'భక్తి' అనేది భగవంతునిపై చూపే నిశ్చల ప్రేమ అని అంటాడు. అతను రచించిన వచనాలు భక్తి స్వరూపాన్ని మనస్సుకు హత్తుకు పోయేలా వుంటాయి. భక్తికి మాత్రమే భగవంతుడు ప్రత్యక్షమవుతాడనేది బసవణ్ణ తెలుసుకున్న సత్యం. అతను "కూడల సంగమదేవ' అనే మకుటంతో వచనాలు రచించాడు.

బసవణ్ణ భగవంతుడని తల్లి, తండ్రి, బంధువు, బంధువర్గం అంతా నీవే. నీవు తప్ప నాకు ఇంకెవ్వరూ లేరయ్యా కూడల సంగమదేవా! అని చెపుతూనే 'పాల ముంచినా, నీటటముంచినా నీవే" అన్న స్థితికి వెళ్ళినప్పుడు మాత్రమే భగవంతుడిని తెలుసుకోవడానికి వీలవుతుంది. ఇలాంటి స్థితికి చేరుకోవాలంటే భక్తులకు సామాన్యమైన పనేం కాదు. గజేంద్రుడు మొసలితో వెయ్యేండ్లు పోరాడి చివరకు "నీవే తప్ప నితఃపరంబెఱుగ మన్నింప దగున్, దీనునిన్, రావే యీశ్వర, కావవేవరద! సంరక్షింపు భద్రాత్మకా" అన్నప్పుడే భగవంతుడు కాపాడినాడు.

"అత్తలిత్త హెూగదంతె హెళవన మాడయ్య తందె
మత్తొందకేళదంతె కివుడన మాడయ్య తందె" అని

బసవణ్ణ శివయ్యను ప్రార్థిస్తాడు. అంటే ఓ తండ్రీ నన్ను ఇటు ఇటు పోకుండా (వేరే దేవతల దగ్గరకు) కుంటి వాడిని చేయవయ్య; చుట్టుపక్కల నాకళ్ళు చూడకుండా భక్తితో నిన్నే కొలిచేటట్టుగా నాకు కళ్ళు లేకుండా చేయవయ్యా వేరొకరి మాట వినపడకుండా నిన్నే ధ్యానించాలంటే నన్ను చెవిటి వాడిని చేయవయ్యా అని అంటాడు.

"ఉళ్ళవరు శివాలయ మాడువరు
నానేన మాడలయ్యా, బడవనయ్యా
ఎన్నకాలే కంబ, దేహవే దేగుల
శివరవే హొన్న కలశవయ్యా" అని అంటాడు.

ధనవంతులు నిర్మింతురు నీకై
ధగద్ధగోజ్జ్వల గోపురాదులను
ధనము లేని బడుగును నేనెట్టుల
తమకై కట్టుదు శివాలయంబును
స్వామీ కూడల సంగమదేవా!

పాదములివి ఆలయ కంబములు
పసిడి కలశమగు నాశిరమిదిగో
నడిచెడి ఈ దేవాలయమ్ములో
నివసింపుము శ్రీ సంగమేశ్వరా!
ముదిగొండ శివప్రసాద్‌గారు అన్నారు.
"భక్తి సుభాషను పలికెది, పలికినట్టునడిచెది
నడతలో పల్కు చెల్లించెది"
"నా నడనుడులు తప్పిన చెన్న బసవడే సాక్షి" అంటాడు.
సమాజంలో మాటలాడేటప్పుడు ఆ మాటలు ఎలా వుండాలన్నది బసవణ్ణ
"నుడిదరె ముత్తిన హార దంతిరబేకు
నుడిదరె మాణిక్యద దీప్తియంతిరబేకు
నుడిదరె స్ఫటికద సలాకెయంతిరబేకు
నుడిదరె లింగమెచ్చి అహా దెహుదెన బేకు" అన్నాడు.
సమాజంలో మనం మాట్లాడే మాటకు విలువ వుండాలి. మాటలు

వుండాలి. (మాణిక్యాల వెలుగు కళ్ళకు ఎలాంటి హాని కలిగించవు), స్ఫటికం యొక్క సలాకలా వుండాలి. మాట బరువుగా, నేరుగా వుండాలి. ఆ మాటలను శివయ్య మెచ్చే విధంగా వుండాలని చెపుతాడు. మాట, ఆ మాటకు కట్టుబడి వుండడం, అలాగే చెప్పినట్లుగానడచు కోవడమనే సార్వకాలిక సత్యాన్ని తెలియజేశాడు. అలాగే అల్లమ ప్రభు "మాతెంబుదు జ్యోతిర్లింగ, సత్యవెంబుదు సుశీల, భాషె సరళ వాదద్దు, భావ ఉదాత్తవాదద్దు" అని అన్నాడు.

బసవణ్ణ మాటలను, ఆయన చేసే పనులను ఆనాటి సమాజంలో కొంతమంది విమర్శిస్తుంటే ఆయన "అన్యరమితిగళన్ను ఎత్తి అడువమున్న తమ తమ మితిగళన్ను అరితుకొళ్ళువుదు ఒళితు" అని తన అభిమతాన్ని వ్యక్తం చేశాడు బసవణ్ణ.

ఇతరుల హద్దుల గురించి మాట్లాడే వారు మొదట వారి హద్దులను తెలుసుకుని ప్రవర్తించడం మేలని హితవు పలికాడు.

"తప్పులెన్నువారు తండోప తండంబు
ఉర్విజనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు" అని వేమన కూడా చెప్పాడు.

"ఎత్తత్త నోడిదెడె అత్తత్త నీవేదేవా
సకల విస్తారద రూపు నీవేదేవా" అంటే ఎక్కడ చూస్తే అక్కడంతా నీవేస్వామీ! నీవు విశ్వవ్యాపకుడవు అని అన్నాడు. అలాగే భక్తకవి పోతనామాత్యుడు కూడా

"ఇందుగలడందులేడని
సందేహము వలదు చక్రి సర్వోపగతుం
డెందెందు వెదకి చూచిన
నందందే గలడు దానవాగ్రణి వింటే" అని భక్త ప్రహ్లాదుని నోట భగవంతుడు 'సర్వాంతర్యామి' అని చెప్పించినాడు.

"క్షీరముతో అభిషేకించెదనన – ముందే పొదుగును ముట్టెను వత్సము
ఘటాభిషేకము చేయదలచిన – జలమునపుడే చేపనాకినది
పూజకు పుష్పమ్ములకైనరిగిన – భృంగమప్పుడే ఎంగిలిచేసెను
ఎంగిలి కాని పదార్థమ్ములలో – ఎటనేతెత్తును పూజానిధికై
నిర్మలమగు నామనసును గొనుమిక – స్వామీ కూడల సంగమదేవా!

జీవుని భక్తి భావం ఎంతటి ఉన్నతస్థాయికి చేరుతుందో దీనిని బట్టి అర్థమవుతుంది. "స్వామీ! దేవా! శరణమ్మనుటయే సాక్షాత్తుగ భూకైలాసమ్మగు" అని తెలిపి స్వామిలో కలిసిపోయాడు.



**అక్కమహాదేవి**

ఈమె 12వ శతాబ్దంలో ప్రసిద్ధమైన శివభక్తురాలు. పుట్టుకతోనే అఖండ శివభక్తి సౌశీల్యం పరిపూర్ణ తత్త్వజ్ఞానం, సాహిత్యకళ, వైరాగ్య తేజం మొదలైనవి బీజరూపంలో ఆమె కలిగివుండెను. విభిన్న వ్యక్తిత్వం కలది. స్త్రీల గౌరవాన్ని సాధించడంకోసం, పరమార్థాన్ని సాధించడం కోసం ఎంతో శ్రమించింది. పురుషునిలాగే స్త్రీ కూడా ఉన్నతమైన ఆలోచనలు చేయగలదని, స్వతంత్రంగా జీవించగలదని ఆమె నిరూపించింది.

అక్కమహాదేవి శివునిపై భక్తిని విస్తరించుకుని శ్రీశైల మల్లికార్జునుడిని సేవించింది. లోకంలో ఎదురయ్యే కష్టాల్ని ఓర్పుతో ఎదుర్కొంటూ ముందుకు సాగింది. ఆమె ఆచరించిన దిగంబరత్వం సాధారణ స్త్రీలకు అసాధ్యమైనపని. స్త్రీగా శరీరపు సిగ్గును వదలి కేశాంబరిగా, పరమ భక్తురాలిగా జీవించింది.

ఆమె తన జన్మ స్థలమైన శివమొగ్గ జిల్లానుండి శ్రీశైలం బయలు దేరింది. అక్కడ శ్రీశైలం ప్రకృతి రమణీయకత్వాన్ని చూచింది.

"నేలంతా అవిముక్త క్షేత్రం
జలమంతా నిర్ఝరామృతం
రాళ్ళు చింతామణులు
పరిసరమంతా శివమయం" అని పేర్కొంది.

పరిసరాలతో తాదాత్మ్యం చెందడం ఆమె అనుభావిక భక్తికి నిదర్శనం. అక్క 'పరిసరమంతా శివమయం' అని అంటే భక్త రామదాసు 'అంతా రామమయం, జగమంతా రామమయం' అని అన్నాడు. అలాగే సదాశివబ్రహ్మేంద్ర 'సర్వం బ్రహ్మమయం, రేరే సర్వం బ్రహ్మమయం' అని చెప్పాడు.

అక్కమహాదేవి మృత్యురహితుడైన, కళంక రహితుడైన రూపరహితుడైన సుందరాకారుడని మోహించినది. విరహ బాధ అనుభవించింది. అతడే తన సర్వస్వం అని అనుకుంది. తన పతి చెన్న మల్లికార్జునుడికోసం పరితపించింది. అతను కనిపించక పోవడంతో

"నేల మరుగుననున్న నిక్షేపమువలె
ఫలము మరుగున నున్న రుచివలె
శిలల మరుగున నున్న హేమమువలె
తరుల మరుగున నున్న తేజమువలె

భావము మరుగున బ్రహ్మమైయున్న
చెన్న మల్లికార్జునుని ఉనికి తెలియరానిది"

మీరేమైనా చూశారా! అని రామచిలుకలను, రాజహంసలను, ప్రేమకు ప్రతిరూపమైన పావురాలను, కంఠమెత్తి కూసే కోకిలలను అడుగుతుంది. రాధా-కృష్ణ, మీరా-గిరిధర, గోదా-శ్రీరంగేశులకు గల సంబంధంలాగే అక్కమహాదేవి కూడా చెన్న మల్లికార్జునునితో అలౌకిక సంబంధం కలిగివుంది.

అక్కమహాదేవిది భక్తి మార్గం. ఆమె ఏనాడూ రాచరికపు సంపదకుగాని, రూప సౌంధర్యానికి గాని లోను కాకుండా తన ప్రేమనంతా చెన్న మల్లికార్జునునికి ధారపోసింది. సమాజంలోని పద్ధతుల ప్రకారం ఒక మగవాడి చేయి పట్టుకుని అతని వెంబడి నడిచే సంసారిక జీవితానికి మంగళం పాడి విశ్వవల్లభుడైన శివుడిని పతిగా స్వీకరించి ఆధ్యాత్మిక మార్గంలో నడిచింది.

చెన్న మల్లికార్జునుడిని ఎందుకు పతిగా స్వీకరించాననే విషయానికి అక్క కింది విధంగా సమాధానం చెపుతుంది.

"సావిల్లద కేడిల్లద రూహిల్లద చలువంగానొలిదె!
ఎడెయిల్లద కడెయిల్లద తెరహిల్లద కురుహిల్లద
చలువంగె నానొలిదె ఎలె అవ్వగళిరా!
భవవిల్లద, భయవిల్లద నిర్భయచలువంగానొలిదె
సీమె యిల్లద నిస్సీమ గొలిదె నాను చన్న మల్లికార్జుననెంబ
గండంగె మిగె ఒలిదె ఎలె అవ్వగళిరా!

చావులేని, వ్యాధిలేని, రూపంలేని అందగాడిని ప్రేమించాను. చోటు లేని, అంతంలోని, కన్పించని, గురుతులులేని సుందరాంగుడిని ప్రేమించాను. సంసార బాధ్యతలు లేని, భయంలేని, అందగాడిని ప్రేమించాను. ప్రాంత్యాతీతమైన చన్న మల్లికార్జునుడిని యజమానిగా స్వీకరించాను అని చెప్పింది.

భక్తి సంప్రదాయంలో మధురభక్తికి అత్యున్నత స్థానం వుంది. మధుర భక్తి వలనే భక్తి సంప్రదాయం ఇనుమడించింది. పరమాత్మ నుండి విడివడిన ఆత్మ తిరిగి పరమాత్మను చేరుకోవడమే ముక్తి. ఇది సామాన్య భక్తివల్ల సాధ్యం కాదు. మధురమైన భక్తి కావాలి. అలాంటి మధురమైన భక్తితోనే మోక్షప్రాప్తి కలుగుతుంది.

గోదా-శ్రీరంగనాథ, మీరా- కృష్ణ, వెంగమాంబ వెంకటేశ్వరుడు, అక్కమహాదేవి - చెన్నమల్లికార్జునుల మధ్య నడచిన మధురమైన భక్తి భక్తి సాహిత్యానికే పరాకాష్ఠ.



ఆ కాలంలో సకలేశ మాదరస, దేవర దాసిమయ్య, సిద్ధరామన్న మొదలైన శివభక్తులు శైవమత సిద్ధాంతాలను నియమ నిబద్ధతలతో పాటించలాని తమ వచనాల ద్వారా తెలిపారు.

శైవభక్తులైన శివకవులు శైవమత ప్రచారం కోసం శివుడినే ప్రార్థించి పరమతాల మాట ఎత్తలేదు. కాని

"శివాయ విష్ణురూపాయ
శివరూపాయ విష్ణవే
శివస్య హృదయం

విష్ణుర్విర్ణోశ్చ హృదయం శివః" అని యజుర్వేదంలో చెప్పబడింది. అంటే శివుని రూపమే విష్ణువు. విష్ణువు రూపమే శివుడు. శివుని గుండెల్లో కొలువైనది విష్ణువే. విష్ణువు హృదయమే శివుడి ఆవాసం.

వైష్ణవుడైన ఆదికవి నన్నయ "శ్రీవాణీగిరిజాశ్చిరాయ" అన్న త్రిమూర్తి స్తుతితో మహాభారత రచనకు పూనుకున్నాడు. తిక్కన కాలం నాటికి వైష్ణవం, శైవం రెండూ ప్రబలాయి. అందుకు హరిహరనాథ తత్వానిన ప్రవేశపెట్టి "విష్ణురూపాయ, నమశ్శివాయ" అని అన్నాడు. పోతనకు భక్తి విషయంలో శివకేశవ భేదం లేదు. పరమేశ్వరుదు పరమార్థతత్త్వం. అదే ఆధ్యాత్మిక తత్త్వం. పోతన సహజంగా భక్తి తత్పరుడు. వైష్ణవ మతస్థుడు. కాని అన్యమత ద్వేషికాడు. అందుకే

"చేతులారంగ శివుని పూజింపడేని
నోరు నొవ్వంగ హరికీర్తి నుడవడేని
దైవము సత్యంబు లోనుగా తలపడేని
కలుగనేటికి తల్లుల కడుపుచేటు" అన్నాడు.

శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవులలో ఒకడైన ధూర్జటి శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యం, శతకం రాసి "రాజుల్ మత్తులు వారి సేవ నరకప్రాయంబు" అని పలికినా వైష్ణవుడైన రాయలు సహనం పాటించాడు.

వేంకటేశ్వరస్వామిని, శివుడని, జినుడని, శక్తి స్వరూపుడని, కుమారస్వామి అని, హరిహరమూర్తి అని, పరబ్రహ్మమని అంటుంటే అన్నమాచార్యులవారు "ఎంత మాత్రమున నెవ్వరు తలచిన అంతమాత్రమే నీవు" అని భక్తితో తెలిపాడు.

తరిగొండ వెంగమాంబ శివకేశవులిద్దరినీ తన రచనల్లో అభేదంగా దర్శించింది.

"శివుడంటేనేమి? కేశవుడంటేనేమి?
శివకేశవుల చిత్తస్థితి భేదమేమి?



ORIENTAL JOURNAL Volume LXI, Issue - 2 : 2019

ISSN 0081-3907

SRI VENKATESWARA UNIVERSITY

# ORIENTAL JOURNAL

Volume LXI, Issue - 2 : 2019

NAAC 'A+'

ORIENTAL RESEARCH INSTITUTE
SRI VENKATESWARA UNIVERSITY
TIRUPATI - 517 502

**Sri Venkateswara University Oriental Journal,** Vol. LXI, Issue 2, 2019. Published by Oriental Research Institute, Sri Venkateswara University, Tirupati-517 502.

ISSN 0081 - 3907

The responsibility for the facts stated, opinions expressed or conclusions reached, is entirely that of the authors of the articles, and the Oriental Research Institute accepts no responsibility for them.

Price : Rs. 100/-

Copies : 500

Copies can be had of
The Librarian
Sri Venkateswara University Library
Tirupati-517 502
India

Laser typeset and Printed at
C.N. Printers
99, Prakasam Road, Tirupati-517 501
Mobile : 73289 12345



# EDITORIAL

I am very happy to place on record and also before the world of scholars and experts on Indology the following few lines as the Asst. Director, Oriental Research Institute, Sri Venkateswara University, Tirupati and editor of its official organ viz., Sri Venkateswara University Oriental Journal Vol. No. LXI; Issue No. 2 for the year 2019. Vol. No. LXII; issue No.1 for the year 2019 is under publication and it will be brought out very shortly.

As far as the activities of the Institute are concerned, the digitalization work is going on without any break and so far about 25% of the manuscripts have been digitalised and preserved in hard discs. A seven day national work shop on "Telugu Inscriptions, Manuscripts; Study and Editing" was hosted and organised by the Institute from 25th to 31st March, 2019 in collaboration with the "Centre of Excellence for Studies in Classical Telugu", Mysore.

The present Volume consists of 18 research articles in all - 6 each in Engish, Sanskrit and Telugu besides one Manuscript Notice. This Volume is unique in the sense that it contains well researched papers by eminent personalities like Prof. Satyavrat Varma, Prof. G. Chalapathi, Prof. V. Sakuntalamma, Dr. A. Vibheeshana Sarma, etc.,

"Bauddha Mahayugamu" a book on Indian Ancient History was reprinted and brought out by the undersigned with elaborate introduction. I also critically edited with introduction a work titled "Dharmasastra Vishayamu" which is in the press.

ఈ పద్యంలో "ఓ! శ్రీవేంకటేశ్వర స్వామీ! నీ వనమాల స్వామి పుష్కరిణి ప్రక్కనున్న గుహలనుండి, చందనవాటికలనుండి, కుందవాటికలనుండి వీచే పిల్ల తెమ్మెరలచే కదలుతున్నది. నీ దివ్యమంగళ విగ్రహము నీలచ్ఛాయతో ఆకాశాన్ని తలపిస్తున్నది. నీ వేణునాదములు చెవినిపడగానే గొల్లభామినులు బింకాన్ని, తెగువను కోల్పోయి నిన్ను చేరుతారు.

ఇలా శ్రీ వేంకటాచలపతికి పరమభక్తుడైన శ్రీకృష్ణదేవరాయలవారి ఆశ్వాసాంత పద్యాలు వేంకటాచలమాహాత్మ్యాన్ని రంగరించుకొన్న మహోన్నతమైన సత్యాలను ఆవిష్కరిస్తున్నాయి. శ్రీవారి భక్తిని, వైభవాన్ని మనోహరంగా ప్రబోధిస్తున్నాయి.



డా॥ ఎం. రామనాథం నాయుడు

# శైవ సాహిత్యం - భక్తి తత్త్వం

"నమఃశివాయ" అనే పంచాక్షరాలకు న - నభము (ఆకాశం), మ - మరుత (వాయువు, శి-శిఖి (అగ్ని), వా - వారి (జలం), య - యజ్ఞం (భూమి) 'ఓం'కారాన్ని చేర్చి ఉచ్ఛరించడంవల్ల పంచభూతాత్మకుడు, పరమశివుడు, భక్తి స్వరూపుడయిన ఆదిదేవుని అనుగ్రహం పొంది, సర్వపాపాలు పోతాయనేది శివభక్తుల నమ్మకం.

'శివం' అనే మాటకు కల్యాణం, శుభం అనే అర్థాలున్నాయి. కల్యాణాన్ని, శుభాన్ని కలిగించేవాడు శివుడు. శివుడు శుభంకరుడు కాబట్టి శివారాధన ఎప్పుడూ శుభాన్నే కలిగిస్తుందని తమ మనస్సును అదుపులో వుంచుతుందని శివభక్తులకు అమితమైన నమ్మకం. "శివుడాజ్ఞ లేనిదే చీమయినా కుట్టద"నేది జానపదుల నమ్మకం. హైందవ మత సంప్రదాయంలో పరమశివుడిని అధిదేవతగా ఆరాధించే శాఖను 'శైవం ' అంటారు. 'శైవం' అంటే శివుడే తమ దేవుడు అనుకునే ఒక మతమని, శివ సంబంధమైనదని, శైవుడంటే 'శివుని భక్తుడు' అనే అర్థాలు నిఘంటువుల్లో చెప్పబడ్డాయి.

శైవానికి సంబంధించిన ఎన్నో విశేషాలు మన వేదాల్లోనూ, పురాణ ఇతిహాసాల్లోనూ కన్పిస్తాయి. చారిత్రకంగా పరిశీలిస్తే శైవారాధన గురించి మెగస్తనీసు కూడా చెప్పుకొచ్చాడు. పల్లవుల కాలంలో శైవ, బౌద్ధ, జైన మతాల మధ్య ఘర్షణలు జరిగినట్లు తెలిపే ఆధారాలు కూడా వున్నాయి. అనాదిగా

శివశక్త్యాత్మక ఆరాధనలు మనదేశంలో జరుగుతుండడం వల్ల 'శైవం' ఎంతో ప్రాచీనమైనదిగా భావింపబడుతోంది.

వైదికులు "ఆత్మ- పరమాత్మ" అని అంటే, శైవులు "శివుడు- జీవుడు" అని అంటారు. శివుడు యజ్ఞపురుషుడు. సగుణ, నిర్గుణ పరబ్రహ్మ. " శివోఽ హం" అనే తత్వాన్ని రుద్రుడు వ్యక్తం చేశాడు. శైవులు లింగరూపంలో వున్న శివుడిని పూజిస్తున్నారు. తెలుగు దేశాన పాశుపతులు, కాలాముఖులు శివపూజా పారాయణులు. వీరికి 'భక్తి' అనగా ఈశ్వర సన్నిధానం. ఉపాసన. పూజ అనే భావం కూడా వుంది. 'ఉపాసన' వల్లనే భక్తుడు శివునికి ఆత్మార్పణం చేస్తున్నాడు. శివ శరణుల ధర్మ ప్రకారం 'లింగపూజ- కాయకం' రెండూ సమానమైనవి. కాని 'కాయకం' లో నిమగ్నమైనప్పుడు లింగపూజనైనా మరచిపోవాలి. కాయకంలోనూ శివుడు వుండడం వల్లనే "కాయకమే కైలాసం" అని అన్నారు.

**"మగడు శివలింగ దేవుని భక్తుడు**
**మగనాలి మారి మసణుల భక్తురాలు**
**మగడు పుచ్చుకునేది పాదోదక ప్రసాదం**
**మగనాలు పుచ్చుకునేది సారాయి, మాంసం".**

ఇలాంటి వాతావరణంలో కౌటుంబికమైన శాంతి పొడైపోయింది. అలాంటి సమయంలో 'దేహమే దేవాలయం' 'భక్తుల ఇళ్ళే మఠాలు' అని చాటి చెప్పి, ఈ రెండింటి స్థానంలో అనుభవ మంటపాన్ని స్థాపించారు శివభక్తులు.

శైవమత అనుయాయుల్లో పాశుపతులు, కాపాలికులు, కాలాముఖులు, గోరక్షనాథులు మొదలైన తెగలు ఏర్పడ్డాయి. తెలుగుదేశంలో కాలాముఖ, పాశుపత శైవమత సంప్రదాయాలు వ్యాపించిన నాటికే ద్రవిడదేశంలో శివభక్తులైన నయనారులు ఉదయించారు. వాళ్ళు 'భక్తి' ప్రధానమైన శైవ మతాన్ని బాగా వ్యాప్తిలోకి తీసుకువచ్చారు. నయనారులనే శివభక్తుల గాథలు దేశంలో బాగా వ్యాపించి ప్రజల హృదయాల్లో నూతన ఉత్తేజాన్ని రేకెత్తించి భక్తితో జన సామాన్యులకు శైవం మీద అభిమానాన్ని, ప్రగాఢ విశ్వాసాన్ని కలిగించి భక్తి ఉద్యమానికి గట్టి పునాదులు వేశాయి.



**"సకలంబు దానయై సర్వేశ్వరుండు**
**సకలంబు నాడించు చైతన్యమూర్తి**
**శివుడట్టి చైతన్య చేతనాత్మకుడు**
**తనివి ప్రేరేపంగఁ దానాడు జగము**
**తల్లి పార్వతియు దండ్రి శివుండు**
**నెల్ల భక్తులు తన హిత బంధుజనులు."**

వీరశైవానికి ప్రధాన దీక్ష లింగధారణం. లింగధారణానికి దీక్ష, కరం, ఫాలం, కంఠం, శిరస్సు, వక్షస్థలం ముఖ్యస్థానాలు. లింగధారులందరూ జాతి, మత, కుల భేదాలు లేని శివభక్తులు. వీరశైవానికి శివభక్తి, లింగధారణం, విభూతి, రుద్రాక్షధారణం, పంచాక్షరీ మంత్రం మొదలైనవి ప్రధాన లక్షణాలు.

శివభక్తి పరవశులైన భక్తులు తమ కన్నులను, ప్రాణాలను 'శివార్పణం' చేసి కైవల్యం పొందారు.

**"హిత సదాచార వృత్తి సద్భక్తి**
**సహజ జంగమ లింగ సద్భక్తిగలిగి**
**విను శివలాంఛన విశ్వాసియైన**
**ఘనుఁడు భక్తుండనగా నుతికెక్కు**
**పరధనంబును, పరభామలఁగోరక**
**అరయలింగైక నిష్ఠాత్ముడై పేర్చి**
**భావశుద్ధియు దృఢ భక్తియుఁ గలుగ**
**మావారు భక్తుని మహేశుడండ్రు"** అని అన్నారు.

అయితే కాషాయదుస్తులు ధరించి, నుదుట విభూతి పూసుకుని, మెడలో రుద్రాక్షలు ధరించి ప్రజలను మోసం చేస్తున్న దొంగస్వాములు కూడా వుండేవారు. అలాంటి దొంగస్వాములను వేమన

**"ఆత్మశుద్ధిలేని ఆచారమది యేల**
**భాండ శుద్ధి లేని పాకమేల**

**చిత్తశుద్ధి లేని శివపూజ లేలరా!"** అని ఘాటుగా విమర్శించాడు.

మధ్యయుగంనాటి భారతీయ సాహిత్యంలో రెండు విభిన్న ధోరణులు కన్పిస్తాయి. ఒకటి 'భక్తితత్త్వం', రెండు 'సామాజిక నిరసన'. ఇస్లాంమతం దేశంలో ప్రవేశించినప్పుడు హిందూ– ఇస్లాం మతాల భావ సమన్వయం కోసం భక్తితత్త్వం ఎంతో దోహదం చేసింది. మతం పేరిట సాగే కర్మకాండలకు విసిగి వేసారిన ప్రజలు నిర్గుణ, నిరాకారుడైన భగవంతుని పట్ల గురి పెంచుకున్నారు. ఇస్లాం, హిందూమత విభేదాలకు, సంఘర్షణలకు అతీతమైన 'భక్తి' ఒక ఉద్యమంలా దేశంలోని అన్ని ప్రాంతాలలో పెంపొంది, చక్కని సాహిత్య సృష్టికి దారితీసింది.

భక్తికవుల రచనల ద్వారా సంఘంలో ఐక్యత, సమన్వయం సాధ్యమైంది. భక్తితత్త్వ కవులు మతాన్ని, కులాన్ని నిరసించారు. మతాల కట్టుబాట్లను ఖండించారు. ప్రజలందరికీ అర్థమయ్యే తేలిక భాషలో, ప్రజలు పాడుకునే విధంగా రచనలు చేశారు. అందువల్ల 'భక్తి' విశేషంగా వ్యాప్తి చెందింది.

భక్తిని – శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదనం అని నవ విధానాలుగా చెపుతారు. ఎన్నో జన్మల ఫలితంగా లభించిన మానవజన్మ ధర్మమార్గంలో నడవాలని, "పరోపకారార్థమ్ ఇదం శరీరం" అన్నట్టు ఇతరులకు ఉపకారం చేయాలే కాని అపకారం మాత్రం తలపెట్టకూడదని కూడా చెప్పుతారు. అలాగే మనకు మానవజన్మను ప్రసాదించిన భగవంతునిపై నిర్మలమైన భక్తిని చూపితే జన్మ ధన్యమవుతుందంటారు. 'భక్తి' అనేది భగవంతునికి, భక్తునికి అనుసంధానంగా వుంటుంది.

అందుకే వేమన

"భక్తి యున్నచోట పరమేశ్వరుండుండు
భక్తిలేని చోట పాపముండు
భక్తిగలుగువాడు పరమాత్ముడేనయా"

అని భక్తి కలిగివున్న భక్తుడిని పరమేశ్వరుడితో సమానంగా చూచాడు.



అలాగే "ఆఱు మతములందు నధికమైన మతము
లింగ మతము కన్న లేదు భువిని"

అని కూడా ఆయన అన్నాడు. (శైవం, వైష్ణవం, కాపాలికం, జైనం, శాక్తేయం, చార్వాకం) అలాంటి మతాల్లో అధికమైన శైవమతాన్ని ప్రచారం చేయడమే పరమ లక్ష్యంగా శివకవులు పెట్టుకుని సాహిత్య రచనలు చేయసాగారు. భక్తిని ప్రధానంగా పెట్టుకుని సమాజంలో వర్ణాశ్రమ భేదాల్ని రూపుమాపడానికి ఆవేశ పూరితులైన వీరశైవులు పూనుకున్నారు.

వీరశైవులకు లింగాచారం, సదాచారం, శివాచారం, భృత్యాచారం, గణాచారం కలిగి వుండాలనేది వారి నియమం.

మాహేశ్వర రూపానికి లింగం ప్రతినిధి కాబట్టి నిష్ఠతో ఆరాధించాలి. దీన్ని లింగాచారం అంటారు.

నీతి నియమాలకు కట్టుబడి జీవించాలి. కష్టపడి సంపాదించిన సొమ్ముతో జంగములకు ఆహార, వస్త్రాదికాలు సమకూర్చాలి. దీన్ని సదాచారం అంటారు.

కులమత భేదాలు లేకుండా శివారాధకులను సమానంగా చూడాలి. కలసి భోజనం చేయాలి. కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి. ఇది శివాచారం.

శివునిపట్ల , భక్తునిపట్ల పరిపూర్ణమైన సేవాభావం, వినయవిధేయతలు కలిగి వుండాలి. జీవుల పట్ల దయకలిగి వుండాలి. స్త్రీ , పురుషులను సమానంగా గౌరవించాలి. ఇది భృత్యాచారం.

స్వమతాభిమానాన్ని విధిగా నిర్వహించాలి. ఇతర మతాలను ద్వేషించాలి. ఇది గణాచారం.

ముఖ్యంగా శివభక్తునికి 'అష్టావరణం' రక్షణగా వుంటుంది.

గురువు : గురూపదేశంవల్ల భక్తుడు ఆధ్యాత్మికంగా రెండవ జన్మను ఎత్తుతాడు.

లింగం : పరిపూర్ణమైన దివ్యత్వానికి లింగం ప్రాతినిథ్యం వహిస్తుంది.

జంగముడు లేదా శివయోగి : జ్ఞానాన్ని సంపాదించినవాడు

పాదోదకం : గురువుది లేదా జంగమునిది.

ప్రసాదం : పవిత్రమైన ఆహారం

భస్మం : అజ్ఞానాన్ని దహింపజేసేది

రుద్రాక్షలు : అజ్ఞానాన్ని నశింపజేసేది

మంత్రం : తపస్సాధనకు ముఖ్యమైనది.

తెలుగు సాహిత్య చరిత్రలో 1200-1300 వరకు గల కాలాన్ని శివకవి యుగంగా ప్రతిపాదించి సమాజంలో వున్న శైవమత ప్రాముఖ్యాన్ని తెలుపుతూ, దానిని ప్రచారం చేయడానికి వచ్చిన సాహిత్యమే "శైవ సాహిత్య" మని ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారు ప్రతిపాదించగా, శివాధిక్యాన్ని ప్రతిపాదిస్తూ శివభక్తుల కథలను, వారి ఆచారాలను వివరిస్తూ సామాన్య ప్రజలను శైవమతం వైపు మరల్చడానికి రాయబడ్డ సాహిత్యమే శైవసాహిత్యమని ఆచార్య గంటి జోగి సోమయాజిగారు అన్నారు.

పండితత్రయంగా పిలువబడే శ్రీపతి పండితుడు, శివలెంక మంచన పండితుడు, మల్లికార్జున పండితుడు. తెలుగునాట శివభక్తిని ప్రదర్శించి, శైవమత ప్రచారంకోసం విశిష్టమహిమలను చూపారు. శైవ కవిత్రయం అనబడే నన్నెచోడుడు, మల్లికార్జున పండితారాధ్యుడు, పాల్కురికి సోమనాథుడు శివభక్తిని ఉద్బోధించు గ్రంథాల్ని రచించారు. వీరు అసాధారణ శక్తి సంపన్నులు, మహాకవులు , గొప్ప పండితులు.

శైవుడైన నన్నెచోడుడు పరమేశ్వరుడిని వేదకర్తగా, సకలకర్మఫలదాతగా వర్ణించి, శివాధిక్యతను ప్రదర్శించే "కుమార సంభవం" అనే రచన చేశాడు. దీంతో తెలుగు సాహిత్య చరిత్రలో శైవమత ప్రాధాన్యాన్ని తెలిపే రచన వ్యాప్తిలోకి వచ్చిందని చెప్పవచ్చు.



కన్నడనాట బసవేశ్వరుని ప్రాశస్త్యాన్ని గమనించి తనదైన ఒక శైవతత్త్వాన్ని ప్రతిపాదించిన గొప్ప పండితుడు పండితారాధ్యుడు. ఆయన తన శివతత్త్వసారంలో

**"పూజింపుడు పూజింపుడు**

**పూజింపుడు శివుని భక్తి బూజింపుడు"**

అని శివునిపై గల భక్తి ప్రదర్శించాడు. అలాగే మహదేవయ్య అనే శివభక్తుడు పూజాసామగ్రికి తన పాదాలు తగిలాయని తన కాళ్ళను ముక్కలు ముక్కలుగా నరుకుకుని పాప ప్రాయశ్చిత్తంతో పడి వుండడాన్ని పండితారాధ్యుడు చూచి అతని వీరభక్తికి మెచ్చి, శివాలయంలోని దీపతైలాన్ని తెచ్చి, తుత్తునియలై పడివున్న అతని పాదాలను చక్కగాకూర్చి తైలం పూశాడు. దాంతో మునుపటి వలెనే మహదేవయ్యకు పాదాలు వచ్చాయి. అక్కడున్న భక్తులు పండితుని మహిమలను అనేక విధాలుగా ప్రశంసించారు. తర్వాతి కాలంలో అన్నమయ్య ,వెంగమాంబ లాంటి మహిమాన్వితులు ఇలాంటి మహిమలను ఎన్నింటినో చూపించి భక్తాగ్రేసరులయ్యారు.

శివకవులలో పాల్కురికి సోమనాథుడు అగ్రగణ్యుడు. ఆయన పరమశివుని ప్రమథగణాలలో ఒకడైన భృంగిరిటి అవతారమని శైవుల విశ్వాసం. శివుని ఆదేశానుసారమే అతడు లోకంలో శివభక్తిని ప్రచారం చేశాడు. అతడు నియమనిష్ఠలు పాటించి శైవ సమయదీక్షను నిర్వహించిన అవిరళ శివభక్తితత్పరుడు. అతనికి వీరశైవమత ప్రచారమే పరమధ్యేయం. అందుకు కంకణం కట్టుకుని సాహితీరూపంలో బాగా ప్రచారం తీసుకువచ్చిన అసమాన మేధాశాలి. శైవం మానవుల మధ్య, కులాల మధ్య అసమానతల్ని ఎత్తి చూపించి సహపంక్తి భోజనాలను ఆహ్వానించింది. మోక్షానికి భక్తి ఒక్కటే మార్గమని నొక్కి చెప్పింది.

పాల్కురికి సోమనకు శివుడంటే బసవేశ్వరుడే. బసవేశ్వరుని కథలను వస్తువుగా స్వీకరించి స్వయంప్రతిభతో దేశి సంప్రదాయంలో వీరశైవ భక్తిని నవరసభరితంగా బసవ పురాణంలో రచించాడు.

శివుడు అయోనిజుడు. ఆది మధ్యాంత రహితుడు. అది తెలిసినా సోమనాథుడు సామాన్యప్రజల్లో తల్లిలేని బిడ్డ ఏ విధంగా జీవిస్తాదన్న విషయాన్ని

శివునికి అనువర్తింపజేశాడు. అతనికి కూడా తల్లి వుండి ఉంటే బాగుండునని పాఠకులు తల్లడిల్లే విధంగా సోమన వర్ణించాడు.

**"తల్లి గల్గినయేల తపసిగానిచ్చు**
**తల్లి గల్గిన నేల తల జడల్గట్టు**
**తల్లియున్న విషంబు|్రావనేలిచ్చు**
**దల్లి యుండినదోళ్ళు దాల్చనేలిచ్చు"**

అని కవి తల్లిపాత్రయైన బెజ్జమహాదేవి నోట పలికించాడు.

శివయ్య శ్మశానంలో తిరుగుతున్నాడు. తలలోని వెంట్రుకలు పురిగట్టుకు పోయాయి. విషం తాగి విషకంఠుడయ్యాడు. బట్టలు లేక పులిచర్మం కట్టుకున్నాడనే విషయాన్ని కళ్ళకు కట్టినట్టు, ఎంతటి కఠిన హృదయమైనా ద్రవించే విధంగా వర్ణించడం అద్భుతం.

బెజ్జమహాదేవి లింగాన్ని చూచి శివుడని భ్రమించి పసిబిడ్డగా చేసుకుని తొడపై పెట్టుకుని లాలిస్తుంది.

ఉయ్యాలలో పడుకోబెట్టికొడుతుంది. అప్పుడు పసిబాలుడైన శివయ్య ఆమె మహిమను జగత్తుకు తెలియజెప్పడానికి వ్యాధి సోకిన విధంగా నటిస్తాడు. 'నా శివయ్యకు ఏమైందని' తల్లి తల్లడిల్లిపోతుంది. భయంతో వణికిపోతుంది. దుఃఖిస్తూ కేకలు పెడుతుంది. నా బిడ్డలేని నాజన్మ ఎందుకని చివరకు తన తలనే కత్తిరించుకోవడానికి పూనుకుంటుంది.

జగత్తుకే ఈశుడు జగదీశ్వరుడు. అటువంటి వాడిని పసిబాలుడుగా భావించి, లాలించి అతని ఆలనాపాలనలో ఆనందాన్ని అనుభవిస్తూ , మూర్తీభవించిన మాతృత్వంతో అతనిని సేవించడం సామాన్యులకు వీలుపడదు. ఒక తల్లి తన బిడ్డపైగల అవ్యాజమైన అనురాగంతో, మమకారంతో తన బిడ్డ పరమేశ్వరుడని తెలిసినా అది మరచిపోయి బిడ్డపై గల ప్రేమతో మాతృధారను కురిపించడం అమోఘం. ఇది వాత్సల్యభక్తికి చక్కటి ఉదాహరణ. యశోదకూడా చిన్ని కృష్ణుడిని ఇలాంటి వాత్సల్యభక్తితో సేవించింది.



**ముగ్ధ సంగయ్య :** కపటంలేని ప్రవర్తనకు సంగయ్యపాత్ర చక్కటి నిదర్శనం. ఇతనొక మహాత్ముడు. ఇలాంటివాళ్ళు వెలుగులోకి రావడం చాలా అరుదుగా కనిపిస్తుంది. ఇతను ఎలాంటి ముగ్ధుడంటే చాలా ఆశ్చర్యమేస్తుంది. కొంతమంది మగవాళ్ళు అందంగా తయారై వేశ్యల ఇళ్లకు వెళ్ళడం చూచి శివపూజకు వెళ్ళుతున్నారేమోనని భ్రమించేవాడు. అంతేకాదు; నన్ను కూడా వాళ్ళందరూ వెళ్ళేచోటుకు వెళ్ళే విధంగా చేయమని బసవణ్ణను వేడుకుంటాడు. అతనుకూడా వేశ్యల ఇంటికి వెళ్ళే విధంగా అవకాశం కల్పిస్తాడు బసవణ్ణ.

సంగయ్య వేశ్యవాటికకు వెళ్ళి అక్కడ ఒక ఇంటిలోని మంచంపై కూర్చుంటాడు. అతనికెదురుగా అలంకార భూషితయైన ఒక వేశ్య వచ్చి నిల్చుంటుంది. అతను ఆమెను చూచి అమాయకంగా నీనుదుట విభూతి ఎక్కడ? మెడలో రుద్రాక్షలు ఏమాయె? జట లేదే అని అడిగాడు. అతని అమాయకత్వానికి ఆమె నవ్వుకుని సుగంధ ద్రవ్యాన్ని చూపి విభూతి అని, మణులను రుద్రాక్షలని, తన జడను జట అని చూపుతుంది. సంగయ్య నమ్ముతాడు. తర్వాత శివపూజకు పూనుకుంటాడు. అతని ప్రవర్తనను చూచి ఆమె హృదయం ద్రవించింది. అతనికి పూజా సామాగ్రిని అందజేస్తుంది.

సంగయ్య పట్ల వేశ్యల హృదయంలో భక్తిభావం అల్లుకుపోతుంది. సంగయ్య కథ నిశ్చలభక్తికి చక్కటి ఉదాహరణ. తన మనస్సు ఎప్పుడైతే నిర్మలంగా, నిశ్చలంగా వుంటుందో అప్పుడు అతని మనస్సు చంచలం కాదు.

**గొడగూచి :** శివభక్తి మెండుగాగల అమాయకపు బాలిక గొడగూచి. ఈమె తనతండ్రి చెప్పినమాటను తు.చ. పాటించాలనుకున్న ముగ్ధబాల. తాను తెచ్చిన పాలను శివయ్య ఆరగించలేదని తాపత్రయపడుతుంది. శివయ్యకు పాలు తాగించకపోతే తన తండ్రి దండనకు గురి అవుతానేమోనని భయపడుతుంది. అందుకు అమాయకపు బాల తన ముగ్ధమనస్సుతో పాలేలయారగింపవు లింగమూర్తి? పాలు వేడిగా లేవా లేక కమ్మదనం తగ్గిందనా? పలచబడ్డాయా? నెయ్యివేయలేదనా? పొద్దుపోయిందా? అని నానా రకాలుగా ప్రశ్నలవర్షం

కురిపిస్తుంది. అతను సమాధానం చెప్పకుండా మౌనం వహించగా 'గుక్కెడైనా తాగు స్వామి? అని బ్రతిమలాడుతుంది. చేతులెత్తి మొక్కుతుంది. కోపగించు కుంటుంది. చేతులు విరుచుకుంటుంది. ఆందోళన పడుతూ కాళ్ళు విదిలించు కుంటుంది. నేలపై పడి పొర్లుతూ ఏడుస్తుంది. చివరకు శివయ్య కరుణించి పాలను ఆరగించి పసిబాలను బుజ్జగిస్తాడు. ఇక్కడ మనకు ముగ్ధభక్తి కనిపిస్తుంది.

**సిరియాళుని కథ :** ఈ కథ శివకవుల వస్తుప్రీతికి నిదర్శనం. ఆనాడు సమాజంలో ఈ కథ జరిగినట్టు భావించవలసివస్తుంది. మాయా తపసిగా వచ్చిన పరమేశ్వరునికి కన్న కొడుకునే వంటగా తయారుచేసి ప్రసాదం పెట్టే తల్లిదండ్రుల వృత్తాంతంగల సిరియాళుని కథ శివభక్తి తత్పరతకు పరాకాష్ఠ. శివభక్తులు, జంగమదేవరలు, ప్రమథుల అవతారంగా భావించేతత్త్వం వీరి కథలో కనబడుతుంది.

**భక్త కన్నప్ప :** ఇతను ఒక కిరాత జాతికి చెందినవాడు. అడవిలో జంతుజాలాలను వేటాడి దొరికిన మాంసంతో తన పొట్ట నింపుకునేవాడు. అడవిలో సంచరించుచున్న తిన్నడికి ఒక శివలింగం కంటపడుతుంది. అతను మూఢ భక్తితో శివలింగాన్ని పూజిస్తూ అక్కడే వుండిపోతాడు.

తిన్నడు తాను వేటాడిన జంతువుని వండుకుని రుచి చూచిన తర్వాత ఆ మాంసపు ముక్కలను రెండు చేతులతో ఎత్తుకుని, నోటినిండా కల్లు నింపుకుని శివలింగం దగ్గరకు రాగా, అక్కడ ఇదివరకే పూజచేసిన నిర్మాల్యం వుండడంవల్ల, తన చేతులు ఖాళీ లేకపోవడంతో కాళ్ళకున్నజోళ్ళతో నిర్మాల్యాన్ని తోసేసి, నోటిలోని కల్లుతో శివలింగాన్ని శుభ్రంచేసి, మాంసపు ముక్కలను లింగానికి నైవేద్యంగా పెట్టేవాడు.

తిన్నడు చేసే పూజ అమాంగల్యం అని తలచిన శివబ్రాహ్మణుడు అసహ్యించుకొనుచుండెను. పరమశివుడు తిన్నని భక్తి ఎంతటిదో నిరూపించడానికి తన లింగానికి వున్న ఒక కన్నునుండి రక్తం కారే విధంగా చేశాడు. తిన్నడు స్వామికి ఏమైందని బాధపడి పసరుపూసి రకరకాల వైద్యం చేశాడు. అయినా



కంటిలోని రక్తం నిలవకపోవడంతో తన ఒక కన్ను తీసి లింగానికి అమర్చాడు. రెండవ కన్ను నుండి కూడా రక్తం కారడం ఆరంభమైంది. తిన్నడికి దిక్కుతోచక రెండవ కన్నుదగ్గర ఆనవాలుగా తన కాలిబొటనవేలును పెట్టి తన రెండవ కన్నును తీయడానికి పూనుకున్నాడు. అప్పుడు శివయ్య ప్రత్యక్షమై తిన్నడి భక్తికి మెచ్చి తనలో సాయుజ్యం చేసుకున్నాడు. ఇక్కడ భక్తి ముఖ్యంకాని పూజావిధానం కాదు.

తిన్నడు శివయ్యకు తన కన్నులను సైతం లెక్కచేయక అర్పించడానికి పూనుకున్నాడు. తన మూఢభక్తితో శివయ్యను మెప్పించాడు. గొప్ప శివభక్తుడుగా పేరు పొందాడు. నయనారులలో ముఖ్యుడయ్యాడు.

పాల్కురికి సోమనాథుని రచనలు పూర్తిగా శివమయాలు. ఆయన భక్త కథానువర్ణనం అమోఘం. శివుడిని భక్తియుక్తితో ప్రస్తుతించటం వీరి ధ్యేయం. పరమాత్మునితో సమానంగా శివభక్తుల్ని భావించి ఆయా పాత్రలను మలచడం శివకవుల ప్రత్యేకత. అలాగే పాత్రలను ఒకే మూసలో పోసినట్టు కాకుండా వైవిధ్యం కలిగివుండేటట్టు చేయడం మరో ప్రత్యేకత. సోమనకు అనంతర కాలంలో శ్రీనాథమహాకవి సోమన కంటే రెండడుగులు ముందుకు వేసి తన హరవిలాసమనే కావ్యంలో "భక్తులకు భస్మమే కదా ప్రాణ రక్ష" అని భక్తుల నోట పలికించి చరితార్థుడయ్యాడు.

చిరుతొండనంబి, అతని భార్య తిరువెంగనాంచి పరమభక్తాగ్రేసరులు. నిష్ఠావంతులు. ప్రతిరోజూ శివపూజ, అతిథిపూజ చేసికాని వీరు భుజించరు. వీరిని పరమశివుడు పరీక్షించదలచి జంగమదేవరలను ఎవరినీ కనపడ నీయ కుండా చేశాడు. చిరుతొండడు జంగములకై తిరిగి తిరిగి అలసిపోయాడు. చివరకు ఒకచోట కుష్ఠువ్యాధితో బాధపడుతున్న ఒక బైరాగి కన్పించాడు. అతనిని 'మా ఇంటికొచ్చి ఆతిథ్యం స్వీకరించ'మని ఆహ్వానించాడు.

మాయాజంగముడు మీ బిడ్డను వండి వడ్డించితే మీ ఇంటికి రావడానికి నాకు అభ్యంతరం లేదని చెప్పుతాడు. చిరుతొండడు చిరునవ్వుతో అతని కోరికను తీర్చడానికి ఒప్పుకుంటాడు. కాని మాయజోగి "నీ రామారత్నము కాదు కూడ దనినన్ రాజాల నీచోటికిన్" అని అంటూనే–

**"ఉదరమునన్ భరించి ప్రసవోద్భవ వేదన బొంది పిమ్మటన్**
**ముదిముదియైన పీతబడి మూత్రమునం బడి లజ్జవండుగా**
**నదవద యైన తల్లికి బ్రియంబొ సుతుండు వృథాభిమానదు**
**ర్మదుడగు తండ్రికిం బ్రియుడొ మానసవీధి దలంచి చూడుమా"** అంటూ

'పుత్రస్నేహంబు సామాన్యంబు కాదు' అని చెప్పి ఆమె అనుమతిస్తే వస్తానంటాడు.

ఈ మధ్యలో పార్వతీదేవి పచ్చి బాలింతరాలు రూపంలో తిరువెంగనాంచి దగ్గరకు వచ్చి, నీ భర్త మగవాడా! భ్రమానా! నీ బిడ్డని వండి వడ్డించటానికి ఒప్పుకున్నాడట. "ఆవగింజంత భూతి మై నలదికొనిన, వెలది గుమ్మడికాయంత వెర్రిపుట్టు" అని అనగా ఆమె శివుడన్నా, శివయోగి అన్నా భేదమేముంది? శరణార్థుల అర్థప్రాణంబులు శివాధీనాలు. శివుడే కర్త, భోక్త. ఈ అర్థంబునకు చింతించకూడదని చెపుతుంది.

జంగముడు సిరియాళకుమారుని దగ్గరకు వెళ్ళి మీ అమ్మనాన్నలు నిన్ను ఎవరికో వండి పెడతారని చెప్పి, పారిపొమ్మంటాడు. సిరియాళుడు చిరునవ్వునవ్వి "పరోపకారార్థ మిదం శరీరం" అనే మాట వినలేదా! అని బదులు పలుకుతాడు.

శివపార్వతులు చిరుతొండనంబి దంపతులకు శివభక్తిపై వున్న విశ్వాసం, జంగమారాధనపైగల నియమనిష్ఠలకు, సిరియాళుని త్యాగబుద్ధికి మెచ్చి ప్రత్యక్షమై వారిని తమ దగ్గరకు తీసుకున్నారు.

తెలుగు సాహిత్య చరిత్రలో 12 వ శతాబ్దంనాటి శివకవులు శైవమత వ్యాప్తిని దృష్టిలో పెట్టుకుని కవిత్వం రాశారు. వారు సంస్కరణ దిశగా నడచిన ఉద్యమకారులు. సామాన్య ప్రజాజీవితానికి అక్షరరూపం ఇచ్చారు. వారు ప్రతిపాదించిన భక్తిలో ప్రధానంగా ప్రేమ కనిపిస్తుంది. శివభక్తి అపారంగా వుంటుంది. లింగపూజ చేయడం ఒక ఎత్తు. జంగమయ్యను సేవించడం మరో ఎత్తు. వీరిది భక్తునికీ, భగవంతునికీ తేడా చూపని నిర్భర భక్తి.



శివకవులు సమానత్వం కోసం - "వీరశైవ మతాన్ని" ప్రతిపాదించారు. కావ్య ప్రయోగాలలో కూడా అతి సామాన్యునికి అర్థమయ్యే భాషను వాడారు. ద్విపదను ఎంచుకున్నారు. జానుతెనుగును ఆదరించారు. మార్గ, దేశి పద్ధతుల్లో దేశి పద్ధతికే పట్టం కట్టారు.

కన్నడనాట క్రీ.శ. 12 వ శతాబ్దంనాడు బసవణ్ణ అసమానత, అస్పృశ్యతలపై పోరాటంచేసి కులమతాలకన్నా 'మానవత్వం' గొప్పదని చాటి చెప్పిన మానవతావాది. ఆయన నవసమాజ నిర్మాణానికి ఎనలేని సేవచేసిన విప్లవ కారుడు. విశ్వమానవుడు. ఆయన బసవ భవ్యతకు దర్పణం. బసవణ్ణ వీరశైవానికి మూలపురుషుడు.

బ్రాహ్మణ ఆధిక్యాన్ని నిరసిస్తూ, వర్ణాశ్రమ ధర్మాన్ని వ్యతిరేకిస్తూ వీరశైవ సంప్రదాయాన్ని స్థాపించాడు బసవణ్ణ. దేశవ్యాప్తంగా 11 వ శతాబ్దం చివరికి 'శైవం' బాగా వృద్ధిచెంది, తర్వాత 12వ శతాబ్దం నాటికి శైవబలం కొంత తగ్గింది. ఈ క్రమంలో కన్నడనాట ఉద్భవించిన శైవమతంలో నూతన ఒరవడిని బసవణ్ణ ప్రవేశపెట్టాడు. ఆనాడు మనుషులమధ్యగల భేదభావాల్ని తొలగించి, సాంప్రదాయ ఛందో సాహిత్యాన్ని పక్కకునెట్టి, వచన సాహిత్యానికి అగ్ర తాంబూలమిస్తూ వీరశైవసాహిత్యం నిర్మించబడింది. ఆనాడు బసవణ్ణ కన్నడ దేశాన్ని శివభక్తి పారవశ్యంతో ముంచెత్తాడు.

బసవణ్ణ గొప్ప శివభక్తుడు. భక్తే బసవన మతం. భక్త భండారి అనే పేరుతో ప్రసిద్ధికెక్కాడు. 'భక్తి' అనేది భగవంతునిపై చూపే నిశ్చల ప్రేమ అని అంటాడు. అతను రచించిన వచనాలు భక్తి స్వరూపాన్ని మనస్సుకు హత్తుకు పోయేలా వుంటాయి. భక్తికి మాత్రమే భగవంతుడు ప్రత్యక్షమవుతాడనేది బసవణ్ణ తెలుసుకున్న సత్యం. అతను "కూడలసంగమదేవ" అనే మకుటంతో వచనాలు రచించాడు.

బసవణ్ణ భగవంతుడని తల్లి, తండ్రి, బంధువు, బంధువర్గం అంతా నీవే. నీవు తప్ప నాకు ఇంకెవ్వరూ లేరయ్యా కూడలసంగమదేవా! అని చెపుతూనే

"పాలలో ముంచినా, నీటిలో ముంచినా నీవే" అన్న స్థితికి వెళ్ళినప్పుడు మాత్రమే భగవంతుడిని తెలుసుకోవడానికి వీలవుతుంది అంటాడు. ఇలాంటి స్థితికి చేరుకోవాలంటే భక్తులకు సామాన్యమైన పనేం కాదు. గజేంద్రుడు మొసలితో వెయ్యేండ్లు పోరాడి చివరకు 'నీవే తప్ప నితః పరం బెఱుగ మన్నింపదగున్ దీనునిన్, రావే యీశ్వర కావవే వరద! సంరక్షింపు భద్రాత్మక' అన్నప్పుడే భగవంతుడు కాపాడినాడు.

**"అత్తలిత్త హెూగదంతె హెళవన మాడయ్య తందె**
**సుత్తి సుళిదు నోడదంతె అంధకన మాడయ్య తందె**
**మత్తొంద కేళదంతె కివుడవ మాడయ్య తందె"**

అని బసవణ్ణ శివయ్యను ప్రార్థిస్తాడు. అంటే - 'ఓ తండ్రీ! నన్ను అటు ఇటు పోకుండా (వేరే దేవతల దగ్గరకు) కుంటివాడిని చేయవయ్యా; చుట్టుప్రక్కల నాకళ్ళు చూడకుండా భక్తితో నిన్నే కొలిచేటట్టుగా నాకు కళ్ళు లేకుండా నన్ను గుడ్డివాడిని చేయవయ్యా! వేరొకరి మాట నా చెవిన పడకుండా నిన్నే ధ్యానించా లంటే నన్ను చెవిటివాడివి చేయవయ్యా! అని అంటాడు.

అలాగే,

**"ఉళ్ళవరు శివాలయ మాడువరు**
**నానేన మాడలయ్యా బడవనయ్యా**
**ఎన్న కాలే కంబ, దేహవే దేగుల**
**శిరవే హొన్న కలశవయ్యా"** అని అంటాడు.

**"ధనవంతులు నిర్మింతురు నీకై**
**ధగద్ధగోజ్జ్వల గోపురాదులను**
**ధనములేని బడుగును నేనెట్టుల**
**తమకై కట్టుదు శివాలయంబును**
**స్వామి కూడల సంగమదేవా!**



**పాదములివి ఆలయ కంబములు**
**పసిడి కలశమగు నా శిరమిదిగో**
**నడిచెడి ఈ దేవాలయమ్ములో**
**నివసింపుము శ్రీ సంగమేశ్వరా!** అని ముదిగొండ శివప్రసాద్‌గారు పై వచనానికి అనువాదం చేశారు.

భక్తి స్వరూపం భక్తుని మనస్సుకు హత్తుకునేలా బసవణ్ణ వచనాలు వుంటాయి. భక్తికి మాత్రమే భగవంతుడు సాక్షాత్కారమవుతాడని ఆయన తన వచనాల ద్వారా తెలిపిన సత్యం.

**"నాదప్రియ శివనెంబరు, నాదప్రియ శివనల్ల**
**వేదప్రియ శివనెంబరు, వేదప్రియ శివనల్ల**
**నాదప్రియనల్ల, వేదప్రియనల్ల, భక్తిప్రియ**
**నమ్మకూడల సంగమ దేవ"**

అనే వచనాన్ని గమనిస్తే 'భక్తి' అనేది అంత సులభంగా అలవడదు. భక్తుడు ఎన్నో, ఎన్నెన్నో కష్టనష్టాలకు గురికావాల్సి వుంటుందని అనుభవపూర్వకంగా చెప్పాడు. భగవంతుడుకూడా భక్తుని భక్తిని అంత సులభంగా ఒప్పుకోడు. భక్తుడికి రకరకాల పరీక్షలు పెడతాడు. అందులో నెగ్గితే తాను మెచ్చి దర్శనమిస్తాడు.

అలాగే,

**"తనువనల్లాడిసి నోడువె నీను**
**మనవనల్లాడిసి నోడువె నీను**
**ధనవన్నలాడిసి నోడువె నీను**
**ఇవెల్లక్కంజదిద్దరె భక్తి కంపిత**
**నమ్మకూడల సంగమదేవ"**

అని బసవణ్ణ అంటాడు. అంటే ఎవరైనా భగవంతునికి తన శరీరాన్ని మనస్సును, డబ్బును అర్పించి చూడండి. వాటికి భగవంతుడు చలించకపోతే 'భక్తి'కి మాత్రం

తప్పకుండా చలించి తీరుతాడు – మా కూడల సంగమదేవుడు అని చెబుతూ ఎప్పుడైతే తన సర్వస్వాన్ని భగవంతునికి అర్పించుతారో అప్పుడు మాత్రమే భగవంతుడు మనల్ని కరుణిస్తాడని బసవణ్ణ తెలిపాడు.

సమాజంలో మాటలాడేటప్పుడు ఆ మాటలు ఎలా వుండాలన్నది బసవణ్ణ

**"నుడిదరె ముత్తినహార దంతిరంర బేకు**
**నుడిదరె మాణిక్యద దీప్తియంతిరబేకు**
**నుడిదరె స్ఫటికద సలాకెయంతిరబేకు**
**నుడిదరె లింగమెచ్చి అహుదెహుదెనబేకు"** అన్నాడు.

సమాజంలో మనం మాట్లాడే మాటకు విలువ వుండాలి. మాటలు ఒకదానికొకటి పొందుకుని ముత్యాలహారంలా వుండాలి. మాణిక్యాల వెలుగులా వుండాలి. (మాణిక్యాల వెలుగు కళ్ళకు ఎలాంటి హాని కలిగించవు).

స్ఫటికంయొక్క సలాకలా వుండాలి. మాట బరువుగా, నేరుగా వుండాలి. ఆ మాటలను శివయ్య మెచ్చేవిధంగా వుండాలని చెపుతాడు. మాటమాట్లాడటం, ఆ మాటకు కట్టుబడి వుండడం, అలాగే చెప్పినట్టు నడుచుకోవడమనే సార్వకాలిక సత్యాన్ని తెలియజేశాడు. అలాగే అల్లమప్రభు " మాతెంబుదు జ్యోతిర్లింగ, సత్యవెంబుదు సుశీల, భాష సరళవాదద్దు, భావ ఉదాత్తవాదద్దు" అని అన్నాడు. "మాట అనేది జ్యోతిర్లింగం, సత్యం సుశీలవంటిది, భాష సరళమైనది, భావం ఉదాత్తమైనదని" మాట" యొక్క గొప్పతనాన్ని తెలియజేశాడు.

పలుకులో, ప్రవర్తనలో , మనసులో సత్యం పట్ల నిబద్ధత కలిగినవారిని సత్యహరిశ్చంద్రులుగా సంబోధిస్తారు. సత్యవ్రతం ఆత్మను వున్నతీకరిస్తుందని పెద్దల విశ్వాసం. జనపదాలలో నేటికీ 'మాట తప్పవద్దు. మాట మార్చవద్దు. మాట తిరిగేయవద్దు' అని అంటుంటారు. సత్యవ్రతం ప్రాధాన్యాన్ని ఆ పలుకు బళ్ళు నిరూపిస్తాయి.

ఆదికవి నన్నయ తను రచించిన ఆంధ్ర మహాభారతంలోని శకుంత లోపాఖ్యానంలో "సత్యం విలువ" ఎంతటిదో శకుంతల నోట చెప్పించాడు.



రామాయణంలో వాల్మీకి మహర్షి శ్రీరాముడి సత్యసంధతను విశేషంగా వర్ణించాడు. రాముడు జగదభిరాముడు అయ్యాడంటే, జగజ్జేత కాగలిగాడంటే అది ఆయనకు పట్టుబడిన కోదండవిద్యవల్ల కాదు; తిరుగులేని రామబాణం వున్నందువల్ల కాదు; దశకంఠుడితో సహా సమస్త రాక్షసవంశాన్ని సమూలంగా నిర్మూలించి, ధర్మ రక్షణ కావించడం వల్ల కాదు; అశ్వమేధాది క్రతువుల్ని నిర్విహించడం వల్ల అసలే కాదు. కేవలం సత్యవాక్పరిపాలకుడు కావడం వల్లనే శ్రీరామచంద్రుడు విశ్వవిజేత కాగలిగాడని వాల్మీకి మహర్షి తేల్చి చెప్పాడు.

భారత, రామాయణాలే కాదు భారతీయ ప్రాచీన సాహిత్యం సమస్తం సత్యవాక్కు విలువను వేనోళ్ళ కీర్తించింది. జీవితంలో మాటకు కట్టుబడి, ఆ మాటకు విలువనివ్వడం వల్లనే గాంధీజీ మహాత్ముడయ్యాడు.

తనను చంపబోయిన పులితో నా బిడ్డకు పాలిచ్చి తిరిగి వస్తానని చెప్పిన గోవు తన మాట నిలబెట్టుకుంది. ఆ కథలో ఇచ్చిన మాటకు కట్టుబడి వుండడం చూస్తే జంతువులకు సైతం సత్యంపట్ల గల నిబద్ధత అర్థమవుతుంది. సత్యం విలువను గుర్తించిన భారతదేశం తన జాతీయ పతాకంలోని 24 ఆకుల అశోక చక్రంలో "సత్యమేవ జయతే" అనే ఉపనిషత్ వాక్యాన్ని పొందుపరచుకుని, సత్యానికి వందనం చేసింది.

బసవణ్ణ మాటలను, ఆయన చేసే పనులను ఆనాటి సమాజంలో కొంత మంది విమర్శిస్తుంటే ఆయన "అన్యరమితిగళన్ను ఎత్తి ఆడువమున్న తమ తమ మితిగళన్ను అరితుకొళ్ళవుదు ఒళితు" అని తన అభిమతాన్ని వ్యక్తం చేశాడు.

ఇతరుల హద్దుల గురించి మాట్లాడేవారు మొదట వారి హద్దులను తెలుసుకుని ప్రవర్తించడం మేలని హితవు పలికాడు.

**"తప్పులెంచువారు తండోపతండంబు**
**ఉర్విజనులకెల్ల నుండు తప్పు**
**తప్పు లెంచువారు తమ తప్పులెరుగరు"**

అని వేమన కూడా చెప్పాడు

"ఎత్తత్త నోడిదెడె అత్తత్త నీవేదేవా
సకల విస్తారద రూపు నీవే దేవా"

అంటే

ఎక్కడ చూస్తే అక్కడంతా నీవే స్వామీ! నీవు విశ్వవ్యాపకుడవు అని అన్నాడు బసవణ్ణ. అలాగే భక్త కవి పోతనామాత్యుడు కూడా

"ఇందుగలడందు లేదని
సందేహమువలదు చక్రి సర్వోపగతుం
డెందెందు వెదకి చూచిన
నందందే గలడు దానవాగ్రణీ వింటే"

అని భక్తప్రహ్లాదుని నోట భగవంతుడు 'సర్వాంతర్యామి' అని చెప్పించాడు. చివరి దశలో బసవణ్ణ

"క్షీరముతో అభిషేకించెదనన – ముందే పొదుగును ముట్టెను వత్సము
ఘటాభిషేకము చేయదలచిన – జలమునపుడే చేపనాకినది
పూజకు పుష్పమ్ములకైనరిగిన – భృంగమప్పుడే ఎంగిలి చేసెను
ఎంగిలి కాని పదార్థమ్మిలలో – ఎటనేతెత్తును పూజావిధికై
నిర్మలమగు నామనసును గొనుమిక – స్వామీ కూడల సంగమదేవా!"

అన్నాడు. జీవునిభక్తిభావం ఎంతటి ఉన్నతస్థాయికి చేరుతుందో దీనినిబట్టి అర్థమవుతుంది. "స్వామి! దేవా! శరణమ్మనుటయే సాక్షాత్తుగ భూకైలాసమ్మగు" అని తెలిపి స్వామిలో కలసిపోయాడు బసవణ్ణ.

**అక్కమహాదేవి :** ఈమె 12వ శతాబ్దంలో ప్రసిద్ధమైన శివభక్తురాలు. పుట్టుకతోనే అఖండ శివభక్తి, సౌశీల్యం, పరిపూర్ణ తత్త్వజ్ఞానం , సాహిత్యకళ, వైరాగ్య తేజం మొదలైనవి బీజరూపంలో ఈమె కలిగి వుండెను. విభిన్న వ్యక్తిత్వం కలది. స్త్రీల గౌరవాన్ని సాధించడం కోసం, పరమార్థాన్ని సాధించడం కోసం ఎంతో



శ్రమించింది. పురుషునిలాగే స్త్రీ కూడా ఉన్నతమైన ఆలోచనలు చేయగలదని, స్వతంత్రంగా జీవించగలదని ఆమె నిరూపించింది.

అక్కమహాదేవి శివునిపై భక్తిని విస్తరించుకుని శ్రీశైల మల్లికార్జునుడిని సేవించింది. లోకంలో ఎదురయ్యే కష్టాల్ని ఓర్పుతో ఎదుర్కొంటూ ముందుకు సాగింది. ఆమె ఆచరించిన దిగంబరత్వం సాధారణ స్త్రీలకు అసాధ్యమైన పని. స్త్రీగా శరీరపు సిగ్గును వదలి కేశాంబరిగా, పరమ భక్తురాలిగా జీవించింది.

ఆమె తన జన్మస్థలమైన శివమొగ్గ జిల్లానుండి శ్రీశైలం బయలుదేరింది. అక్కడ శ్రీశైలం ప్రకృతి రామణీయకత్వాన్ని చూచింది.

**"నేలంతా అవిముక్తక్షేత్రం
జలమంతా నిర్ఝరామృతం
రాళ్ళు చింతామణులు
పరిసరమంతా శివమయం"**

అని పేర్కొంది. పరిసరాలతో తాదాత్మ్యం చెందడం ఆమె అనుభావిక భక్తికి నిదర్శనం. అక్క 'పరిసరమంతా శివమయం' అని అంటే భక్తరామదాసు 'అంతా రామమయం. జగమంతా రామమయం' అని అన్నాడు. అలాగే సదాశివ బ్రహ్మేంద్ర. 'సర్వం బ్రహ్మమయం. రేరే సర్వం బ్రహ్మమయం' అని చెప్పాడు.

అక్కమహాదేవి మృత్యురహితుడైన , కళంక రహితుడైన, రూప రహితుడైన సుందరాకారుడిని మోహించినది. విరహబాధ అనుభవించింది. అతడే తన సర్వస్వం అని అనుకుంది. తన పతి చెన్నమల్లికార్జునుడి కోసం పరితపించింది. అతను కనిపించకపోవడంతో –

**"నేల మరుగుననున్న నిక్షేపమువలె
ఫలము మరుగుననున్న రుచివలె
శిలల మరుగుననున్న హేమమువలె
తరుల మరుగుననున్న తేజమువలె**

**భావము మరుగున బ్రహ్మమైయున్న**
**చెన్న మల్లికార్జునుని ఉనికి తెలియరానిది."**

మీరేమైనా చూశారా! అని రామచిలుకలను, రాజహంసలను, ప్రేమకు ప్రతిరూపమైన పావురాలను, కంఠమెత్తి కూసే కోకిలలను అడుగుతుంది. రాధా - కృష్ణ, మీరా - గిరిధర, గోదా - శ్రీరంగేశులకు గల సంబంధంలాగే అక్కమహాదేవి కూడా చెన్నమల్లికార్జునునితో అలౌకిక సంబంధం కలిగి వుంది.

అక్కమహాదేవిది భక్తిమార్గం. ఆమె ఏనాడూ రాచరికపు సంపదకుగాని, రూపసౌందర్యానికిగాని లోనుకాకుండా తన ప్రేమనంతా చెన్నమల్లికార్జునునికి ధార పోసింది. సమాజంలోని పద్ధతుల ప్రకారం ఒక మగవాడి చేయి పట్టుకుని అతని వెంబడి నడిచే సంసారిక జీవితానికి మంగళంపాడి విశ్వవల్లభుడైన శివుడిని పతిగా స్వీకరించి ఆధ్యాత్మిక మార్గంలో నడిచింది.

అక్కమహాదేవి చెన్నమల్లికార్జుడిని తన భర్తగా స్వీకరించింది. (చెన్న = అందమైన , మల్లిక = మల్లెపూవువంటి, అర్జునుడు = (రూపురేఖల్లో అందగాడు) తెల్లదనం గలవాడు! మిగిలిన పురుషులందరూ నాకు సోదరులు అని, పరాయి మగవాడిని తన మనస్సునందు ఎప్పుడూ తలచుకోలేదని చెపుతుంది.

ఆమె ఆధ్యాత్మికంగా ఔన్నత్యాన్ని సాధించడంలో పడరాని కష్టాలు పడింది. ఆకలిదప్పులు, నిద్రలాంటివి ఆమెను చాలా బాధించాయి. అయినా ఆమె శారీరక బాధలను లెక్క చేయకుండా ధైర్యంగా ముందుకు సాగింది. చెన్నమల్లికార్జునుడు తనకు రాసిన అత్యవసరపు ఉత్తరాన్ని చదువుచున్నాను. కాబట్టి "హసివే నీను నిల్లు నిల్లు తృషయే నీను నిల్లు నిల్లు" అని ఆకలి దప్పులను , నిద్రను, కామక్రోధాన్ని, మోహాన్ని, లోభాన్ని, మదమాత్సర్యాల్ని తన దరిదాపులకు రాకుండా శాసించింది.

అక్కమహాదేవిది జ్ఞానభక్తితో కూడుకున్న నిశ్చింత, నిర్వృతి, మానసిక ధైర్యం విలక్షణమైనవి.



**"హసివాదొడె భిక్షాన్నగళుంటు**
**తృషెయాదొడనె కెరెహళ్ళబావిగళుంటు**
**శయనక్కె హాళు దేగులగళుంటు**
**చెన్నమల్లికార్జునయ్యా!**
**ఆత్మ సంగాతక్కె నీనె ననగుంటు"**

ఆకలైనప్పుడు భిక్షమెత్తుకుని తినవచ్చు. దప్పి అయినప్పుడు చెరువులు, బావులలోని నీళ్ళు త్రాగవచ్చు. నిద్రించడానికి పాడుపడిన దేవాలయాలున్నాయి. నీ ఆత్మలో లీనం కావడానికి నువ్వే నాకు వున్నావు చెన్నమల్లికార్జునయ్యా! అని విన్నవించుకుంటుంది.

చెన్నమల్లికార్జునుడిని ఎందుకు పతిగా స్వీకరించాననే విషయానికి అక్క కింది విధంగా సమాధానం చెపుతుంది.

**"సావిల్లద కేడిల్లద రూహిల్లద చలువంగానొలిదె!**
**ఎడెయిల్లద కడెయిల్లద తెరహిల్లద కురుహిల్లద**
**చలువంగె నానొలిదె ఎలె అవ్వగళిరా!**
**భవవిల్లద, భయవిల్లద నిర్భయ చలువంగానొలిదె**
**సీమెయిల్లద నిస్సీమగొలిదె నాను చెన్నమల్లికార్జుననెంబ**
**గండంగె మిగె ఒలిదె ఎలె అవ్వగళిరా!"**

చావు అనేది వుండకూడదు. వ్యాధి సోకని శరీరం కలిగివుండాలి. రూపం వుండకూడదు. అలాంటి అందగాడిని ప్రేమించాను. ఒక చోటు అనేది లేకుండా, ఆది, అంతం లేని, చూపులకు కనిపించని, గురుతులు లేని సుందరాంగుడిని మోహించాను. సంసార బాధ్యతలు లేకుండా, భయభ్రాంతులు లేని, ఎల్లలులేని, ప్రాంత్యాతీతమైన చెన్నమల్లికార్జుడిని నా యజమానిగా స్వీకరించానని చెప్పింది.

లోకంలో జన్మించిన తర్వాత లోకనిందలకు కోపగించిక శాంత స్వభావంతో జీవించాలని చెన్నమల్లికార్జునునకు విన్నవించుకుంది.

కొండమీద ఇల్లుకట్టుకుని క్రూర మృగాలకు భయపడితే ఎలా?
సముద్రపు గట్టున ఇల్లుకట్టుకుని అలలకు భయపడితే ఎలా?
సంతలో ఇల్లుకట్టుకుని శబ్దాలకు విసుగుపడితే ఎలా?

అన్న లోక సత్యాన్ని వెలిబుచ్చింది. అలాగే భక్తులకు పేదరికం లేదని, లౌకిక భక్తులు పేదలు కాదని శ్రీమంతులసలేకాదని, వారు కలిమిలేముల కతీతులని తెలిపింది.

భక్తి సంప్రదాయంలో మధుర భక్తికి అత్యున్నత స్థానం వుంది. మధుర భక్తివలనే భక్తి సంప్రదాయం ఇనుమడించింది. పరమాత్మనుండి విడివడిన ఆత్మ తిరిగి పరమాత్మను చేరుకోవడమే ముక్తి. ఇది సామాన్య భక్తివల్ల సాధ్యంకాదు. మధురమైన భక్తి కావాలి. అలాంటి మధురమైన భక్తితోనే మోక్షప్రాప్తి కలుగుతుంది.

గోదా - శ్రీరంగనాథ, మీరా - కృష్ణ, వెంగమాంబ - వేంకటేశ్వరుడు, అక్కమహాదేవి - చెన్న మల్లికార్జునుల మధ్య నడచిన మధురమైన భక్తి , భక్తి సాహిత్యానికే పరాకాష్ఠ.

ఆ కాలంలో సకలేశ మాదరస, దేవరదాసిమయ్య, సిద్ధరామన్న మొదలైన శివభక్తులు శైవమత సిద్ధాంతాలను నియమనిబద్ధతలతో పాటించాలని తమ వచనాల ద్వారా తెలిపారు.

శైవభక్తులైన శివకవులు శైవమత ప్రచారంకోసం శివుడినే ప్రార్థించి పరమతాల మాట ఎత్తలేదు. కాని

**"శివాయ విష్ణురూపాయ**
**శివరూపాయ విష్ణవే**
**శివస్య హృదయం**
**విష్ణుర్విష్ణోశ్చ హృదయం శివః"**

అని యజుర్వేదంలో చెప్పబడింది. అంటే శివుని రూపమే విష్ణువు, విష్ణువు రూపమే శివుడు. శివుని గుండెల్ల కొలువైనది విష్ణువే. విష్ణువు హృదయమే శివుడి అవాసం.



వైష్ణవుడైన ఆదికవి నన్నయ "శ్రీవాణీగిరిజాశ్చిరాయ" అన్న త్రిమూర్తి స్తుతితో మహాభారత రచనకు పూనుకున్నాడు. తిక్కనకాలంనాటికి వైష్ణవం, శైవం రెండూ ప్రబలాయి. అందుకు హరిహరనాథ తత్త్వాన్ని ప్రవేశపెట్టి "విష్ణురూపాయ, నమశ్శివాయ" అని అన్నాడు. పోతనకు భక్తి విషయంలో శివకేశవ భేదం లేదు. పరమేశ్వరుడు పరమార్థతత్త్వం. అదే ఆధ్యాత్మిక తత్త్వం. పోతన సహజంగా భక్తి తత్పరుడు. వైష్ణవ మతస్థుడు. కాని అన్యమత ద్వేషికాడు.

అందుకే

**"చేతులారంగ శివుని పూజింపడేని**
**నోరునొవ్వంగ హరికీర్తి నుడువడేని**
**దయయు సత్యంబు లోనుగా తలపడేని**
**కలుగనేటికి తల్లుల కడుపు చేటు"** అన్నాడు.

శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజకవులలో ఒకడైన ధూర్జటి శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యం, శతకం రాసి "రాజుల్ మత్తులు వారి సేవ నరక ప్రాయంబు" అని పలికినా వైష్ణవుడైన రాయలు సహనం పాటించాడు. పరమతా లను ద్వేషించలేదు.

అలాగే వేంకటేశ్వరస్వామిని శివుడని, జినుడని, శక్తి స్వరూపుడని, కుమార స్వామి అని, హరిహరమూర్తి అని, పరబ్రహ్మమని అంటుంటే అన్నమాచార్యుల వారు "ఎంత మాత్రమున నెవ్వరు తలచిన అంత మాత్రమే నీవు" అని భక్తితో తెలిపాడు.

తరిగొండ వెంగమాంబ శివకేశవులిద్దరినీ తన రచనల్లో అభేద్యంగా దర్శించింది

**"శివుడంటేనేమి? కేశవుడంటేనేమి?**
**శివకేశవుల చిత్త స్థితి భేదమేమి?**
**ఆ మహాదేవుడే అచ్యుతుడాయె**

శ్రీ మహావిష్ణువే శివరూపమాయె

ఈ మహా తత్వార్థమిది నిత్యమాయె" అని తెలిపింది.

"పసుల వన్నె వేరు పాలొక్కటే

పూలజాతి వేరు పూజొక్కటే

దర్శనంబులారు దైవంబొక్కటో"

పశువుల రంగు వేర్వేరుగా వున్నా పాలరంగు ఒకే విధంగా వున్నట్లు, రకరకాల పూలు వున్నా పూజా విధానం ఒక్కటే అన్నట్లు, దర్శనం వివిధ రకాలుగా వున్నా భగవంతుడు ఒక్కడే అని తెలియజేశాడు వేమన.

"ఒబ్బనల్లదె జగక్కె ఇబ్బరుంటే మత్తె

ఒబ్బ సర్వజ్ఞకర్తనీజగకెల్ల

ఒబ్బనే దైవ సర్వజ్ఞ"

ఈ జగత్తుకు ఒక్కడే దేవుడు. ఇద్దరు వుంటారా? జగానికంతటికీ ఒకడే కర్త. ఒకడే దేవుడు అని సర్వజ్ఞుడు తెలిపాడు.

"దేవరు ఒబ్బనే నామ హలవు"

దేవుడు ఒకడే పేర్లు మాత్రం అనేకం అని బసవణ్ణ భగవంతుని గురించి తెలియజేశాడు.

"ఈశ్వర అల్లా తేరేనాం" అని ఈ జగత్తుకు ఒక్కడే భగవంతుడు. ఈ దేవుడు, ఆ దేవుడు అనే భేదం లేదని పుణ్యపురుషులు తేల్చి చెప్పారు.

ఇలా శైవసాహిత్యంలో భక్తితత్త్వం ఒక వెలుగు వెలిగింది.

భారతదేశం వేదభూమి, పుణ్యభూమి, కర్మభూమి. భక్తితత్త్వానికి పుట్టినిల్లు. ఇటు శివభక్తులు అడ్డనామాలు పెట్టుకుని, అటు వైష్ణవ భక్తులు నిలువు నామాలు పెట్టుకుని దేశమంతా 'భక్తి'ని అపార సాహిత్య సంపదతో ముంచెత్తారు. భక్తులు



భగవంతుని లీలా విశేషాలను అనేక విధాలుగా, అనేక రూపాలలో ఆయా భాషలలో కీర్తించి "భాషలు – వేరయినా భావం ఒకటే" అన్నట్లు తమ జీవితాల్ని సార్థకం చేసుకున్నారు.

**ఆధార గ్రంథాలు : తెలుగు**

1. నాగయ్య.జి. 1983, తెలుగు సాహిత్య సమీక్ష, నవ్య పరిశోధక ప్రచురణ, తిరుపతి.
2. రామకృష్ణశాస్త్రి, 1952 , వీరశైవాంధ్రవాఙ్మయము, తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి.
3. తెలుగు సాహిత్య కోశము, తెలుగు అకాడమీ, హైదరాబాదు.
4. శ్రీరామమూర్తి, కొర్లపాటి, 1996 తెలుగు సాహిత్య చరిత్ర, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు.
5. తెలుగు సాహిత్యంలో శైవతత్త్వం , సిద్ధాంత గ్రంథం, అముద్రితం, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.
6. శివకవులు– సామాజిక పరిశీలన, సిద్ధాంతగ్రంథం, అముద్రితం, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.
7. సప్తగిరి పత్రికలు, తిరుమల తిరుపతి దేవస్థానం , తిరుపతి.
8. తెలుగు నిఘంటువులు.
9. సోమనాథుడు పాల్కురికి, 1952 ,బసవపురాణము, ఆంధ్ర పత్రికా ముద్రణాలయం, చెన్నపురి.
10. రత్నమోహిని, వి. 1992, తెలుగు సాహిత్యము– శైవమత ప్రభావము, హైదరాబాదు.
11. చంద్రశేఖరరెడ్డి, గుత్తి, 2012, వచనము, బసవ సమితి, బెంగళూరు.

### కన్నడం


1. నాయక హ.మా. వెంకటాచలశాస్త్రి టి.వి., 1974 , కన్నడ సాహిత్య చరిత్ర, కన్నడ అధ్యయన సంస్థ, మైసూరు
2. తిప్పేరుద్రస్వామి , 2014, కర్ణాటక సంస్కృతి సమీక్ష, మైసూరు.
3. భీమకవి, బసవపురాణ
4. గురులింగకావనె, 1996, అక్కమహాదేవి, సాహిత్య అకాడమీ, న్యూఢిల్లీ.
5. బసవరాజు ఎల్, 1997, అక్క వచనాలు, గీతాబుక్ హౌస్, మైసూరు.
6. చంద్రశేఖరయ్య 2014, ఘనలింగ శివయోగి, బెంగళూరు.




శ్రీ కె. మోహన్‌కుమార్


# శ్రీపాటూరి రాజగోపాలనాయుడు "కురుక్షేత్రే"లోని విశిష్టాంశాలు

కవులు పండితులు ఇతిహాసంపై అనురక్తి కలిగిన సహృదయులు. అలాగే భారతాన్ని పురాణప్రవచనాలుగా పెద్దపెద్ద సభలలో ఉపన్యసించేవారు. చెప్పని అనేకాంశాలను శ్రీనాయుడుగారు "కురుక్షేత్రే"లో ప్రస్తావించారు. వీటిని చదివినపుడు శ్రీనాయుడుగారు భారతాన్ని ఎంత సునిశితంగా పరిశీలించారో సుస్పష్టమవుతుంది. వీటిలో కొన్నింటిని పరిచయం చేయడం వ్యాసప్రధాన ఉద్దేశం.

రామాయణ భారతాలను ఇతిహాసాలనడం సంప్రదాయం. రామాయణం కుటుంబకథ అయితే, భారతం ద్వాపరయుగంనాటి మతరాజకీయ సాంఘిక అంశాలను ప్రతిఫలించే బృహత్ గ్రంథం. తెలుగువారికి రామాయణంకంటే భారతం పరమప్రీతికరం. ఇందుకు నిదర్శనం "వింటే భారతం వినాలి" అనే సూక్తి సాక్ష్యం.

శ్రీ నాయుడిగారి కాలంనాటికి ప్రత్యేకించి చిత్తూరుజిల్లాలో తమిళ, ఆంధ్రభారతాల ఉపన్యాసాలు రోజుల తరబడి జరిగేవి. శ్రీనాయుడుగారు జీవించినకాలంలో చిత్తూరులో శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారుండేవారు. వారిరువురికి కవిత్రయ భారతమంటే చాల ఇష్టం. కట్టమంచి తండ్రిగారు కూడా భారతసంబంధి రచన చేసినవారే. సుప్రసిద్ధ తొలితరం కథకులు కె. సభాగారు

MISIMI / మిసిమి
RNI Regd.No.45042/90 Telugu Monthly, Hyderabad - 500 020
Postal Regd.No.H/SD/191/2018-20
Date of Posting: On 29th & 30th of every month.
Date of Publication: 25.8.2020



జావర్ మహల్ ప్యాలెస్, జైసల్మేర్ – రాజస్థాన్

# మిసిమి

చింతనాత్మక సారస్వతం



మాసపత్రిక, సెప్టెంబర్, 2020 ₹ 30/-

ISSN 2454-4329

చిత్రీకరిస్తే, మరికొన్ని నాటకాలలో ఉత్తమ పాత్రగా చిత్రీకరించారు. ఈ నాటకాలు రాయబడిన కాలం కూడా 19, 20 శతాబ్దాలే. రచయితలు దేశ ప్రజల్లో స్వాతంత్రోద్యమ భావాలను పెంపొందించడానికి వీర రసాత్మకమైన ఇతి వృత్తాలను నాటకాలుగా మలిచారు. అప్పటికే దేశంలో ఎన్నో సంస్థానాలున్నాయి. ఆంగ్లేయులను తరిమివేయాలంటే దేశం అఖండంగా ఉండాలని ప్రజలకు హితబోధ చేయటానికి ఉన్నవలాంటి రచయితలు ఈ ఇతివృత్తాన్ని ఎన్నుకున్నారు. నాయకురాలు నాటకంలో చీలిపోవటం ప్రజలకు ఇష్టం లేదని, పల్నాడు పేరు పెట్టి అఖండ భారతదేశం తరపున అన్యాపదేశంగా ఉపదేశించారు. ఈ నాటకంలో బ్రహ్మన్న పల్నాడును రెండుగా చీల్చాలని చూస్తే, తన శత్రువైన బ్రహ్మన్నను ఓడించడమే కాకుండా, తన అపారమైన మేధోసంపత్తితో అఖండ పల్నాడును కాపాడిన ఉదాత్త పాత్రగా నాగమ్మ పాత్రను మలిచారు.

కొర్లపాటి వారి పల్నాటి వీర చరిత్రలో తన భర్తను చంపి తనకు అన్యాయం చేసిన బ్రహ్మన్నపై కక్ష సాధించాలనుకుంది. ఒక సందర్భంలో ప్రమాదంలో చిక్కుకున్న నలగామున్ని కాపాడింది. అందుకు బహుమానంగా ఏడు ఘడియలు రాజ్యాధికారం పొందింది. సమయం చూసి ఆ అధికారాన్ని ఉపయోగించి పూర్తి స్థాయి మంత్రి పదవిని సంపాదించింది. బ్రహ్మన్న చేసిన అన్యాయాలన్నింటినీ బయటపెట్టి అతన్ని రాజ్యం నుండి తరిమేసింది. అంతే కాకుండా దేశంలో పేదరికం పోవాలని ఆకాక్షించింది. ఉద్యోగులపై కరుణ ప్రదర్శించింది. యుద్ధ తంత్రంతో నేర్పు ప్రదర్శించి, బ్రహ్మన్నను ఓడించి నలగామునికి విజయం సాధించి పెట్టింది. కేవలం బ్రహ్మన్నపై కక్ష సాధించే లక్ష్యంగా బయలుదేరిన నాగమ్మ పాత్ర, దేశ క్షేమం కోసం ఎంతగానో పాటుపడే ఉత్తమ పాలకురాలిగా ఎదిగింది. అఖండ పల్నాడును సాధించి, ఆ ఫలితాన్ని బ్రహ్మన్నకే ఇచ్చి, జీవితమంతా బ్రహ్మన్నను సాధించటానికే కాదని, శేషజీవితాన్ని ఈశ్వరార్చనలో గడపటానికి వెళ్ళిపోయింది. ఎ.కె. ప్రసాద్ గారి 'నాగమ్మ శపథం' నాటకంలో నాగమ్మ పాత్ర కేవలం ప్రతీకారం తీర్చుకొనే పాత్రగానే కనబడుతుంది. బ్రహ్మన్నను దెబ్బతీయడం కోసం నలగామున్ని లోబరుచుకొని మంత్రి పదవిని సంపాదించుకుంది. నలగాముని తమ్ముడైన నరసింహునితో సంబంధం పెట్టుకొని అతన్ని అన్న పైకే తిరుగుబాటు చేయడానికి ఉసిగొలిపింది. నరసింహునితో అలరాజును చంపించింది. చివరికి యుద్ధంలో బ్రహ్మన్నను ఓడించి తన ప్రతీకారం తీర్చుకుంది.

*ముగింపు:* 11వ శతాబ్దంలో తీవ్ర అన్యాయానికి గురై, ఆ అన్యాయాన్ని ఎదుర్కోలేక పురుషాధిక్య కబంధ హస్తాల్లో చిక్కుకొని అంతరించిన స్త్రీ చిత్రాంగి, ఆమె తన హృదయ ఆవేదనను చాలామందితో మొరపెట్టుకుంది. తనకు జరిగిన అన్యాయాన్ని అడ్డుకోమని ఇతరులను ప్రాధేయపడిందే కానీ, తనంత తానే ఏమైనా చేయగలనా అని ఆలోచించలేదు. తన శత్రువును ఎదుర్కోవడానికి ఏ ప్రయత్నమూ, ఏ ఆలోచనా చేయలేదు. తన సమస్యకు తానే పరిష్కారం కనుక్కోగలనా అన్న ఆలోచన చేయలేదు. స్త్రీగా ఆవేదన చెందిందిగాని, సమస్యలను ఎలా ఎదుర్కోవాలో ఆలోచన చేయలేకపోయినా పాత్రగా చిత్రాంగి పాత్ర చిత్రించబడింది. అదే కాలంలో అదే రకమైన రాజ్యాధికారం వల్ల అన్యాయానికి గురైన స్త్రీ నాగమ్మ, నాగమ్మ పాత్రను ఏ రీతిగా వర్ణించినప్పటికీ, ఆమె తన సమస్యలను, శత్రువులను తానే జయించిన వీరవనిత, తన తెలివితేటలతో రాజ్యాధికారాన్ని చేజిక్కించుకుంది. పల్నాడును స్వార్థపరుల కబంధహస్తాల నుండి విముక్తి కలిగించి, తన రాజతంత్రంతో పల్నాడును సశ్యశ్యామలం చేసిన ధీరురాలు. 11వ శతాబ్దంలో స్త్రీ సమస్యకు ప్రతిబింబం చిత్రాంగి పాత్ర అయితే, ఆ సమస్యకు పరిష్కారం నాగమ్మ పాత్ర. చిత్రాంగి తన సమస్యను ఎదుర్కోవడానికి సహజమైన స్త్రీ హృదయ వేదన నుండి బయటపడలేదు. కాని నాగమ్మ ఆ స్త్రీ హృదయం నుండి బయటపడి తన సమస్యను తానే పరిష్కరించుకుంది. శత్రువులను జయించటమే కాక దేశాన్ని కాపాడింది.

డా. జి. వెంకట లాల్, తెనాలి. ఫోన్: 994 926 4650.





## ప్రపంచీకరణలో
# సీమ సాహిత్యం

– ఎం. రామనాథంనాయుడు

సాహిత్యం సమాజానికి 'దర్పణం'వంటిది. సాహిత్య అధ్యయనం అంటే సామాజిక అధ్యయనమనే చెప్పడం జరిగింది. ఈ దృష్టితో చూస్తే సాహిత్యంలో చెప్పబడని అంశాలంటూ ఉండవు. తెలుగు సాహిత్యంలో ప్రత్యేకంగా 'సంస్కృతి' గురించి చెప్పడం జరిగింది. ఆంగ్లంలో సంస్కృతిని Culture అని అన్నారు. ఈ Culture ఎప్పుడు పుట్టింది అనడానికి డా. సి. నారాయణరెడ్డిగారు Agriculture పుట్టినప్పుడని చెప్పారు. అది అక్షరాలా నిజం.

సంచార జీవి అయిన మానవుడు స్థిరనివాసుడు కావడానికి ముఖ్య కారణం 'వ్యవసాయం'. ఈ వ్యవసాయం సమిష్టి కృషి మీద ఆధారపడి ఉంటుంది. అందుకే పడుచులూ, పశువులూ ఉంటేనే వ్యవసాయం అనీ, వడ్లు, గొడ్లు ఉన్నవాడిదే వ్యవసాయం అని చెపుతారు. "కృషితో నాస్తి దుర్భిక్షం" అంటారు. రైతు కష్ట పడతాడు. బీడు భూముల్ని సైతం పచ్చని పొలాలుగా మారుస్తాడు. పసిడి పంటలు పండిస్తాడు. తన శ్రమనే ఆయుధంగా మార్చి, చెమట బిందువుల్ని చిందించి, పంటలు పండించి అందరికీ ఆప్తుడైనాడు. రైతు లేనిదే రాజ్యం లేదని, దేశానికి రైతే వెన్నెముక అని చాటాడు. 'ఏరువాక పున్నమి' వ్యవసాయదారులకు ప్రత్యేకం. జ్యేష్ఠ పూర్ణిమనాడు ఎద్దులను కడిగి, రంగులతో అలంకరించి పొలం దున్నడాన్ని ప్రారంభిస్తారు. ఇది వేదాలలో చెప్పబడిన ఉత్సవం.

ప్రాచీన తెలుగు సాహిత్యంలో వ్యవసాయ అంశాలు తక్కువనే చెప్పాలి. ఆముక్తమాల్యదలో పొలం దున్నే రైతు కాళ్ళకు వానపాములు చుట్టుకుంటే కృషీవలులలో మేటి అని, అవి రైతు కాలికి కడియాలు వేసినట్లుగా ఉండేవని వర్ణించడం జరిగింది. సుగాత్రి -శాలీనుల కథలో అచ్చమైన గ్రామీణ కుటుంబం కనిపిస్తుంది. భారతాది గ్రంథాలలో రైతులకిచ్చే ఋణాలు, రైతు సంక్షేమంవంటి వర్ణనలున్నాయి. పోతనైతే "హాలికులైననేమి" అని గొప్పగా చెప్పుకున్నాడు. సుమతి శతకకారుడు "పడిగల ఎద్దుల దున్నక / మడి దున్నక బతకవచ్చు మహిలో సుమతీ" అని చెప్పాడు. ప్రపంచ సౌభాగ్యానికి వ్యవసాయమే మూలాధారం. ప్రజల జీవనం, వ్యవసాయం ఒకదానికొకటి పెనవేసుకున్నాయి. మానవుని మనుగడ ప్రాథమికంగా ఆహారంపై ఆధారపడి ఉంది. ఆ ఆహారం సేద్యం ద్వారా లభిస్తుంది. శాతవాహనులు, తూర్పు చాళుక్యులు, కాకతీయుల కాలంనాడు రాజులకే కాదు సామాన్య ప్రజలకు కూడా భూమిపై అధికారం ఉండేది. భూదానం అనేది క్రీ.పూ. 2వ శతాబ్దంలో శాతవాహనులతోనే ప్రారంభం అయిందని చరిత్రకారులు చెపుతారు. ఆనాడు వ్యవసాయ పరికరాలను అపహరించినా, చెడు విత్తనాలు అమ్మినా, పొలం సరిహద్దు రాళ్ళను తొలగించినా కఠినంగా శిక్షించేవారు. వ్యవసాయ అభివృద్ధికి చెరువులు, బావులు, కాలువలు తవ్వించి నీటి సౌకర్యం కల్పించారు. ఏతాములతో నీళ్ళు తోడేవాళ్ళు. మందులు పెట్టించి పొలాలకు మంచి ఎరువును ఇప్పించేవాళ్ళు.

***రాయలసీమ రతనాలసీమ / రాయలేలిన సీమ / బండరాళ్ళను సైతం అంటిపెట్టుకున్న సీమ / బంగారు పంటలను వెదజల్లే సీమ / పౌరుషానికి ప్రతీకగా నిలిచిన సీమ / పోరుకు, పొందుకు / మంచికి, మానవత్వానికి విలువనిచ్చే సీమ***

ఒకనాడు రాయలసీమలో నదులు, సముద్రాల్లాంటి (పెద్ద తిప్ప సముద్రం, చిన్నతిప్ప సముద్రం, అనంతసాగరం, రామసముద్రం, కందుకూరి మహాసముద్రం చెరువు, రాయల చెరువు, పుంగమ్మ చెరువు, కలికిరి చెరువు, సీతమ్మ చెరువు) చెరువులు, పంట కాలువలు నీటితో కళకళలాడేవి. వర్షాలు తక్కువై చెరువులకు గండిపడితే తన ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి, గండిని పూడ్చి, ప్రాణత్యాగం చేసుకున్న సాధ్వీమణులెందరో! కాని నేడు కరువుకాటకాలతో రైతులు అల్లాడిపోతున్నారు. రతనాల రాయలసీమ నేడు కరువుసీమగా మారింది.

*వాన రాకపోయె, వరిపైరు ఎండిపోయె*
*చినుకు పడకపోయె, వేనగి చెట్లు ఎండిపోయె*
*రాగులెన్నులెండిపోయె, జొన్న కంకులెండిపోయె*
*నజ్జపంటలెండిపోయె, నద్ది నీళ్ళు కరువాయె*
అని రైతులు చెప్పుకున్నారు.
*అనంతపురం జిల్లాలో ఆకలి చావులు*
*కర్నూలు జిల్లాలో కరువు చావులు*
*కడప జిల్లాలో కన్నీళ్ళ చావులు*
*చిత్తూరు జిల్లాలో బతుకు భారపు చావులు*

ఎందుకీ దుస్థితి. ఈనాడు రాయలసీమ రతనాల సీమ కాదు. ఇది రాళ్ళసీమ. కరువుసీమ. పేరుగొప్ప, ఊరుదిబ్బ. తిండిలేదు, గంజిలేదు అంటూ రైతులు వాపోతున్నారు. రైతు కూలీలవుతున్నారు. వలసలు వెళ్తున్నారు. గంపెడు సంసారంతో భారంగా బతుకు ఈడుస్తున్న రైతును కరువు కాటేయడంతో కూటికి - గుడ్డకు కూడా నోచుకోక వలస పక్షుల్లాగా ఉన్న ఊరు వదలి జీవనోపాధి కోసం వేరే ప్రాంతం చేరుతాడు. అక్కడ ఆ రైతు అనుభవించే కష్టాలు అన్నీ-ఇన్నీ కాదు. అది మన ఊరు కాదు. మన నేల కాదు. మన ప్రాంతం కాదు. మన భాష రాదు. స్థానికత అసలే లేదు. ప్రజాకవులైన పోతన, వేమనలు చెప్పినట్టు "స్థానబలిమి కాని తన బలిమికాదు" అన్న సత్యం అప్పటికే తోచింది వారికి. తిరిగి ఉన్న ఊరుకు వెళ్ళిపోదామంటే అక్కడ సరోళ్ళు, ఊరోళ్ళు "కాకులు పొడిచి రక్త మాంసాల్ని పీక్కు తిన్నట్టు" నానా మాటలతో మనసును గాయపరుస్తారు. అందుకని సరోళ్ళ దగ్గర బిగిశనం కాకుండా బాగా బతకాలంటే కానరాని దేశానికి వెళ్ళాలి. అక్కడకు వెళ్ళాలంటే డబ్బు కావాలి. ముక్కు మొగం తెలీని మధ్యవర్తిని నమ్మాలి. అప్పుజేసి అక్కడకు వెళ్తే, వద్దురా నాయనా! ఆ కష్టాలు, ఆ బాధలు. ఒళ్ళు పులిసి పోయేట్లు పని చేసినా, సరైన కూలి దొరక్క బానిస బతుకులు బతుకుతూ, దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తూ ఎక్కడ పడితే అక్కడ తిని నిద్రపోతుంటారు. "ఆకలి రుచెరుగదు, నిద్ర చోటెరుగదు" అని అంటారు కదా! మరి.

వాళ్ళు తిని, తినక, కట్టిన బట్టే కట్టి - కూలీ డబ్బులు కూడగట్టి; తన వాళ్ళకు కొంత, అప్పు తీసుకున్నవాడికి వడ్డీకింద కొంత జమ కడుతారు. "దూరపు కొండలు నునుపు" అన్నట్లు మనకు కనిపించనిచోట ఏం పని చేస్తున్నారో, ఏం అవస్థలు పడుతున్నారో, ఎన్ని కష్టాలు అనుభవిస్తున్నారో ఎవరికీ తెలియదు. "నీరు పల్లమెరుగు, నిజము దేవుడెరుగు" అన్నట్లు వారి జీవితాలు సాగిపోతుంటాయి. సుఖజీవనం సాగిస్తున్న రాయలసీమ ఉమ్మడి కుటుంబాల్లో పిడుగులాంటి కరువు వారి జీవితాల్ని ఛిన్నాభిన్నం చేసింది. ఇంటికి పెద్ద యజమాని, బరువు బాధ్యతలుగల ఆసామి అయినాతి గొడ్డు-గోదల్ని కసాయివాడికిచ్చి, ముసలి ముదకను మంచాన పడేసి, ఊరోళ్ళకు, సరోళ్ళకు మొగం చాటేసి వలస బతుకులు బతుకుతున్నారు. ఎన్నాళ్ళు? ఎన్నేళ్ళు ఈ బతుకులు?
*కరువు అనేది ప్రాంతీయమైతే / అది మా రాయలసీమనే వరిస్తుంది. / సీమ వేదనకు పేదరికమే పెద్దబాలశిక్ష అనీ తెలుగు వర్ణమాల అచ్చుల్లో / మొదటి అక్షరం అనంతపురాన్ని పలకరిస్తుందని, / మొదటి హల్లు కరువునే కలవరిస్తుంది* అని అనంత దుఃఖంలో రాధేయగారు చక్కగా తెలియజేశారు.
*ఉత్తమబ్బులు వచ్చి ఊరికే ఉరిమిపోతాయి వానదేవుడా*
*చినుకు చినికింది లేదు చెరువు నిండింది లేదు*
*వంక పారింది లేదు వాగు పొర్లింది లేదు*
*నచ్చిమే ఈ యేడు సంగటి ల్యాక కలువులు నాట్లు*
*కలిక్యానికైనా లేవు అమ్మా బువ్వంటారు నాయినా*
*బువ్వంటారు గంజినీళ్ళయినా కాంచి పోద్దామంటే*
*గింజ కరువాయే*

అనే పాటను డా. పి. రమాదేవిగారు రాయలసీమ కరువు గురించి ఒక జానపద గేయం ద్వారా తెలియజేశారు. "ఉరిమి ఉరిమి ఉత్తర కార్తె దాటింది. హస్తలో సగం జరిగింది. వాన ఒంగలేదు. పైరంతా కొనలు, కొనలు ఎండిపోయింది. భూమిలోకి చొచ్చుకొనిపోయి ఊడలు పిందెలయి ఎదగాల్సిన పరువంలో పుష్పవతులై మూలన ఒద్దికగా కూచోవాల్సిన తరుణంలో చుట్టూ మట్టి పొత్తిళ్ళు మాడిపోతాయి. వాటి బతుకు ఇరిగి పోయింది" "ఇది మనిషిని తడిపే వానేకాని, మట్టిని తడిపే వాన కాదు" అని సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డిగారు వాన గురించి లోతైన మాటలు చెప్పారు.
*పంటలు పండితే దళారీ గద్దలు / పండకుంటే శవాలపై గద్దలు వాలడానికి సిద్ధంగా / రైతుల ఇళ్ళపైనే గిరికీలు కొడుతుంటాయ నీ, రాయల కాలంలో / రత్నాలరాశులు పోశారో లేదో / మేము మాత్రం ప్రాణాల్ని / రాళ్ళ కుప్పలుగా పోసుకున్నాం అనీ*
*ఏడేళ్ళ కరువు ఋసకొట్టినప్పుడు / అన్నం మెతుకు అదృశ్యమైపోతే దేవదారాకు ఉడకబెట్టి ప్రాణాలకు ఊట్టికట్టుకున్నారట ఇప్పుడు వట్టిపోయిన అడవులు దిష్టిబొమ్మలై వెక్కిరిస్తుంటే మనసు కాలిన పల్లె వలసపోయింది*

అని డా. ఈశ్వరరెడ్డిగారు తన "కన్నీటిసీమ"లో ఆవేదనా పూరితమైన వాస్తవాంశాలను వెలిబుచ్చారు. రాయలసీమ రైతు వ్యవసాయం చేసుకోవాలంటే సకాలంలో వర్షాలు కురవాలి. భూమాత నీళ్ళందించాలి. అవి జరుగకపోతే సేద్యగాని గతి అధోగతే. రైతు అప్పుచేసి వాన పడుతుందనే నమ్మకంతో పంటవేస్తాడు. పంట బాగా పండితే తన కరువు తీరిపోవాలని కలలు గంటాడు. అకాశంలో కదులుతున్న మబ్బుల్ని చూసి వాన అదనుకు కురిస్తే బాగుండునని ఆశ పడతాడు. పరువు ప్రతిష్టలేని అంగడి వ్యక్తి దగ్గర అప్పు తీసుకుని 'వాన కురిస్తే' అతని అప్పు తీర్చేయాలనుకుంటాడు. వాన చినుకులు చూసి అతని హృదయం పులకించి పోతుంది. ఆతృతతో ఇంటికొచ్చి భార్యతో వానవస్తే ఇల్లు పడిపోకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెపుతాడు. అతని ఆలోచనలు, కలలు వాన గురించే. వాన గురించి ఆలోచిస్తూ నిద్రలో తన కష్టాలన్నీ తీరిపోయినట్టు కలగంటాడు. ఉన్నట్లుండి ఒక్క ఉరుము ఉరమడంతో అతని గుండె నిల్చిపోతుంది. ఆ రాత్రి వాన పడలేదు కాని ఇంట్లో వాళ్ళ కళ్ళలోంచి పడింది. వానతో చెరువులు నిండలేదు కాని భార్యాబిడ్డల గుండెలు చెరువులయ్యాయి అని సీమజీవిత వాస్తవిక పరిస్థితులను సహజంగా, ప్రతిభావంతంగా అచార్య కేతు విశ్వనాథ రెడ్డిగారు తన 'వానకురిస్తే' కథలో కళ్ళకు కట్టినట్లు చిత్రించారు. కల్వకుర్తి ప్రాంతానికి చెందిన రంగంపేట తిమ్మారెడ్డి కరువు కాలంలో ప్రజలకు ధనాన్ని, ధాన్యాన్ని ఇచ్చి వలస పోతున్న వారిని ఆదుకున్నాడు. అలాంటి మహానుభావుల గురించి జానపదులు రకరకాలుగా జానపద పాటలను పాడుకుంటారు. ఒకప్పుడు నిరంతరం గలగల పారే ఏరులు ఎండిపోయాయి. చెర్లోని బంకమన్ను నెర్రులు చీలింది. పాడుపడిన బావులు, పంటలు లేని పొలాలు, ఎర్రటి ఎండలు, అకుల్లేని చెట్లు, బక్కచిక్కిన రైతులు, చైతన్యం లేని యువత ఇలా కరువు ధాటికి సీమ తల్లడిల్లుతోంది. ఒకటి రెండు సమస్యలయితే తట్టుకోగల శక్తి ఉంటుంది. కాని నీటి సమస్య, కరువు సమస్య, విద్యుత్తు సమస్య, ఉద్యోగ సమస్య, ఆహార సమస్య, ఫ్యాషన్ సమస్య, భూస్వామ్య సమస్య, కూలీల సమస్య, దోపిడీ సమస్య, కులాధిపత్య సమస్య, ఆస్తివంటి సమస్యలనేకం. ఒకప్పుడు బాగా బతికిన రైతుకుటుంబాలు నేడు పేదరికంతో, ఆకలితో అలమటిస్తున్నారు. "బతికుంటే బలిశాకు తిని బతకొచ్చు" అని చెరువుల్లోని గొడిగడ్డలు తింటున్నారు. ఈత గడ్డలు, కలబంద మట్ట, నాగదేరు కాయలు, ఊడక్కాయలు, వెలక్కాయలు, నెల్లికాయలు వంటివి ఏవి దొరికితే అవి తిని బతుకు జీవుడా అని దుర్భరంగా జీవితాన్ని గడుపుతున్నారు.

వర్షాలు లేక రైతు చితికిపోతే ఆవేదనతో కడపజిల్లా ఎర్రగుంట్లకోట ప్రాంతంలో పాడే పాట -
*ఒరుపొచ్చెరన్నా ఒరుపొచ్చెరన్నా మాయదారి ఒరుపురన్నా*
*ఇట్టాంటి ఒరుపూ ఎన్నడూ చూడనైతిరన్నా/ ఒళ్ళు అదిరేటి*
*మెరుపులేగాని / వానచినుకు లేదన్నా ఒక్క వానచినుకన్నా*
*పడలేదన్నా / పటపటామని నాలుగు చినుకులు*
*పడిపడంగానే / ఎగిరి గంతులేశాను పిచ్చి గంతులే యేశాను*
*జోరుగా నా భూమి దుక్కిదున్ను కొంటిరన్నా*
*పైరు నాటి పెద్ద సంబరాలే చేసుకొంటిరన్నా*
*వానచినుకు లేదన్నా ఒక్క వానచినుకన్నా పడలేదన్నా*

"గతకాలము మేలు వచ్చు కాలము కంటెన్" అని నన్నయగారు చెప్పినట్టు వెనుకటి రోజులలో రైతు

ప్రాధాన్యం, వ్యవసాయ ప్రాధాన్యందృష్ట్యా ప్రజలందరూ కలిసి ఆడుతూపాడుతూ పనిచేస్తుంటే అలుపూ సొలుపూ లేదులే అంటూ- *నలుగురు కలిసి పొలుపులు పరచి చెయ్యాల తమ్ముడి / వ్యవసాయం, అది రైతులకెంతో నదుపాయం. / ఒక్కొక్క వ్యక్తీ సమస్త శక్తి ధారపోస్తూ పనిచేయాలి / మన ధాన్యరాశినే కురవాలి నేలా నీడగాలి వెలుతురు / ఒక్కొక్కరి కానరావు అది అందరి కొప్పై* అలరారు లాంటివి గ్రామీణులనే కాక నగరవాసులను కూడా మురిపించాయనడం వాస్తవం.

"దున్ని ఫలసాయం అనుభవించే రైతు ఒక్కడే భాగ్యశాలి" ఇతరులంతా అతనిని అనుసరించి జీవించారనే సూక్తి తమిళంలో వుంది. అలాగే తెలుగులో ఎన్నో సామెతలు వెలిశాయి. మచ్చుకు కొన్ని. ✧రైతే రాజు. ✧దున్నే వాడిదే భూమి. ✧క్షేమానికి, సేద్యానికి చెలిమి. ✧ చెరువుకు చేరువుగాను, చుట్టాలకు దూరంగాను ఉండాలి. ✧రైతులుంటే ఊరు, బిడ్డలుంటే ఇల్లు. ✧ రైతులేని సేద్యం విగ్రహం లేని నైవేద్యం. ✧బండ్లు ఓడలు, ఓడలు బండ్లు అవుతాయి. ✧ఎద్దుతో వ్యవసాయం ఆలుతో సంసారం. అందరికీ అన్నం పెట్టేవాడు రైతు. అలాంటి రైతు ఆకలి చావులతో అల్లాడిపోతున్నాడు. "పాము కరిచితే నయమన్నా రైతును భూమి కరిచితే బతకడన్నా" అనే నగ్న సత్యాన్ని ఒక కవితలో ముకురాల రామిరెడ్డిగారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈర్ష్యం, అసూయ, ద్వేషం, దర్పం, దర్జాతనం, అహంలాంటి దుర్గుణాలవల్ల నేడు ఎన్నోరైతు కుటుంబాలు కూలిపోతున్నాయి. రాయలసీమలో కయ్యా, కాలువ కలిగిన చిన్నపాటి సేద్యపు కుటుంబాలు ఎక్కువ. వారికున్న పొలాల్లో కొంత మడి, కొంత చేనువుంటాది. ఇంకొందరు బావుల కింద, చెరువుల కింద సేద్యం చేస్తూ వరి, రాగి, సజ్జ పంటలు వేసి సాలుగింజలుగా కంది, అనప, అలసంద, జొన్నలను వేస్తారు. మరికొందరు అదను చూచి కూరగాయలు, టమోటాలు, చిన్న ఎర్రగడ్డలు పండించేవారు. కృషి చేసే కొద్దీ కరువు దూరం అవుతుందని రైతుల నమ్మకం. ఒకప్పుడు సంపదతో తులతూగిన రైతు కటిక దరిద్రుడవుతాడు. కూటికి గతిలేని వ్యాపారి రైతును నమ్ముకుని జీవించేవాడు. అయితే వ్యాపారంలో లాభాలొచ్చి గొప్ప ధనవంతుడవుతాడు. దీన్నే రాత, తలరాత, నుదుటి రాత అనీ, "ఓడలు బండ్లు, బండ్లు ఓడలు కావడం" అని అంటారు.

రొమ్మును చీల్చి రాయలసీమ గుండెను వాస్తవంగా చూపే కథలెన్నో ఈనాడు వెలుగు చూస్తున్నాయి. రైతుల బతుకులను చిన్నాభిన్నం చేస్తున్న కల్తీ మందులు, కల్తీ విత్తనాలు, అప్పులు వంటి వాటిని అరికట్టాలి. రైతులకు సాగునీరులేక, తాగునీరు లేక విలవిలలాడుతున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకొకసారి వచ్చే కరువు కాటకాలతో ఆవుల్ని, ఎనుముల్ని మేపలేక సంతకు తోలేస్తున్నారు. వీళ్ళెవరో జీవనోపాధిని వెతుక్కుంటూ వలసలు వెళ్ళిపోతున్నారు - "అరచేతిలో పుండుకు అద్దమేల" అన్నట్లు ఈనాటి సామాజిక స్థితిగతులకు అద్దం పట్టే కథలెన్నింటినో మన కథకులు, నవలాకారులు రచిస్తున్నారు. రాయలసీమలో పేరుమోసిన కథాచక్రవర్తి మధురాంతకం రాజారాంగారు, ఆయన కథలు రాసే నాటికి రాయలసీమ ముఖచిత్రం ఆయన మాటల్లో -

వ్యవసాయం ప్రధానంగా అగ్రకులాల అధీనంలో ఉండేది. బావుల నుండి కపిలబానలతో నీళ్ళుతోడి వ్యవసాయం చేసేవాళ్ళు. రెండు మూడేళ్ళకొకసారి కరువు వస్తున్నప్పటికీ ప్రజలు నిశ్శబ్దంగా కరువును అనుభవించేవాళ్ళు. ఏ పల్లెకూ కరెంటు ఉండేది కాదు. పుంగుచేదు దీపాలు, కిరోసిన్ లాంతర్లు ఉండేవి.

గ్రామీణ ప్రాంతాల్లో కసి, కక్షలు ఎక్కువగా ఉండేవి. ఒక వర్గం మరో వర్గంపై పడి కసితీరా నరుక్కునేవాళ్ళు. పంటలను సర్వనాశనం చేసుకునేవాళ్ళు. అగ్రకులాలకు పేదకులాల ప్రజలు భయపడి అణిగిమణిగి ఉండేవాళ్ళు. ఇంట్లో జరగక పేదలు అప్పుకోసం ధనవంతుల దగ్గరికెళితే అప్పివ్వడానికి ఏముందిరా నీ దగ్గర అని గదమాయిస్తూ, నగనట్ర, భూమి, తోట కుదువపెట్టమని చెప్పి, తెల్ల కాగితాల మీద సంతకాలు లేదా వేలి ముద్రలు వేయించుకునేవారు. చెడు వ్యసనాల వల్ల తాను కట్టిన తాళిని కూడా తాకట్టు పెట్టే ప్రబుద్ధులుండేవారు. కొంతమంది తమకున్న గొర్రె, మేక, ఆవు, దూడ, చెట్టు చేమలను అవసరాలకు ధనవంతుల కమ్మి డబ్బు తీసుకుని మళ్ళీ వాటినే మేపుతూ జీతగాళ్ళు అయ్యేవాళ్ళు. దీనికంతటికీ కారణం పేదరికం, నిరక్షరాస్యత.

రాయలసీమలో రైతులు కరువు ధాటికి తట్టుకోలేక ఒక్క వాన కురిస్తే చాలు అని ఆకాశం వైపు ఎదురు చూస్తారు. వాన కురవకపోతే యముని కోసం కాచుకొని ఉంటారు. "వాన రాకడ, ప్రాణం పోకడ తెలియదు" కదా మరి. నిత్యం కరువు కాటకాలతో అల్లాడి పోతున్న రైతుల సమస్యలను ప్రపంచానికి తెలిపే బాధ్యత మన రాయలసీమ రచయితలు భుజాన వేసుకుని తన రచనల్లో పొందుపరచి "క్షామములెన్ని వచ్చిన రసజ్ఞత మాత్రము చావలేద"ని నిరూపిస్తున్నారు. నేడు ప్రపంచీకరణ ప్రభావంతో కష్టపడకుండానే అనతికాలంలో, అతి సులభంగా సంపన్నులైపోవాలనే సంకుచిత స్వభావాలు, మనుషుల మనస్తత్వాలు చూస్తున్నాం. అది తప్పు అని తెలిసినా ఎర్రచందనం, నక్షత్రపు తాబేళ్ళు, పూడు పాముల్ని విదేశాలకు ఎగుమతి చేయడం, దొంగ వ్యాపారం చేయడం, గంజాయివంటి మాదకద్రవ్యాల్ని సరఫరా చేయడం, ఫ్యాక్షనిజం వంటి చెడు మార్గాలలో కూరుకుపోతున్నారు. 'దొరికితే దొంగ, దొరక్కపోతే దొర' దర్జాగా బతికేయ వచ్చన్న నమ్మకం. ఎంతోమంది యువతను బలితీసుకుంటోంది ఈ వ్యవస్థ.

వెనుకటి రోజుల్లో:

✧నాగలితో భూమిని దున్నేవాళ్ళు. ఎద్దుల బండ్లు తోలేవాళ్ళు. నేడు ట్రాక్టర్లు వచ్చాయి.

✧ వెన్నెల వెలుగుల్లో గూడ వేసి మడి తడి ఆరనివ్వలేదు. కోడికూసినాక కపిలి తోలుకునేవాళ్ళు ఆడుతూ, పాడుతూ ఏతం తొక్కేవాళ్ళు. నేడు కరెంటు బోర్లు వచ్చాకగూడ, కపిలిబాన, ఏతాము, ఆయిల్ ఇంజన్లు మూలన పడ్డాయి. నీళ్ళు అడుగంటిపోయాయి.

✧పశువులు, గొర్రెలు, మేకల మందలతో ఎరువును తయారు చేసేవారు. నేడు రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడుతున్నారు. దీంతో ఎన్నో రకాల జలచరాల వినాశనానికి కారణమైంది. చాలా ప్రాంతాల్లో తాగునీళ్ళు కలుషితమైపోయాయి.

✧ కొత్తరకం విత్తనాల పేరుతో కొత్తరకం సేద్యం చేయడంవల్ల రైతులు నష్టపోతున్నారు.

✧ఎలాంటి పరిశోధనలు, అధ్యయనాలు లేకుండా తరతరాలుగా చేస్తున్న వ్యవసాయ విధానాన్ని వదలి కొత్తరకం సేద్యం చేయడం రైతులకు గిట్టుబాటు దొరక్క ఆత్మహత్యలకు గురవుతున్నారు.

✧ప్రభుత్వం అభివృద్ధి పేరుతో పంట భూములను లాక్కొని రైతులను రైతు కూలీలుగా మార్చుతోంది.

✧ నేడు వరిని పండించే భూములు ధనవంతుల రొయ్యల చెరువులుగా మారుతున్నాయి.


✧ మన గాలి మనం పీల్చాలి. మన నీళ్ళు మనం తాగాలి. మన కూడు మనం తినాలి. ప్రపంచీకరణవల్ల మన స్థానికతను పోగొట్టుకుని వలస పక్షులవుతున్నాం. ఇది దేశ భవిష్యత్తుకు మంచిది కాదు. దేశానికి వెన్నెముక యువత రైతాంగం వారికి సరైన మార్గం చూపాలి.

దేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలు వెలిశాయి. మంచి విత్తనాలు పనిముట్లు సబ్సిడీల్లో ప్రభుత్వం అందజేస్తూవుంది. భూముల్లో చెట్లు పెంచుకోవడానికి, గెనాలు వేసుకోవడానికి, నీటి గుంతలు, చెరువు పూడికలు తీసుకోవడానికి ఎన్నో పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టినా దళారుల చేతిలో రైతులు మగ్గిపోతున్నారు. వీటిని సరిదిద్దడానికి గ్రామీణ ప్రాంతాల్లోని యువత నడుం బిగించాలి.

"అడవిలో మేక ముట్టని చెట్టు లేనట్టు" రాయలసీమ కథా రచయితలు, నవలాకారులు వారు చూచిన యదార్థ ఘటనలను, తెలుసుకున్న వాస్తవాంశాలన్నింటిని వారికి తోచిన, వారికి నచ్చిన శైలిలో గ్రామీణ భాషా పద సంపదతో, మాండలిక పదాలతో, తమ తమ కథల్లో, నవలల్లో వాస్తవికతను పొందుపరచి రైతుల జీవన విధానాన్ని గుండె తరక్కుపోయే విధంగా పొందుపరుస్తున్నారు.

ఆచార్య ఎం. రామనాథంనాయుడు
మైసూరు. ఫోన్: 876 235 7996.


మిసిమి / RNI Regd.No.45042/90
Postal Regd.No.H/SD/191/2018-20
Date of Posting: On 29th & 30th
Date of Publication: 25.11.2020



దేనికోసం వేట? దయానా!

# మిసిమి

చింతనాత్మక సారస్వతం




మాసపత్రిక, డిసెంబర్, 2020 ₹ 30/-

ISSN 2454-4329

మల్లన 'రాజశేఖర చరిత్ర, ధూర్జటి కాళహస్తిమహాత్మ్యం' శ్రీకాళహస్తీశ్వర శతకం, తెనాలి రామకృష్ణుడు 'పాండురంగ మాహాత్మ్యం, పింగళి సూరన 'కళాపూర్ణోదయం' రామభూషణుని 'వసుచరిత్ర' చింతలపూడి ఎల్లన 'రాధా మాధవం' మొదలైన విజయనగర యుగంలో వెలువడిన ప్రబంధాల్లో ముఖ్యమైనవి. వీరేకాకుండా కొందరు కన్నడ కవులు కూడా విజయనగర ప్రాపకంలో వర్ధిల్లినవారని చరిత్రకారులు చెబుతున్నారు. అనంతర కాలంలో తుంగభద్రనదీ ప్రాంతంలోని గద్వాల అమరచింత, జటప్రోలు, వనపర్తి సంస్థానాధీశ్వరులు ఎందరో కవిపండితులను పోషించారు. తిరుపతి వేంకట కవులు, కొప్పరపు సోదరకవులు ఆయా సంస్థానాలను సందర్శించి సత్కారాలు పొందారు. గాడేపల్లి వీరరాఘవశాస్త్రి, బుక్కపట్నం రంగాచార్యులు, ఎలకూచి బాలసరస్వతి మొదలైన కవులు ఆయా సంస్థాన పాలకుల పోషణలో కావ్యరచన సాగించారు. ధర్మవరం రామకృష్ణమాచార్యులకు గద్వాల ప్రభువులే 'ఆంధ్రనాటక పితామహ' బిరుదు ప్రసాదించారు. ఈ సంస్థానాలు సంగీతాది కళలకూ ఎనలేని సేవ చేశాయి.

**ఆలయాలు ధార్మిక క్షేత్రాలు:** తుంగభద్ర తీరంలో ఎన్నో ప్రసిద్ధ ఆలయాలు వెలిశాయి. మహబూబ్‌నగర్ జిల్లా అలంపురం శక్తిపీఠం ఇక్కడ దేవి జోగులాంబ. ఈ క్షేత్రం పరశురామక్షేత్రంగానూ ప్రసిద్ధి. అలంపురంలో నవబ్రహ్మల ఆలయాలున్నాయి. బ్రహ్మ ఇక్కడ శివలింగాన్ని ప్రతిష్ఠించాడని అందువల్ల ఇక్కడ స్వామి బాలబ్రహ్మేశ్వరుడని స్కాందపురాణం పేర్కొన్నది. అలంపురానికి సమీపంలో కృష్ణాతుంగభద్రలు సంగమించే పావనతీర్థం సంగమేశ్వరం. సంగమేశ్వరాలయం బాదామి చాళుక్య వాస్తు రీతిలో నిర్మాణమైంది. హంపీలో కళావైభవం ఉట్టిపడే ఆలయాలు నిర్మాణమయ్యాయి. విరూపాక్షాలయం, విఠలాలయం, హజారరామాలయం ప్రసిద్ధమైనవి. విఠలాలయంలో సప్తస్వరస్తంభ మండపం ఉంది. ఇది కృష్ణదేవ రాయలనిర్మాణం. హజారరామాలయం కూడా రాయలు నిర్మించిందే. ఈ ఆలయంలో రామాయణ దృశ్యాల శిల్పాలున్నాయి. కర్నూలు జిల్లాలో మంత్రాలయం సద్గురు రాఘవేంద్రుల బృందావనక్షేత్రం. కర్నూలు జిల్లాలోనిదే ముక్తిక్షేత్రంగా ప్రసిద్ధమైన 'లింగమేశ్వరం'. ఇక్కడ స్వామి సంగమేశ్వరుడు. కర్ణాటకలోని శృంగేరి గొప్ప ఆధ్యాత్మికపీఠం. జగద్గురు శంకరులు స్థాపించిన ఈ పీఠానికి విద్యారణ్యస్వామితోపాటు అనేకమంది ఆధ్యాత్మ విదులు ఆధిపత్యం వహించారు.

**తుంగభద్ర ప్రాజెక్టు:** తుంగభద్రనదీ పరీవాహక ప్రాంతం ప్రజలు ఒకప్పుడు వర్షాభావంతో ఇబ్బందులు పడేవారు. ప్రఖ్యాత ఇంజనీరు, తెలుగువారికి నిత్యస్మరణీయుడు. సర్ ఆర్థర్ కాటన్ ఆలోచనల్లోంచి కె.సి. కెనాల్ అవతరించింది. కర్నూలుకు ఎగువన తుంగభద్ర ప్రవాహానికి అడ్డంగా కట్టిన సుంకేసుల ఆనకట్ట నుండి కర్నూలు, నందికొట్కూరు, నంద్యాల, ఆళ్లగడ్డ ప్రాంతాలవరకు నీరు ప్రవహించే కర్నూలు కడప కాలువ నిర్మాణం 1861లోనే ప్రారంభమైంది. ఆ తర్వాత కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టుగా కర్ణాటకలోని హోస్పేట సమీపంలో బహుళార్థ సాధక ఆనకట్ట నిర్మాణమైంది. దీని ప్రధాన వాస్తుశిల్పి తిరుమలై అయ్యంగార్. కర్ణాటకలోని బళ్లారి, రాయచూర్, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, కడప, అనంతపురంజిల్లాలలో తాగునీరందుతోంది. 170 అడుగుల పొడవుగల ఆనకట్టకు ఇరువైపులా కాలువలున్నాయి. ఈ కాలువల క్రింద సుమారు 1లక్ష 52 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇక్కడ నిర్మాణమైన జలవిద్యుత్ కేంద్రం కూడా లక్షకిలోవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తోంది.

ఈ ప్రాంతంలోని హోస్పేట, బళ్లారి పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా, గనుల తవ్వకాల్లో మంచి ఆర్థిక వనరులుగల ప్రదేశాలుగా గుర్తింపు పొందాయి. తుంగభద్రాతీరం సాంస్కృతికంగా ఆధ్యాత్మికంగా ఆర్థికంగా సంపన్నమైన ప్రాంతం.

డా. దామెర వేంకట సూర్యారావు
విశాఖపట్నం. ఫోన్: 988 518 8431.





# విశ్వనాథ - కువెంపు


విశ్వనాథ


కువెంపు

- ఎం. రామనాథంనాయుడు

ద్రావిడ భాషాకుటుంబంలో తెలుగు, కన్నడ సోదర భాషలు. ఈ రెండు భాషలు భౌగోళికంగా, భాషాపరంగా, ఐతిహాసికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా అత్యంత దగ్గరి సంబంధాన్ని పొంది ఉన్నాయి. అయితే అన్నిటికంటే మించి సాహిత్య సంబంధాన్ని పరిశీలిస్తే మరీ దగ్గర సంబంధాన్ని పొందివున్నాయి. కన్నడ, తెలుగు సాహిత్యాలలో ఆదికవులైన పంప - నన్నయ; పదకవితా పితామహులైన అన్నమయ్య - పురందరదాసు; ప్రజాకవులైన వేమన - సర్వజ్ఞులు, ఆధునికులైన విశ్వనాథ - కువెంపువంటివారు ఎందరో అత్యంత సన్నిహిత సాహిత్య సంబంధాన్ని పొందివున్నారు. అందుకే కాబోలు "తెలుగుతేట - కన్నడ కస్తూరి" అనేమాట పెద్దలనోట వెలువడింది.

కన్నడ సాహిత్యం పదవ శతాబ్దంలో ప్రారంభమయితే తెలుగు సాహిత్యం పదకొండవ శతాబ్దం నుండి ప్రారంభమైంది. ఈ రెండు భాషాసాహిత్యాలు పరస్పర ప్రభావానికి లోను కావడానికి, వికాసపథంలో పయనించడానికి అనేక విధమైన సామ్యతలు ఏర్పడడానికి సామాజిక, సాంస్కృతిక సంబంధాలు కారణమయ్యాయి. ఇవి ప్రత్యక్షంగా జనజీవనానికి సంబంధించిన విషయాలయ్యాయి.

సామాన్యంగా కవులలో వర్ణన కవులు, దర్శన కవులు అని రెండు రకాలవారు ఉంటారు. అందరూ చూచిన విషయాన్నే సరసంగా, మనోహరంగా వర్ణించి మనసును రంజింపజేసేవారు వర్ణన కవులు. సామాన్యంగా కళ్ళకు కన్పించని విషయాలను సహా అర్థం చేసుకునే విధంగా రాసేవారు దర్శన కవులు. విశ్వనాథ - కువెంపు దర్శనకవులు. విశ్వనాథ సత్యనారాయణ శోభనాద్రి, పార్వతి అనే పుణ్యదంపతులకు 1895వ సంవత్సరం సెప్టెంబరు పదవ తేదీన మన్మథనామ సంవత్సర భాద్రపద బహుళ షష్ఠినాడు కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, నందమూరులో జన్మించారు. ఆయనది తెలుగు వైదిక బ్రాహ్మణ కుటుంబం.

విశ్వనాథగారు వివిధ కళాశాలల్లో అధ్యాపక పదవులు పొందారు. 1928లో బందరు నేషనల్ కాలేజీలోనూ, 1932లో గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కాలేజీలోను కొంతకాలం పని చేశారు. తర్వాత 5, 6 సంవత్సరాలపాటు స్థిరమైన ఉద్యోగం లేక రచనలు, ప్రసంగాదుల ద్వారా జీవించారు. ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొన్నా కవిగా ఆనాడు ప్రసిద్ధి పొందాడు.

1957లో విశ్వనాథ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షులుగాను, 1958లో శాసన మండలికి నామినేటెడ్ సభ్యుడిగాను విధులు నిర్వర్తించారు.

పుట్టప్పగారు వెంకటప్ప, వెంకటమ్మ అనే పుణ్యదంపతులకు 1904వ సంవత్సరం డిసెంబరు 29వ తేదీన కర్ణాటకలోని శివమొగ్గ తాలూకా 'కుప్పళ్ళి' గ్రామంలో జన్మించారు. ఈయనకు పుట్టిన ఊరు, తండ్రిపేరు కలిపి "కుప్పళ్ళి వెంకటప్ప పుట్టప్ప" అనే పేరు నిలిచింది. దాన్ని కుదించి 'కువెంపు' అనే పేరు స్థిరపడింది. అదే అతని కలంపేరు కూడా. వీరిది సాధారణ రైతు కుటుంబం. కన్నడదేశంలోని ఒక్కలిగ (గౌడ) కులానికి చెందినవారు వీరు.

కువెంపు మైసూరు నగరంలోని మహారాజ కాలేజీలో 1929వ సంవత్సరం కన్నడ భాషను ప్రధాన విషయంగా చదువుకుని పట్టాపొందారు. 1956వ సంవత్సరం మైసూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి పదవిని

చేపట్టారు. ఈయన సాహిత్య, సాంఘిక, తాత్విక, ఆధ్యాత్మిక భావనలు కలిగిన గొప్ప వ్యక్తి.

ఆధునికయుగంలో తెలుగు, కన్నడ భాషలలో మహాకవులుగా, నవలారచయితలుగా, తత్త్వ మీమాంసకులుగా, విచారవాదులుగా విశ్వనాథ - కువెంపులను మనం చూడవచ్చు. వీరు వారి-వారి భాషల్లో రామాయణ కల్పవృక్షం, రామాయణ దర్శనం అనే మహాకావ్యాలను రచించారు. విశ్వనాథ తన రామాయణాన్ని ఆరు కాండాలుగా విభజించుకుని రాయగా, కువెంపు తన రామాయణాన్ని నాలుగు సంపుటాలుగా చేసుకుని రచించాడు. రామాయణ మహాకావ్యాన్ని పూర్తి చేయడానికి విశ్వనాథవారు 30 సంవత్సరాలు శ్రమించాడు. కువెంపు పది సంవత్సరాలు కష్టపడ్డాడు. కువెంపు రామాయణంకంటె విశ్వనాథవారి రామాయణం మూడింతలు పెద్దది. రామాయణ కల్పవృక్షం, రామాయణ దర్శనం జ్ఞానపీఠ అవార్డులకు అర్హత సాధించాయి. తెలుగులో మొట్టమొదటి జ్ఞానపీఠ ప్రశస్తి విశ్వనాథ సత్యనారాయణను వరిస్తే, కన్నడంలో మొట్టమొదటి జ్ఞానపీఠ ప్రశస్తి కువెంపుని వరించింది.

విశ్వనాథ 1916వ సంవత్సరం విశ్వేశ్వర శతకంతో తన రచనా ప్రస్థానాన్ని ప్రారంభించి ఎన్నో కావ్యాలు, కవితలు, నవలలు, నాటకాలు, విమర్శనా గ్రంథాలు, వ్యాసాలు, కథలు, చరిత్రలువంటి వెన్నింటినో రచించి 20వ శతాబ్దం ఆంధ్రసాహిత్యానికి, ప్రత్యేకించి సంప్రదాయ సాహిత్యానికి పెద్ద దిక్కు అయ్యాడు. అలాగే "కవిసామ్రాట్" బిరుదాంకితుడయ్యాడు.

విశ్వనాథ వాక్కులో, వాక్యంలో, శబ్దంలో, భాషణంలో, భూషణంలో, భావంలో, భావనలో, దర్శనంలో, విమర్శలో ఒక వైవిధ్యం కనిపిస్తుంది. మహాకవిగా మనుగడ సాగించడానికి ఉండవలసిన వ్యక్తిత్వం ఆయన దగ్గర ఉంది. కువెంపు ఆంగ్ల కవితతో తన రచనాప్రస్థానాన్ని ప్రారంభించి, తర్వాత ఎన్నో నాటకాలు, నవలలు, పద్యసంకలనాలు, స్వీయ చరిత్రలు, కథాసంకలనాలు, సాహితీ విమర్శలు, జీవిత చరిత్రలు, పిల్లల కథలవంటివెన్నింటినో రచించి, 1949వ సంవత్సరం ఆధునిక మహాకావ్యంగా చెప్పబడే 'శ్రీరామాయణ దర్శనం' రాశారు. ఇది ఆధునిక కన్నడ సాహిత్యంలో మేరుకృతిగా నిల్చింది. 20వ శతాబ్దంలో కన్నడ సాహిత్యానికి అత్యంత గొప్ప కవిగా ప్రసిద్ధి పొందాడు. విశ్వమానవతావాదానికి ఆయన చేసిన సేవ అమోఘమైంది. కన్నడ రాష్ట్రగీతమైన "జయభారత జననియ తనుజాతే" రచించి రాష్ట్రకవిగా గౌరవింపబడిన కన్నడ కవులలో రెండవవాడయ్యాడు. భారత ప్రభుత్వంచేత 'పద్మభూషణ్' పురస్కారాన్ని, కర్ణాటక ప్రభుత్వంవారిచే 'కర్ణాటక రత్న' పురస్కారాన్ని పొందాడు.

"ఓ నన్నచేతన, ఆగు నీ అనికేతన" అనేది సార్వత్రిక మానవత్వంపై కువెంపువారి ప్రసిద్ధమైన వాక్యం. ఆయన "సర్వరిగూ సమపాలు, సర్వరిగూ సమబాలు" అని నినదించాడు. తన సాహిత్య ఉద్యమం నవోదయమైనది. గాంధీజీ, రామకృష్ణ పరమహంసల ప్రభావంతో కన్నడ సాహిత్యంలో సంకలనం సృష్టించాడు. విశ్వనాథ, కువెంపు తెలుగు, కన్నడ భాషా సాహిత్యాలలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాయకత్వం వహించారు. విశ్వనాథ సంప్రదాయవాది. పండితకవి. కువెంపు సంస్కరణవాది. దార్శనిక కవి. విశ్వనాథకు వేదశాస్త్ర పురాణాలలో గాఢవాద ప్రవేశం ఉంది. అలాగే ప్రాచీన కవుల్లో నవ్యతను పొందినవారు ఆయన. కువెంపుకు ఆంగ్లానువాదంలో ఎక్కువ ప్రావీణ్యం ఉంది. ఆయన నవ్య కవుల్లో ప్రాచీనతను పొందినవాడు.

తెలుగులో రచింపబడిన పద్యకావ్యం రామాయణ కల్పవృక్షం, తెలుగు భాషలో వివిధ రామాయణాలు కావ్యాలుగా, వచనరూపాలుగా, సినిమాలుగా, గేయాలుగా, జానపద గీతాలుగా చెప్పబడ్డాయి. ప్రతి రచనకూ ఒక విశిష్టత ఉంది. రామాయణ కల్పవృక్షం విశ్వనాథవారి సాహితీప్రతిభకు, తాత్త్వికభావాలకు, ఆధ్యాత్మిక ధోరణికి, తెలుగు సాహిత్యంలో పద్యకావ్యాల విశిష్టతకు నిదర్శనంగా ప్రసిద్ధి పొందింది. వాల్మీకి రామాయణానికి వ్యాఖ్యానప్రాయమైన కావ్యంగా కల్పవృక్షం రూపొందించబడింది. కువెంపు విరచిత "శ్రీరామాయణ దర్శనం" మహాకావ్యమైన వాల్మీకి రామాయణాన్ని ఆధరిసి రచింపబడిన ఆధునిక కన్నడ సాహిత్యపు మేరుకృతి. కువెంపు వాల్మీకి రామాయణంలోని పాత్రలకంటే విభిన్న దృష్టికోణంలో చిత్రించాడు. రామాయణ దర్శనం కన్నడ సాహిత్యంలో సంపూర్ణ రామాయణం. ఇది కువెంపు దృష్టికోణమైన సర్వోదయాన్ని నొక్కి చెప్తుంది. భారతీయ సాహిత్యంలో 'రామాయణం' కావ్యం, నాటకం, ఇతిహాస రూపాల్లోనూ, గద్య పద్య చంపూకీర్తనల్లోనూ; కల్పవృక్ష, విషవృక్ష, దర్శనాదుల్లోనూ వందలకొద్దీ వెలుగులోకి వచ్చింది. రామాయణం ఒక కథ. ఒక కావ్యం. ఒక ప్రబంధం కాదు. అది భారతీయుల సాంస్కృతిక ఇతిహాసం. విశ్వనాథ, కువెంపు విరచిత రామాయణ కథలు ఒక పవిత్రమైన సాధనంవంటివి. ఈ ఆధునిక మహాకవుల ఆలోచనలు, సామాజిక దృష్టికోణం, సమకాలీన సమస్యలు, మానవ సంబంధాలు మొదలైన అనేక విషయాలు వీరి కావ్యాలలో ఎక్కువగా కన్పిస్తాయి. వీరి శైలి నారికేళపాకంవంటిది.

భారతీయ సాహిత్యంలో రామాయణం వివిధరకాల కావ్యాలుగా వెలువడింది. ఈ కావ్యాల ద్వారా మానవుల మనస్సులలో కావ్యప్రపంచాన్ని సృష్టించాలన్నది కవులందరి ఆశయం. "అపారే కావ్య సంసారే కవిరేవ ప్రజాపతిః" అనే మాటవుంది. అపారమైన కావ్యమనే సంసారంలో కవి సృష్టికర్త. విశ్వాన్నే రూపాంతరం చేసే శక్తి మహాకవులకు వుంటుంది. మానవజాతిని జాగృతి పరచిన ఆధునిక మహాకవులలో ముఖ్యులు తెలుగు సాహిత్యంలో విశ్వనాథ, కన్నడ సాహిత్యంలో కువెంపు. వీరిద్దరిలోనూ స్వాభిమానం, మానవీయతవంటి విశిష్ట గుణాలు ఎన్నో కన్పిస్తాయి. వీరి భాష, ప్రాంతం వేరే అయినా భావం, ఆశయం ఒకటే. అదే విశ్వమానవ శ్రేయస్సు. విశ్వనాథ తండ్రి ఆనతి, జీవుని వేదన రెండూ ఏకమై ప్రేరేపించగా "రామాయణ కల్పవృక్షం" రచించానన్నాడు. రామాయణ సాహిత్యం అనేకం వెలువడింది కదా మళ్ళీ మీరు రామాయణాన్నే ఎందుకు రచిస్తున్నారని కొందరు అడిగారు. అందుకు ఆయన ఇలా బదులిచ్చారు.

*మఱల నిదేల రామాయణం బన్నచో*
*నీ ప్రపంచకమెల్ల నెల్లవేళల*
*దినుచున్న యన్నమే దినుచున్న దిన్నాళ్ళు*
*తన రుచి బ్రతుకులు తనవిగాన*
*చేసిన సంసారమే సేయుచున్నది*
*తనదైన యనుభూతి తనదిగాన*
*తలచిన రామునే తలచెద నేనును*
*నా భక్తి రచనలు నావిగాన*

అని కావ్యరచనా హేతువులను వివరించాడు.

విశ్వనాథవారు తన రామాయణాన్ని బాల, అయోధ్య, అరణ్య, సుందర, యుద్ధకాండలుగా విభజించుకుని రచించి మళ్ళీ ప్రతి కాండాన్ని అనేక ఖండాలుగా చేసుకుని రచించాడు.

విశ్వనాథ సామెతలను సరళభాషలో ఆటవెలది పద్యంలో పొందుపరచారు.

*అయిన వారికేమొ ఆకులయందును*
*కాని వారికేమొ కంచములను*
*ఇంటిలోన దినుచు నింటివాసంబుల*
*లెక్క పెట్టునట్టి లెక్కగాక*

ఈ సామెతలు జనపదాలలో బహుళ ప్రచారంలో వున్నాయి. విశ్వనాథవారి వ్యక్తిత్వం ప్రాచీన విధానాలకు, ఆచారాలకు కట్టుబడి ఉండేవి. ఆయనకు భారతీయత మీద, తెలుగుదనం మీద అభిమానం ఎక్కువ. తన ఇష్టాయిష్టాలను నిక్కచ్చిగా ఇతరులకు తెలిపేవారు.

విశ్వనాథ ఆంధ్రపౌరుషం, ఆంధ్ర ప్రశస్తివంటి కావ్యాలు రచించి ఆంధ్రత్వానికి, వీరరస ప్రధానానికి ఆద్యతనిచ్చాడు. శబ్దార్థాన్ని సమపాళ్ళలో మేళవించి, ప్రౌఢోక్తితో వ్యంగ్య సుందరంగా కవితాశైలిని నడిపించే రసయోగి, శబ్దబ్రహ్మ విశ్వనాథవారు ఆంగ్ల గ్రంథాలను ఎక్కువగా చదివి, ఆంధ్ర, సంస్కృత గ్రంథాలను రచించాడు. ఈయన రచనలకుగాను కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు కళాప్రపూర్ణ, పద్మభూషణ, కవిసామ్రాట్, జ్ఞానపీఠవంటి పురస్కారాలతో ఆయన కీర్తి, గౌరవం ఎంతగానో ఎదిగింది. ఇంగ్లండులో ఇంగ్లీషు ఉన్నట్లే, ఫ్రాన్సులో ఫ్రెంచి ఉన్నట్లే కన్నడ దేశంలో కన్నడ

భాష ఉండి తీరాలి అని "కన్నడభాషే సత్యం, కన్నడభాషే నిత్యం" అని కువెంపు నినదించారు. అందుకే ఆయన కర్ణాటక రాష్ట్రానికి "రాష్ట్రకవి" అయ్యాడు.

కన్నడ కెంపు - కువెంపు. జనహృదయ అక్షర విజేత. కవిరాజు. రైతుబిడ్డ. "బారిసు కన్నడ డిండిమవ - ఓ కర్ణాటక హృదయశివ" అని మేల్కొలిపిన కన్నడడిండిమ. రస ఋషి. "ఎల్లాదరూ ఇరు, ఎందాదరూ ఇరు, ఎందెందిగూ నీ కన్నడనాగిరు" (ఎక్కడైనా ఉండు, ఎలాగైనా ఉండు, ఎప్పటికీ నీవు కన్నడిగుడుగా ఉండు) అని కన్నడ ప్రజలకు పిలుపునిచ్చాడు కువెంపు. "ఏ దేశమేగినా, ఎందుకాలిడినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని" అని రాయప్రోలు సుబ్బారావుగారు అన్నట్లుగానే కువెంపుగారు కూడా చెప్పి రాష్ట్ర ప్రేమికుడయ్యాడు. అలాగే ఆయన మానవుడా! నీవు ఎక్కడా నిలబడవద్దు. ప్రవాహంలా ప్రవహించుతూ ఉండు, నాలుగు గోడల్లాంటి ఇంటిని నిర్మించుకోవద్దు. విశాల ప్రపంచంలో జీవించు అని తన విశ్వ ఆలోచనను తెలపడం ఎంతో గొప్ప విషయం. కువెంపు గాంధీ ప్రభావంతో సర్వోదయాన్ని, రామకృష్ణ పరమహంస, వివేకానందుల ప్రభావంతో సమన్వయాన్ని, అరవిందస్వాములవారి ప్రభావంతో పూర్ణదృష్టిని సంపాదించుకున్నాడు. ఆయన కన్నడ సాహిత్యంలో ఆధునిక విధానానికి సృష్టికర్త అయ్యాడు. స్వాభిమాన సంస్కృతికి ప్రతీక అయ్యాడు. అలాగే ఆత్మసాక్షికి, సృజనశీలతకు ఆయన సంకేతం. ప్రతిభటనల్లో దిట్ట. సాంప్రదాయకమైన మౌఢ్య రూపాలను విరోధించిన మహోన్నత వ్యక్తి సామరస్యం, వైచారికత, కళాత్మకత ఆయనలోని మంచిగుణాలు. అతను నాస్తికుడు కాదు ఆస్తికుడు. సార్వజనీన ప్రయోజనానికి మాత్రమే సాహిత్యరచనకు పూనుకున్న ఆధునిక మహాకవి. విశ్వమానవతా వాదానికి కువెంపు చేసిన సాహిత్య సేవ అమోఘం, అనన్యం. ఆయన పంచమంత్రం ఎంతో విలువైనది.

1. మనుష్యమతం: ఈ మతం ఆ మతం అన్న తేడా ఉండకూడదు. మనుష్య మతమంతా ఒక్కటే. మనుషులందరూ విశ్వమానవులు. ఆయన "ఎనే అగు మొదలు మానవనాగు" అని మానవతావాదాన్ని గుర్తు చేశాడు. 2. విశ్వపథం: ఈ పథం ఆ పథమన్న తేడా లేకుండా విశ్వపథం కావాలన్నాడు. 3. సర్వోదయం: సమస్త జనులు బాగుండాలన్నదే ఆయన ఉద్దేశం. 4. సమన్వయం: మానవులు ఈ జాతి ఆ జాతి అని పోట్లాడుకోకుండా పరస్పరం కలిసిమెలిసి ఉన్నప్పుడే సమన్వయం కుదురుతుందని తెల్పి చెప్పారు. 5. పూర్ణదృష్టి: ప్రతి ఒక్క విషయాన్ని భగవత్ దృష్టితో చూడాలి. 'మానవ సేవయే మాధవసేవ' అని పెద్దలు అన్నారు. అలా నడచుకోవాలన్నదే కువెంపు ఆశయం.

కువెంపు చూపిన పంచమంత్రాలు మానవ కులానికి మంచి దారి చూపుతాయి. ఇవి అతని రచనల్లో అడుగడుగునా కన్పిస్తాయి. భూమిపై పుట్టే ప్రతి బిడ్డా విశ్వమానవుడే. ఆ తర్వాతనే ఆ బిడ్డని జాతి, మతం అనే కట్టుబాట్లతో కట్టి పడేస్తాం. అలా జరుగకూడదు. ఏ వ్యక్తీ అయినా జాతివల్ల ముఖ్యమైనవాడుగా గుర్తింపబడకూడదు. నైతిక వ్యక్తిత్వంతో మాత్రమే మంచివాడుగా గుర్తింపబడాలనే పరికల్పన కలిగిన వ్యక్తి కువెంపు. ఇతను జాతిమతాలకు అతీతం. కాబట్టి అతను విశ్వమానవుడయ్యాడు.

**అలాగే కువెంపు సప్తసూత్రాలు:**

1. ప్రతి మనిషి విశ్వమానవుడుగా ఉండాలి. 2. వర్ణాశ్రమాలను సంపూర్ణంగా రద్దు చేయాలి. 3. జాతిపద్ధతిని నిర్మూలించాలి. 4. మతమనే భావాన్ని తొలగించి, అధ్యాత్మమనే భావాన్ని వైజ్ఞానిక తత్త్వంగా తీర్చిదిద్దాలి. 5. ఏ ఒక్క గ్రంథమూ పరమపూజ్య గ్రంథం కాకూడదు. 6. మతమనేది గుంపుకట్టే విషయం కాకూడదు. 7. మతమనేది 'మానవమతం' అవ్వాలి.

అలాగే "సిలుకదిరి మతవెంబ మోహదజ్ఞానక్కె" అంటూ "సేరిరై మనుజ మతకె, విశ్వపథకె" అని అన్నాడు. మతమనే మోహంలో పడకండి. మానవ మతంలోకి, విశ్వపథంలోకి చేరండని మానవజాతికి పిలుపునిచ్చాడు కువెంపు.

ఆచార్య ఎమ్. రామనాథం నాయుడు
మైసూర్, ఫోన్: 8762357896





# పల్లెవాసుల జీవనశైలి

– కొసరాజు వెంకటేశ్వరరావు

(క్రిందటి శతాబ్దానికి ఇప్పటి శతాబ్దానికి గ్రామీణ వాసుల జీవన శైలిలో వచ్చిన మార్పులను గురించి తెలియజేయాలనేదే ఈ వ్యాసకర్త ముఖ్యోద్దేశం)

1948వ సంవత్సరం చివర్లో ఆనాటి నిజామాబాద్‌కు మొదటి జిల్లా కలెక్టరుగా వచ్చిన మాధవరావు గారి పేరుతో స్థాపించబడిన కుగ్రామమైన మాధవనగరం గ్రామస్థుల జీవనశైలిలో ఈ 70 సం.ల కాలంలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. నిజాం సాగర్ అయకట్టు క్రింద ఉన్న సారవంతమైన భూముల ధరలు చౌకగా ఉన్న విషయం, నీటి వనరులు సమృద్ధిగా ఉన్న సంగతి తెలుసుకుని కోస్తా జిల్లాల నుండి అనేక వందల రైతు కుటుంబాలు (కమ్మ, రెడ్డి, రాజులు, కాపు మరియు ఇతర సామాజిక వర్గాలవారు) అప్పటి నైజాం రాష్ట్రానికి వలస వచ్చి, భూములు కొని వ్యవసాయదారులుగా స్థిరపడిన విషయం మనందరికీ తెలిసిన సంగతే. ఆ విధంగా నిజామాబాద్ జిల్లాకు వలస వచ్చిన రైతులు వేరువేరు గ్రామాలలో భూములు కొని కొందరు అప్పటికే స్థానికంగా ఉన్న గ్రామాలలో స్థిరపడగా మరికొందరు కొత్త గ్రామాలను ఏర్పాటు చేసుకున్నారు. ఉదాహరణకు మాధవనగరం, సింగంపల్లి, ఆంధ్రానగరం, శ్రీనగర్, కోటయ్య క్యాంపు, ప్రకాశరావు క్యాంపు, శాంతినగర్, కొత్తపల్లి మొదలైనవి. ఇంకా కొందరు తమ పొలాలలోనే పూరిళ్లను నిర్మించుకొని స్థిరపడ్డారు. ఆ విధంగా అనేక కొత్త క్యాంపులు వెలిశాయి. తమతమ పొలాలలోనే కట్టుకున్న ఇళ్లల్లో నివసించేవారి జీవన విధానం, సరైన రవాణా సౌకర్యం, విద్యుత్ సౌకర్యం లేకపోవటంతో చాలా దుర్భరంగా ఉండేది.

ఈ వ్యాసానికి కావలసిన సమాచారాన్ని నిజామాబాద్ పట్టణం ప్రక్కనే ఉన్న 1948 సంవత్సరం చివరిలో ప్రారంభించబడిన మాధవనగరం గ్రామాన్నే ప్రాతిపదికగా తీసుకున్నాను. ఈ కుగ్రామం నిజామాబాద్ - హైదరాబాద్ హైవే ప్రక్కనే నిజామాబాద్‌కు తూర్పున 2 మైళ్ల దూరంలో స్థాపించబడింది. ఈ గ్రామం ప్రారంభంలో కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన రైతులు రోడ్డుకు ఇరువైపులా ఉన్న నల్లరేగడి భూముల్ని చౌకగా కొని వ్యవసాయం ప్రారంభించారు. వీరు రోడ్డుకు ఎడమవైపున ఉన్న వైశ్యుల, కాపుల, ముస్లింలకు చెందిన భూముల్ని కొని, వారివారి స్థలాలలోనే పూరిపాకలు వేసుకుని తమ జీవితాల్ని ప్రారంభించారు. ఇంటికి కావలసిన కలప (దూలాలు, నిట్టాళ్ళు, గుంజలు, వాసాలు) అటవీశాఖ వారు కొంత ఉచితంగానే ఇచ్చినా అవి సరిపోకపోవటంతో ఇంకా కొంత మద్ది టేకు, విప్ప, వేప, తుమ్మ దుంగలు కొని పులాంగ్ (నిజామాబాద్)లో ఉన్న కట్టెల మిల్లులో వాటిని కోయించి, ఇంటి దర్వాజాలకు, దూలాలకు, నిట్టాళ్లకు, గుంజలకు ఉపయోగించేవారు. మదనపల్లి, మెంథ్రాస్‌పల్లి గ్రామాల చుట్టుప్రక్కల ఉన్న అడవుల్లో ఉన్న టేకు, విప్ప చెట్లను బంజారాలు రాత్రి రాత్రే నరికి పై పొరల్ని చిత్రికపట్టి, మరునాటి రాత్రి తమ ఎడ్లబండ్లలో నింపి వాటిని ప్రక్క గ్రామాలైన ధర్మారం, మాధవనగరంలో ఉన్న రైతులకు అమ్మి, వారిచ్చిన డబ్బుతో వారి ఇంటికి కావలసిన సరుకులు కొనుక్కొని వెళ్లేవారు. ఎంత సైజు కలప కావాలో రైతు ముందుగా తెలియజేస్తే, బంజారాలు వారంలోపే రైతు ఇంటికి తెచ్చి ఆ కలపను ఇచ్చి వెళ్లేవారు. రైతు ఆ విధంగా వచ్చిన కలపను గడ్డివాములో లేక పశువుల పాక వద్ద ఉన్న పెంటపోగు (కసువు

RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 17 Issue No. 3(1) Monthly March 2020 ISSN No. : 2456-4702 Rs. : 15/-

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category



## నాయని కృష్ణకుమారి

మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు



# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 17 - Issue. 3 - March (1) 2020 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**

**EDITORIAL BOARD**

*Chief Editor*
**PITTA SANTHI**
*M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,*
**C/o. Dr. Busi Venkataswamy**
Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.


**ADVISORY COMMITTEE**

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
   Dept. of Telugu,
   Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
   Dept. of Telugu,
   Sri Padmavathi Mahila University,
   Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
   Dept. of Telugu, Faculty of Arts,
   Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San).,
   M.A (Ling)., PhD.
   HOD & Research Guide, Dept. of Telugu
   PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil
   (Computational Linguistics) (Ph.D)
   Research Scientist, Centre for Applied Linguistics
   and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
   HOD, Dept. of Telugu,
   Govt. Degree College, Puttur, Chittor Dist.

**ASSOCIATE EDITORS**

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor,
   Dept. of Telugu & Comparative Literature,
   Sri Krishna Deva Raya University,
   Ananthapuram, Andhra Pradesh.
2. **Dr.V.SANKARA RAO,** M.A.,M.A.,M.Phil,PhD.
   Associate Professor, Dept. of Telugu,
   Madras University,
   CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
   Asst. Professor, Dept.of Hindi,
   Moulana Azad National Urdu University,
   HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
   Board of Studies Chairman,
   Telangana University, Dichpally,
   Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
   Dept. of Telugu & O.L.,
   Acharya Nagarjuna University,
   Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
   Associate Professor, Dept. of Telugu,
   Kakatiya University, Warangal District.
   Telangana.

భావవీణ BHAVA VEENA
Journal of Arts, Literary, Culture & Language Study
కళలు, సాహిత్య, సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక
March (1) 2020
ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253
UGC Care List Group - 1
Journal Sl. No 34 under Arts and Humanities Category




Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet, GUNTUR - 522 002, Andhra Pradesh. Cell : 7386529274, 7989781963. E-mail : parisodhanatelugu@gmail.com.
Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య, సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 17 Issue No. 3(1) Monthly March 2020 ISSN No. : 2456-4702 Rs. : 15/-



# నాయని కృష్ణకుమారి

కోణాన్ని ఆవిష్కరించారు. సుదర్శనం జీవితానుభవంలో భాగంగా వచ్చే కష్టాలకు కృంగిపోకుండా వాటిని ఎదురించడానికి అవసరమైన హాస్యదృష్టిని కల్గిఉండటం, పాత్ర తత్త్వంగా గిరీశం పాత్రని విశ్లేషించారు. సుదర్శనం. అలాగే షేక్స్పియర్ ఫాల్స్టాఫ్ పాత్రతో, గిరీశం పాత్రని పోల్చి ఉదాహరణలతో వివరించి "తులనాత్మక - అధ్యయనం"ని వివరించారు. కావ్య విమర్శకి స్పష్టమైన దిశా నిర్దేశం ఉన్నప్పటికీ, నవలా విమర్శకి శాస్త్రీయమైన దిశానిర్దేశం చేసినవారు సుదర్శనం.

ఈయన విశ్వనాథ వారి నవలలను అన్వయ వ్యతిరేఖ ముఖాలతో విమర్శ చేసినా. ఈ అన్వేషణలో భాగంగా వారి 'సహృదయత' వల్ల విశ్వనాథ వారికి సన్నిహితులుగా మారారు. విమర్శకుడికి 'సహృదయత' లక్షణంగా ఉండాలని నిరూపిస్తూ సుదర్శనం రాసిన 'నిశాంతం' కవితా సంపుటని విశ్వనాథ వారికి అంకితం చేశారు. తర్వాత విశ్వనాథ వారి జీవన, తాత్విక సాహిత్య అవగాహనలని విషించడంలో చక్కని పాండిత్యాన్ని ప్రదర్శించారు. అంతేకాకుండా విశ్వనాథ వారు "హైంధవ సాంప్రదాయ నిబద్ధమైన పరిధిని దాటకూడద'ని నిర్ణయించుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ "విశ్వనాథ వారి దృఢ సంకల్పమే ఆయన బలానికి, బలహీనతకి కారణం" అంటూ సత్య ప్రకటనం చేశారు.

ఆధునిక తెలుగు సాహిత్యంలో ఒక పాత్రని తాత్విక కోణంలో సమగ్రంగా విశ్లేషించడంలో విశేష కృషి చేశారు సుదర్శనం. తిలక్ సృష్టించిన అసమర్థుని జీవితయాత్ర లోని సీతారామరావు పాత్రని హేయవాద దృష్టితో రావి శాస్త్రి గారి సుబ్బయ్య పాత్రని ఆత్మన్యూనత సిద్ధాంతం లోంచి, బుచ్చిబాబు దయానిధి పాత్రని, ఈడపస్ కాంప్లెక్స్ కోణం నుండి అవగతంల చేసుకునే ప్రయత్నం చేశారు. సుదర్శనం ఈ విధంగా రచయితలు సృష్టించిన పాత్రలకి మరల ప్రాణం పోసిన సద్విమర్శకుడు సుదర్శనం కానీ నోరినరసింహశాస్త్రి రాసిన "ధూర్జటి" చారిత్రక నవల మీద రాసిన వ్యాసం అంత సమగ్రంగా లేదనే చెప్పాలి.

ఆధునిక విమర్శకులలో ఉత్తమ విమర్శకుడిగా పేరొందిన సుదర్శనం మీద కూడా విమర్శలు వచ్చాయి. "పండ్లున్న చెట్టకే రాళ్ళ దెబ్బలని" ఎదుగుతున్న వారిని నిందించడం సహజమే కదా! రాచమల్లు రామచంద్రారెడ్డి సుదర్శనానిది, "మేరమీరిన మేధ" అని విమర్శించారు. కాని వారు ఒకానొక అయిష్టత లోంచి అలా నిందించారని తెలుస్తుంది. తర్వాత సుదర్శనం చలం రచనలని విశ్లేషిస్తూ "చలం సహజం మీద చేసిన విమర్శ వెనుక ఉద్వేగం తప్ప నిర్మాణాత్మకత లేదని, అలా గే చలానికి జీవితపు చివరిలో తప్ప జీవితాన్ని గురించిన నిర్దిష్ట తాత్వికత ఏర్పడ లేదని" వ్యాఖ్యానించారు. చలం అభిమానులు దీనిని అంగీకరించకపోవచ్చు కానీ, స్త్రీల అస్తిత్వం కోసం సాగిన స్త్రీవాదాన్ని ఇతివృత్తంగా రచనలు చేసిన చలం, స్త్రీలని వారి అస్తిత్వాల నుండి పారిపోమ్మని సందేశాన్ని ఇవ్వడం నచ్చిన సంబంధాలను ఏర్పరచుకొనే స్వేచ్ఛని ఇవ్వడం వల్ల విఫలం అయ్యాడని జగమెరిగిన సత్యం.

ఈ విధంగా సుదర్శనం విమర్శనా పద్ధతులను వివరిస్తూ, రచయిత ఏం చెప్పాడని కాక, ఎట్లా చెప్పారు అని పరిశీలించాలని, మారుతున్న కాలంతో పాటు, సాహిత్యంలో కొత్తపోకడలు వస్తాయి. కాబట్టి సాహిత్యాన్ని విమర్శించి, వ్యాఖ్యానించే మార్గాలు విభిన్నంగా రూపొందాలని సందేశాన్నిచ్చారు. అలాగే రచయిత చీకట్లో మునక వెలుతురులో దారి వెతుక్కుంటూ వెళ్ళవచ్చు.కానీ విమర్శకుడు ఆ దారిలోనే దీపం పట్టుకొని వెళ్ళాలని అధునిక విమర్శకులకు మార్గదర్శనం చేశారు. ఈ విధంగా తెలుగు విమర్శకు ఒక ప్రామాణికమైన, బహుముఖమైన ధోరణికి శ్రీకారం చుట్టారు. 1964 నుండి 1984 వరకి నూరు సమీక్షలు చేసిన, సుదర్శనం గారు 2001లో తుదిశ్వాస విడిచారు. అయినా సహృదయ పాఠకుల హృదయాలలో, తెలుగు సాహిత్య విమర్శలో సుదర్శనం గారి స్థానం సురక్షమైనది.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. అర్.ఎస్. సుదర్శనం-నవలలు పరిశీలనం-డా॥ వై నాగయ్యగారు
2. ఆర్.ఎస్ సుదర్శనం సాహిత్య దృక్పథాలు- బి. తిరుపతి రావు





# అన్నమయ్య - పురందరదాసు

- ఆచార్య ఎం. రామనాథంనాయుడు, తెలుగు విభాగం, కర్నాటక సార్వత్రిక విశ్వవిద్యాలయం, మైసూరు.

అన్నమయ్య పదకవితాపితామహుడుగా తెలుగులో కీర్తింపబడితే పురందరదాసు కర్నాటక సంగీత పితామహుడుగా కన్నడంలో కీర్తిగడించాడు. వీరిద్దరూ వారి వారి భాషలలో వైష్ణవ భక్తిని పెంపొందించాలని, సామాజిక చైతన్యం తీసుకురావాలని ఆరాటపడ్డారు. శిష్ట మరియు జానపదసంస్కృతిని కాపాడుతూనే జనజీవనం గురించి ఎన్నో కీర్తనలను రచించారు. అన్నమయ్య సాక్షాత్తు కలియుగదైవమయిన శ్రీ వేంకటేశ్వరస్వామిని స్తుతిస్తే, పురందరదాసు పురందరవిఠలుడిని కీర్తించి ఇద్దరూ ఆయా భాషలలో సంకీర్తనాచార్యులయ్యారు.

దక్షిణ భారతదేశ వాగ్గేయకారుల్లో అన్నమయ్యకు, పురందరదాసుకు ప్రత్యేక స్థానం వుంది. వాసిలోనూ, రాశిలోనూ ఇతరులకు సాధ్యం కానన్ని కీర్తనలు రచించారు. సంగీత సాహిత్యాలను మేళవించి, పదాలను శిష్ట సాహిత్యానికి అనుగుణంగా రచించడమనేది వీరి సంకీర్తనల్లో కనిపించే ప్రత్యేక లక్షణాలు. అలాగే వీరి సంకీర్తనలు నృత్యానికి అనుకూలమైనదిగాను, సంగీతా నికి ప్రాధాన్యమైనవిగాను, భక్తి ప్రబోధాత్మకమైనవిగాను, శృంగారాత్మక- మైనవిగాను సమ్మిళితమై వుండడం వల్ల తరతమ భేదాలు లేకుండా అందరినీ ఆకట్టుకుంటున్నాయి. వీరు ఏ భాషవాడినా, ఎలా వర్ణించినా, భావాలను ఏ తీరుగా చెప్పినా, ఏ దేవుడిని స్తుతించినా అందులో మనకు గోచరించేది ఒకే తత్త్వం. అదే భక్తితత్త్వం.

అన్నమయ్య చిన్నతనంలోనే తిరుమలకు వెళ్ళి అక్కడ అలవేలుమంగమ్మ ఇచ్చిన ప్రసాదం మూలంగా సరస సంపన్నుడవుతాడు. ఆశువుగా అలవేలు మంగమ్మ శతకం చెప్పి, తర్వాత తిరుమలవాసుడిని దర్శించి పులకించి పోతాడు.

పురందరదాసు చిన్నతనంలో తండ్రి దగ్గర వడ్డీ వ్యాపారం ఎలా చేయాలని నేర్చుకున్నాడు. తండ్రి మరణానంతరం ధనం కూడబెట్టడమే ధ్యేయంగా కాలం గడిపాడు. ఇతని అసలు పేరు శ్రీనివాసనాయక. పరమ పిసినారి. ఇతడు పంఢరినాథుని పరమభక్తుడు కావడానికి అతని భార్య సరస్వతీబాయి కారణం.

"యౌవనదల్లి శ్రీహరిపాదనంబదే
మూవత్తు వరుష మోహాబ్ధియల్లి బిద్దె"

అని అన్నాడు. అంటే యుక్తవయసులో శ్రీహరిపాదాన్ని నమ్ముకోకుండా ముప్పయి సంవత్సరాలు మోహమనెడి సముద్రంలో పడి మోసపోయానని బాధపడ్డాడు.

క్రీ.శ. 1525లో అంటే శీనప్పకు 40సం.లు. అప్పుడు వ్యాసరాయలు అతనికి దీక్షనిచ్చి, మధ్వమత సిద్ధాంతాల్ని ఉపదేశించాడు. హరిదాసు జీవితంలో పాటించాల్సిన పద్ధతుల్ని వివరించాడు. అనాటి నుండి శ్రీనివాస నాయకుని పేరు మారి "పురందరదాసు" అయింది. దాస జీవిత మాధుర్యాన్ని చవిచూచాడు పురందరదాసు. దాంతో దాస సాహిత్యానికి, కర్నాటక సంగీతానికి సోపానాలు నిర్మించాడు. పురందరదాసు కీర్తనలు గుణంలోనూ, మౌలికతలోనూ ఉపనిషత్తుల సారానికి ఏమాత్రం తీసిపోలేదు. అందుకు వ్యాసరాయలు "పురందరోపనిషత్తు" అని అతని కీర్తనల్ని ప్రశంసించాడు.

అన్నమయ్య పెనుగొండ ప్రభువైన సాళువ నరసింగ రాయలతో హరినామ స్మరణ చేసే నాలుక నరుని నామం స్మరించలేదని గట్టిగా చెప్పాడు. దాంతో కోపించిన రాజు అన్నమయ్యను సంకెళ్ళతో బంధించమని అదేశిస్తాడు. బంధీ అయిన అన్నమయ్య

"ఆకటివేళల అలపైన వేళల
వేకువ హరినామమే దిక్కు మరిలేదు"

అనే కీర్తన పాడడంతో సంకెళ్ళు ఊడిపోతాయి. ఇక్కడ పోతన భాగవతంలోని ఆత్మార్పణా పూరితమైన గజేంద్రుని ఆర్తి కనబడుతుంది. అహంకారం నశించి, తన సర్వస్వాన్ని

భగవదర్పితం చేసినప్పుడే భగవంతుడు భక్తుడిని స్వీకరించేది.

అన్నమాచార్యులలాగానే పురందరదాసు నరస్తుతిని వ్యతిరేకించాడు. ఆయన ఎవరి మీద ఆధారపడలేదు. ఉన్న సంపత్తునంతా పేదలకు పంచి, తాను భిక్షాటన చేసి, సంసారం సాగించిన భగవద్భక్తి సంపన్నుడు. నరస్తుతిని ఇలా వ్యతిరేకించాడు.

"హిందిల్లా స్వామి ముందిల్లా గో
వింద నీనిల్లదె ఇహపరవిల్ల
నరస్తుతిసి నాలిగె బరడాయితల్ల
పరవిన ఇహవిల్ల నరజన్మ స్థిరవల్ల
నరగె పామరగె పాపద పంజరగె"

నాకు ముందు వెనుక ఎవరూ లేరు. గోవిందుడు లేకపోతే ఇహపరాలు లేవు. మానవులను స్తుతించడం నాకు చేతకాదు. నరులను స్తుతించే నాలుక నిస్సార మవుతుందని పలువిధాలుగా మానవుని స్తుతించడం మంచిది కాదని చెప్పుతున్నాడు పురందరదాసు.

అన్నమయ్య తన జీవిత కాలంలో రోజుకొక కీర్తన చొప్పున 32 వేల సంకీర్తనల్ని రచించాడని ప్రతీతి. అయితే పురందరదాసు ఏకంగా 4 లక్షల 75 వేల సంకీర్తనలు రచించాడని చెపుతారు. వీరిద్దరూ దైవాంశ సంభూతులు సాక్షాత్తు నారద స్వరూపులు. వీరి సంకీర్తనలు యావత్తూ లోకోక్తులు, వీరి జీవితసారం మానవాళికి ఆదర్శనీయం. అల్పాక్షరాల్లో అనల్పార్థం అంటే "మర్రిచెట్టు విత్తనంలో దాగినట్టు" రచనలు చేసి, వర్ణనా నైపుణ్యం ప్రదర్శించిన భాగవోత్తములు చాలామంది వున్నారు.

విగ్రహారాధనను విమర్శించేవారిని దృష్టిలో పెట్టుకొని విజయదాసులవారు ఒక కీర్తన రాశారు.

"కల్లు భజిసిదరె కైవల్య తోరువుదో" 'రాతిని భజిస్తే కైవల్యసిద్ధి' అని వాక్యార్థం. 'కల్లు' అంటే కన్నడ భాషలో 'రాయి' అని అర్థం.

కల్లును (మంథరపర్వతాన్ని) చిలికితే అమృతం పుట్టింది.

కల్లును (గోవర్ధన పర్వతం) ఎత్తడం వల్ల గోవుల సంరక్షణకు అవకాశం కలిగింది.

కల్లును (శిలాకారమై పడిన అహల్య) తాకగా రాతి రూపం నాతి రూపమైంది.

కల్లును (సముద్రంలో వానరులు పడవేయగా) వేయడంవల్ల లంకకు దారి ఏర్పడింది.

అలాగే గోపాలదాసు "అవరోగవో ఎనగె" అన్నాడు. మనిషి అన్నాక రోగాలు తప్పవు. ఓపికున్నంత వరకు రోగాన్ని దాచుకోవడం సహజం. మితిమీరితే విధిలేక వైద్యుని దగ్గరికెళ్ళడం మానవస్వభావం. తన రోగమేమిటో వైద్యునికి చెప్పడం రోగి లక్షణం.

గోపాలదాసు ధన్వంతరి దగ్గరికెళ్ళాడు. తన రోగ లక్షణాల్ని చెప్పాడు. కళ్ళు కనబడటం లేదు. చెవులకు వినే శక్తి తగ్గింది. నాలుక తడబడుతుంది. రుచులు అరుచులవుతున్నాయి. చేతులకు చలనశక్తి లేదు. వాసనలు పసిగట్టే స్థితి ముక్కుకు లేదు అని చెప్పడంలో విశేషమేమీ లేదు. కాని హరిమూర్తిని కళ్ళు దర్శింపలేక పోతున్నాయి. హరికీర్తన వినే శక్తి చెవులకు లేదనడంలో వృద్ధాప్య సహజ లక్షణాల వ్యథను తెలిపాడు.

అదే సందర్భంలో హరిమూర్తి దర్శనాకాంక్ష. హరికథ శ్రవణానురక్తి. హరిసేవ ఆకాంక్ష వ్యక్తమవుతాయి.

"అనాదికాలద భవరోగ కళెయయ్య
నానెందిగూ మరెయె నీమాడిదుపకార"

నా రోగాన్ని నయం చేయవయ్యా భగవంతుడా! నీ ఉపకారాన్ని ఆజన్మాంతం మరచి పోలేనయ్యా అనడంలో భక్తుని ఆర్తి కనిపిస్తుంది.

నిత్య జీవితంలో మనిషికి ఆరోగ్యం అనేది భౌతిక శరీరానికి మాత్రమే కాదు, ఆధ్యాత్మిక ఔన్నత్యానికి కూడా అవసరం. అన్నమయ్య "శ్రీ వేంకటాద్రి మీద మందు" సర్వరోగ సంజీవిని అని నిరూపించాడు. ఇది గురుదత్తం. వేదవేద్యులు వెతికేది. ఆది అంతం లేనిది. అన్నమయ్య దృష్టిలో జన్మరోగాదులను లేకుండా చేసేది 'శ్రీ హరినామ సంకీర్తనం'. 'శ్రీహరి పాదతీర్థం చెడని మందు' అని అన్నమయ్య అన్నాడు. అలాగే అన్నమయ్యకు "పుడమిధరుడు మాకు భువనౌషదము" అనేది గట్టి నమ్మకం కూడా.





లోకంలో గురువుల మీద భక్తి భావన ఉండేది సహజం. అయితే శిష్యులను అభిమానించడం, గౌరవించడం, ప్రశంసించడం దాస సంప్రదాయం లోని ఒక విశిష్ట లక్షణం.

శ్రీపాదరాయలు వ్యాసరాయల్ని "వాదతిమిర మార్తాండ, వాదిశరభభేరుండ" అంటూనే

"యతిగళొళగె నిమ్మంథ దవరుగళ
ప్రతి కాణెను ఈక్షితి యొళు యతిరాయా"!

అని అన్నాడు. అంటే యతిగణంలో నీకు సాటియైన వారు ఈ లోకంలో నాకు కనబడలేదని ప్రశంసించాడు. అలాగే వ్యాసరాయలు పురందరదాసులవారిని

"దాసరెందరె పురందరదాసరయ్య
వాసుదేవ కృష్ణన్న నూసి పూజిసువ"

అని పొగిడారు. వసుదేవుని కుమారుడైన శ్రీకృష్ణుని సభక్తికంగా పూజించే దాసులెవరంటే పురందరదాసుల వారే. ఈ ప్రశంస పురందరదాసులవారి నైతిక జీవనానికి, జనాకర్షక కీర్తనల ప్రచారానికి, నీరాజనం లాంటిది.

పదకవితాపితామహుడు, సంకీర్తనాచార్యులైన అన్నమయ్య కూడా పురందరదాసును ముక్తకంఠంతో పొగిడారు. పురందరదాసుల ప్రతి కీర్తనలో ఓ సందేశం దాగి వుందని అనేక విధాలుగా ప్రశంసించాడు అన్నమయ్య.

పురందరదాసు హంపి నుండి లేదా పురందరపురం నుండి ప్రతి సంవత్సరం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హాజరై, మాడవీధుల్లో ఊరేగుతున్న స్వామివారిని చక్కగా వర్ణించి, కీర్తనలు పాడాడు. ఆయన కన్నడ భాషలోనే కాక సంస్కృతంలో కూడా స్వామివారిని కీర్తించాడు.

"వెంకటాచల నిలయం వైకుంఠపురవాసం
పంకజనేత్రం పరమపవిత్రం
శంఖచక్ర ధర చిన్మయరూపం
అంబుజభవవినుతం అగణితగుణధామం
తుంబురు నారద గాన వినోదం
అంబుధిశయనం అగణిత నామం
పాహి పాండవ పాలం కౌరవ మద హరణం
బాహు పరాక్రమ ఫణిపతి శయనం
అహల్య శాపవిమోచన చరణం
సకల వేద విచారం సర్వజీవినేతారం
మకర కుండలధర మదన గోపాలం
భక్త విపోషణ పురందరవిఠలం"

స్వామి తిరువీధులలో ఊరేగుతున్న సందర్భంలో పురందరదాసులవారు మనో నేత్రాలతో భవ్య విగ్రహ దర్శనాన్ని కోరుతూనే వాత్సల్యంగా రారా! అని వేనోళ్ళ స్వామిని కీర్తించాడు.

అన్నమయ్య, పురందరదాసులవారు అన్ని రకాల ప్రజల్ని భక్తి పరంగా, మానవతాధర్మాల పరంగా ప్రభావితుల్ని చేయాలనుకున్నారు. వీరి ఆశయం స్వామి సేవ. తద్వారా సాహిత్య సేవ చేయడం. కాబట్టి వీరు సమస్త ప్రజానికానికి విషయం సులభంగా అర్థం కావడానికి ప్రజల వ్యవహారంలోని పదజాలాన్ని మాండలిక పదాల్ని స్వీకరించి తమ కీర్తనల్లో స్వేచ్ఛగా వాడారు. అన్నమయ్య ప్రత్యేకత అంతా గ్రామీణ ప్రాంతాల్లో కళ్ళకు కనిపించే అనేక దృశ్యాల్ని కవితామయం చేయడం. ఆధ్యాత్మిక రహస్యాలు బోధించడం.

1. కసువు కట్టలు వేసి కదా గోవుల చేత కొనరుచు పాలు పిండుకొనేది.
2. సుఖమును దుఃఖమును జోడుకోడెలు అఖిలము కన్నవారు అడ్డ మాడరెపుడు.

పురందరదాసు పదాలతో వ్యావహారిక భాషాధోరణి మరీ ఎక్కువ. అతడు అచ్చమైన పదకవి.

1. బారె గోపెమ్మ నిమ్మ బాలయ్య నళుతానె.
   (రావే గోపెమ్మ మీ బాలయ్య ఏడుస్తాడు)
2. హిడకో బిడబ్యాడ రంగయ్యన పాద
   (పట్టుకో వదలద్దు రంగయ్యని పాదం)

అన్నమయ్య, పురందరదాసుల పదాలలో అనే సామెతలు కన్పిస్తాయి. మచ్చుకు చూద్దాం.

**అన్నమయ్య :**

1. విత్తొకటి వెట్టితేను వేరొకటి మెలచునా?

2. వెన్న పట్టుకొని నేయి వెదకనేల.
3. గోరబొయ్యే దానికిగా గొడ్డలేటికి.
4. ఎంత తొండమున్నా దోమ ఏనుగవునటె.
5. అడవికింగాయు వెన్నెలకరణి.

**పురందరదాసు:**

1. కెట్ట మేలే అరివు బందితయ్య.
   (చెడ్డ తర్వాత బుద్ధి వచ్చింది)
2. కాగెబల్లందె కోగిలంతె స్వరగైవుదా!
   (కోకిలరీతి కాకి పాడగలదా)
3. కాణబల్లనె కురుడ కన్నడియను.
   (గుడ్డివాడు అద్దంలో కన్పిస్తాడా!)
4. ఆనెయ మేలే ఒప్పన శ్వాన కచ్చలు బల్లందె.

(ఏనుగు మీద కూర్చున్నవాడిని కుక్క కరవడానికి సాధ్యమా!)

కన్నడనాడులో అపారమైన వాగ్గేయకార సంపద వుంది. నరహరితీర్థులు, శ్రీపాదరాయలు, వ్యాసరాయలు, పురందరదాసు, గోపాలదాసు, జగన్నాథదాసులు హరిదాస సాహిత్యానికి జీవం పోసిన మహానుభావులు. వీరు మానసభక్తికి ప్రాధాన్యమిచ్చారు. పరిమిత సీమనుదాటి పరమాత్మను సర్వత్ర దర్శించినవారు. ఈ భావనలు తెలిసినవారికే అర్థమవుతాయి.

వీరు "ఏను సుఖవో ఎంథా సుఖవో హరియ
ధ్యాన మాడువర సంగ
సంగవాగలి, సాధు సంగవాగలి
సంగదింద లింగదేహ భంగవాగలి"

అంటూ హరిదాసులు కలిసి పాడడం, తన్మయత్వం చెందడం జరుగుతుంది.

తిరుమల శ్రీవారి దర్శనం సులభంగా చేసుకోవడానికి స్వామి భక్తుడైన హనుమంతుడు సహకరిస్తాడని నేటికీ కన్నడిగుల పరమ విశ్వాసం. వ్యాసరాయలు అందుకే కావచ్చు తిరుమలలో 'బేడి ఆంజనేయ స్వామి'ని ప్రతిష్ఠించాడు. 'బేడికె' అంటే కన్నడంలో 'కోరిక' అని అర్థం. మన కోరిక తీరాలంటే హనుమంతుడిని బేడుకొండని అంటే వేడుకోండని అర్థం. శ్రీరామనామ జపంతో తన జీవితాన్ని సార్థకం చేసుకున్న భక్తాగ్రేసరుడు హనుమంతుడు. అతను దాస్య భక్తికి, నమ్మిన బంటుకు చక్కని ఉదాహరణ.

హరి సర్వోత్తముడు, ఆత్మ నివేదనంతో కూడా భక్తి ముఖ్యం. పరమ భాగవోత్తములైన వారెందరో భగవంతుని లీలా విశేషాలను కీర్తించి, తమ జీవితాల్ని సార్థకం చేసుకుని తరించాడు. అన్నమయ్య, పురందరదాసుల వారు ముక్తికి భక్తి మూలమని, భక్తిలేని ఆడంబరాలు అనవసరమని తెలియజెప్పారు. అలాగే భక్తితోపాటు మానవులు జ్ఞానం సంపాదించాలని కూడా బోధించారు. వైరాగ్యాన్ని వివరించారు.

వీరు మతవైషమ్యాన్ని తొలగించి సామరస్యాన్ని ఆహ్వానించిన మహాపురుషులు. కుల మత భేదాల్ని నిరసించారు. పరమత సహనం వీరిలోని గొప్పదనం. మానవజీవితాల్ని సముద్ధరించిన మహిమాన్వితులు వీరు. నిత్య స్మరణీయులు. చరితార్థులు.

**అన్నమయ్య :**

వేలవేల సంకీర్తనలతో శ్రీ వేంకటేశ్వర స్వామిని ఆరాధించిన తొలి తెలుగు వాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమయ్య. తెలుగు పాటకు ప్రాణం పోసి, పదకవితకు పట్టం కట్టి, జానపదానికి వన్నె తెచ్చిన కవివరేణ్యుడు ఆయన. సంస్కృత వేదాల్లోని సారాన్ని అలతిఅలతి పదాలను అచ్చ తెలుగులోకి మలచి సామాన్యుడిని అందించిన అసమాన్యుడైన పదకవితా చక్రవర్తి అన్నమయ్య.

అన్నమాచార్యుడు 32 వేలకు పైగా సంకీర్తనలతో ముక్తి మార్గాన్ని పరచిన మహనీయుడు. ఆయనది భక్తి మార్గం. కేవలం దానికే పరిమితమయ్యారా అంటే కానే కాదంటారు ఆయన సాహిత్యం సమకాలీన చరిత్రులు.

సమాజ శ్రేయస్సు కోసం పాటపడిన కవి అన్నమయ్య. నందకాంశసంభూతుడైన అగ్రేసర వాగ్గేయకారుడు పదవ్మాయాన్ని అనంతంగా సృష్టించాడు. అవి నిత్య నూతనాలు, సార్వకాలీన సత్యాలు. అంతకు మించి ఆయన రచనలు మానవ వ్యక్తిత్వ వికాసానికి రాజ మార్గాలు.





కులమత భేదాల్ని నిర్మూలించడానికి ఆయన పదునైన ఆయుధంగా సంకీర్తనను ఎంచుకున్నాడు. అనేక సామాజికాంశాల్ని తన పాటల్లో ధారాళంగా వివరించిన సంఘసంస్కర్తగా నిలిచాడు. ఈ పదప్రయోగాలు నిరంతర మధురాలు. అరిషడ్వర్గాలనే లోపలి శత్రువుల్లో కోపం బహుబలమైంది. దుర్గుణమైన ఆ కోపాన్ని సంకీర్తనల ద్వారా అన్నమాచార్య నిరసించాడు.

"చలముగోపంబు దనుజంపేటి పగతులని తెలిసినది
యిదిగదా తెలివి
కోపము మానితేను కోటిజపాలు సే యుట
సరవి కోపించకుంటె జన్మమెల్ల సుఖమె"
అని బోధించాడాయన.

ఒక సంకీర్తనతో "సమబుద్ధే యిందరికి సర్వవేదసారం" అంటాడు అన్నమయ్య. సమబుద్ధి అంటే అన్ని ప్రాణులపట్ల సమత్వభావం కలిగి సామరస్యంగా ఉండటం. మనిషిలోని దుర్గుణం అత్యాశ. దాని గురించి ఆయన 'కడుపులోని వుండు కడలేని యాస' (ఎంతకీ తగ్గదు అని అర్థం) అని వ్యాఖ్యానించాడు. అలాంటి ఆసవిడిచినగాని యధిక సుఖము లేదు అని చాటాడు. అత్యాశ విడిచిపెట్టిననాడే మనిషికి నిజమైన సుఖం కలుగుతుందని ఆ సంకీర్తనాచార్యుడి భావన.

మానవుడిలోని ఒక దుర్గుణం స్వార్థం. అతడు తాను, తన కుటుంబం అనే ఇరుకైన భావనతో ఆలోచిస్తున్నాడు. కాని సమాజ శ్రేయస్సు గురించి పట్టించుకోవడం లేదు. స్వార్థమే అతడితో చెడుపనులు చేయిస్తుంది. స్వార్థపరుడైన మనిషికి సంబంధించి అన్నమయ్య 'తను దాను బ్రతుకేటి సుఖము' అని ఆక్షేపించాడు. మరో ముందడుగు వేసి పరపీడన సేయు కంటె పాపము మరెందులేదు. పరోపకారము కంటే బహు పుణ్యము లేదు అని నిత్య సత్యం ప్రకటించాడాయన. 'నిక్క మెరిగిన మహానిత్యుడే మనుడు' అంటూ అన్నమాచార్యులకు కులవ్యవస్థ పై తిరుగులేని బాణాన్ని సంధించాడు. పంచభూతాలకు లేని భేదాలు ఈ మనుషులకెందుకు అని సమాజాన్ని నిలదీసిన ఆయన అసలైన సత్యాన్వేషి.

"దానమే భూషణము తీసరు హస్తములకును
మానమె భూషణము మనుజులకును
రాజులకు నీతియె భూషణము
సుగుణమె భూషణము సాధులకును"

అని చాటి చెప్పారాయన. నిజమైన ఆభరణాలనే ధరించాలనడంతో పాటు దాన్ని ఆచరించి చూపిన ధన్యుడు అన్నమయ్య.

కాంతా కనకాదులు అనాదిగా మనిషిని బలహీనుణ్ని చేస్తున్నాయి. ఆ రెండింటి వల్ల కలిగే దుష్ఫలితాల్ని ఆయన అనేక సంకీర్తనల్లో వెల్లడించాడు. చెడు ఫలితాలన్నిచ్చే కామాన్ని విడిచిపెట్టాలని ఉద్బోధించాడు. అప్పు, అవినీతి ఈ రెండింటినీ మనిషి జీవితంలోకి చేరనివ్వరాదన్నదే అన్నమాచార్యుడి హితబోధ.

"అప్పు లేని సంసారమైన పాటే చాలు
తప్పు లేని జీతమొక్క తారమైన చాలు"

అంటూ మానవాళికి మార్గం చూపించాడు. దేవుడి రూపాలు, వాటి ఎక్కువ తక్కువల గురించి పోట్లాడుకునే మానవుల్ని ఉద్దేశించి "చూపెద నిదియె సత్యము నుండి" అంటారాయన. "బ్రహ్మమొక్కటె పరబ్రహ్మమొక్కటె" అంటూ సంకీర్తనద్వారా అన్నమయ్య శాశ్వత సత్యాన్ని ఆవిష్కరించాడు.

అన్నమయ్య పదాలు సంకీర్తన ఔషధాలు. అవి సమాజంలోని రుగ్మతల్ని దూరం చేయడానికి వుపయోగపడతాయి. సమ సమాజ నిర్మాణ లక్ష్యం ఆయన కీర్తనల్లో వెల్లి విరుస్తుంది.

తెలుగులో పదకవితా పితామహుడైన అన్నమయ్య కేవలం సంగీతజ్ఞుడు కాదు. తంబూర పట్టుకుని తందనాలు ఆడినవాడు కాదు. తన కీర్తనలతో కవులకు హెచ్చరిక చేశాడు. పరంపరగా వచ్చే మార్గంలో నడుస్తూ కొత్త దారికి దిశానిర్దేశం చేశాడు. అన్నమయ్య పాతదయినా కొత్త పంథాలో చెప్పడం ఆయన ప్రత్యేకత.

అన్నమయ్య ఏ భాషవాడినా, ఎలా వర్ణించినా, భావాన్ని ఏ తీరులో చెప్పినా, ఏ దేవుడిని స్తుతించినా అందులో మనకు గోచరించేది ఒకే తత్త్వం. అదే భక్తి తత్త్వం.

"ఏ వేల్పు సర్వేశుడేవేల్పు పరమేశు
దేవేల్పు భువనైక హిత మనోభావకుడు
యేవ్వేల్పు కడు సూక్ష్మమే వేల్పు కడు ఘనము
ఆవేల్పు తిరు వేంటకాద్రి విభుడు"

అని తన్మయత్వంతో శ్రీ వేంకటేశ్వరుడిని పొగడిన పరమ భక్తశిఖామణి తాళ్ళపాక అన్నమయ్య.

అన్నమయ్య అవతరణతో ఆంధ్ర సాహిత్యంలో భక్తి కవిత్వం వెల్లి విరిసింది. తనకు పూర్వం వున్న పురాణ పద్ధతిని కాని, కావ్యానువాద విధానాన్ని కాని స్వీకరించక సరికొత్త రీతులు సంకీర్తనా సాహిత్యాన్ని సృష్టించిన ప్రతిభా శాలి అన్నమయ్య. శ్రీ వేంకటేశ్వరుని ఆస్థాన కవియైన అన్నమయ్య రచించిన ఒక్కొక్క పదం ఒక్కొక్క ప్రబంధం.

అల్పాక్షరాల్లో అనల్పార్థ రచన చేసి వర్ణనా నైపుణ్యం ప్రదర్శించిన పదకవితా పితామహుడు అన్నమయ్య. ఇతను తిరుమలేశుని వరప్రసాదంతో జన్మించాడు కాబట్టి ఆయన "ఆడిన మాటెల్ల అమ ృతకావ్యంగా, పాడిన పాటెల్లా పరమగానంగా" వర్ధిల్లింది.

పెద్దలకు, పుణ్యపురుషులకు, దేవతల పాదాలకు మనం నమస్కరిస్తాం. అంటే గౌరవిస్తాం. అలాగే మహా విష్ణువు దేవతల శత్రువైన బలిచక్రవర్తిని అణచడం కోసం వామనావతారం ఎత్తి, ఒక అడుగుతో ఆకాశాన్నంతా ఆక్ర మించగా బ్రహ్మదేవుడు అతని పాదాన్ని భక్తితో కడిగాడు. అలా బ్రహ్మచేత కడగబడినపాదం బ్రహ్మమే తానైన పాదం, భూమిని కొలిచిన పాదం. అహల్య పాపాల్ని ప్రక్షాళన చేసిన పాదం, కాళీయుని తలపై పెట్టిన పాదం. లక్ష్మీదేవి ప్రేమతో పట్టిన పాదం, గరుత్మంతునిపై అధిరోహించిన పాదం, భక్తులకు అనేక విధాలుగా మోక్షాన్నిచ్చే పాదంబీ అని స్వామివారి పాదాన్ని అన్న మయ్య బహువిధాలుగా కీర్తించాడు.

"బ్రహ్మకడిగిన పాదము
బ్రహ్మము తానైన పాదము
చెలఉగివసుధగొలచిన పాదము
బలితల మోపిన పాదము
తలకు గగనము తన్నిన పాదము
బలరిపుఉగాచిన పాదము
కామిని పాపము కడిగిన పాదము
పాముతలనిడిన పాదము
ప్రేమపు శ్రీసతి పిసికెడి పాదము
పామిడి తురగపు పాదము
పరమ యోగులకు పరిపరివిధముల
వరమొసగెడి నీ పాదము
చిరు వేంకటగిరి తిరమని చూపిన
పరమపదము నీ పాదము".

ఆంధ్ర పదసాహిత్యానికి తాళ్ళపాక వారి సేవ అపూర్వం. వారిది కవి, పండిత, గాయక కుటుంబం. సంగీత సాహిత్యాల్ని భక్తి ప్రచారానికి ప్రముఖ సాధ నాలుగా ఎన్నుకొన్నారు. తాత్విక ద ృష్టితో విశిష్టాద్వైతాన్ని లోకానికి చాటారు. వీరి వంశస్థులంతా ఏడుకొండలో నెల కొన్న శ్రీ వేంకటేశ్వర స్వామిసేవకు అంకితం అయ్యారు.

ఆంధ్రపద సాహిత్యానికి ఎనలేని సేవచేసిన వారిలో తాళ్ళపాక అన్నమయ్య ప్రథముడుగా, తొలి తెలుగు వాగ్గేయకారుడిగా ప్రసిద్ధి చెందాడు.

అన్నమయ్య జానపదుల భాషకు, బాణీలకు అక్షర రూపాన్ని కల్పించి, శిష్ట సాహిత్యంతో సమాన గౌరవం కలిగించాడు. అందువల్ల సంగీత, సాహిత్య, పారమార్థి కాలు త్రివేణీ సంగమంగా అన్నమయ్య సాహిత్యం ఆంధ్రుల మదిలో చిరస్మరణీయమైంది.

తాళ్ళపాక కవుల సాహిత్యాన్ని గురించి డా. వేటూరి ఆనందమూర్తిగారన్న మాటలు చిరస్మరణీయాలు.

"తాళ్ళపాక వారి సాహితీ మందిరమునకు మతము పునాది", సంస్క ృతాంధ్రములు కట్టడపు శిలలు, సంకీర్తనాది సాహితీ ప్రక్రియలు సోపానములు. అందలి ఆరాధ్య దైవము శ్రీవేంకటేశ్వస్వామి. ధర్మార్థ కామ మోక్షములు నాలుగు ప్రాకారములు, మధుర కవితలు ద్వారం వాకిళ్ళు, సార్వజనీనము, సర్వకాలికమునగు ఉత్తమ భావ సంపద తన్మందిర శ్రీ భండారము. ఆ కవులే అర్చకులు, భక్తియే భగవత్ప్రసాదము. గానమే స్వామి రంగరంగభోగము, రసికవర్యులే యాత్రికులు. ఇదియే వారి కవితా స్వరూపము.



BHAVAVEENA
Vol. 17, Issue. 3, March (1) - 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal Sl.No. 34
under Arts and Humanities Category

నరసింగరాయలు ఒక రోజు అన్నమయ్యను తన రాజధానియైన పెనుగొండకు రప్పించుకొని అతని చేత వేంకటేశ్వరుని మీద కీర్తనలు పాడించి సత్కరించాడు. అక్కడే వుండేందుకు ఏర్పాటు చేశాడు. తర్వాత రాజుకు చాపల్యం తలెత్తి, రజోగుణం ప్రకోపించి స్వామి మీద పాడినట్లే తన మీద కూడా ఒక కీర్తన పాడమని కోరాడు. అన్నమయ్య అసహ్యించుకొని "హరిముకుందుని కొనియాడవావాలుక నరుడైన నిన్ను కొనియాడనేరదని" నిర్మొహమాటంగా నిరసిస్తూ, నిన్ను నీ స్నేహాన్ని విడిచి వేంకటాద్రికి వెళుతున్నానని సభా నిష్క్రమణం చేసి బయలుదేరబోయాడు. రాయల అహం దెబ్బతిని రాచ రికం బుసలుకొట్టింది. తనకోర్కెను తిరస్కరించిన అన్న మయ్యను బంధించమని అజ్ఞాపించాడు.

"అకటివేళల - అలపైన వేళల
హరినామమే - దిక్కుమరిలేదు"

అనే కీర్తనను పాడగా సంకెళ్ళు తెగిపోయాయి.

అన్నమయ్య తిరువేంకటనాథుని అనుదిన సేవ లన్నంటిలోనూ పాల్గొంటు పరవశించి తన సంకీర్తనలతో శ్రోతలను పరవశింపజేసేవాడు. ఉత్సవాలు, ఊరేగింపుల లోనూ పాల్గొని భక్తులకు నూతనోత్సాహం కలిగించేవాడు. స్వామికి మొట్టమొదటిసారి కల్యాణోత్సవం చేయించి కన్యాదాతగా వ్యవహరించాడు.

భగవంతుణ్ణి 'భక్తి' అనే పదకుసుమాలతో కీర్తించి దశదిశలా తన కీర్తి వ్యాపించేవిధంగా సంకీర్తనా యజ్ఞాన్ని చేశాడు. తరువాతి వాగ్గేయకారుల మీద, తన వంశస్థుల మీద తన ప్రభావాన్ని కవులకు కూడా ఆదర్శ ప్రాయుడ య్యాడు. తాను చేపట్టిన అన్ని రంగాల్లో విప్లవాత్మకమైన చైతన్యాన్ని తెచ్చి ఆంధ్ర సాహిత్య చరిత్రలో అమరకోశమై మరవురాని మార్గదర్శక మణిదీపంగా వెలు గొందుతున్నాడు.

**పురందరదాసు :**

హరిదాసు సంస్కృతికి పెట్టింది పేరు పురందరదాసు. ఆయన మాట పాటయింది. తలకు తట్టింది సుళాదైంది. తిని త్రేచింది ఉగాభోగాలైంది. ఆయన పాటలు గంధర్వ గానానికి ప్రేరేపితాలు. ఆయన సామాన్య ప్రజలకు చేరువై, ఇంటింటికీ సాహిత్యం, సంగీతం, ఆధ్యాత్మికం ప్రసరించాలనే కోరికతో భగీరథుడయ్యాడు. అతను ఊరూరా వివేకంతో సంచరించాడు. ప్రజలతో వినయంగా నడుచుకున్నాడు. వారి ఆశయాలకు విలువనిచ్చాడు. హరిదాసులంటే ఇలా వుండాలనే విధంగా వుండేవాడు.

నారదునివలె పురందరదాసు తిరుగాడే దేవుడ య్యాడు. సత్యానికి పరంజ్యోతిలా వెలిగాడు. భక్తి గొప్ప తనాన్ని తన కీర్తనల ద్వారా అమ ృతవాహినిలా శతమానాల వరకు నిలిచివుండేటట్టు తీశాడు.

మానవజన్మ గొప్పదన్న విషయాన్ని కీర్తనలద్వారా చెవికింపుగా వుండేటట్టు రక్తి కట్టించాడు. ఆయన ప్రజల ఉత్తమ జీవన విలువలను సంగీత రూపంలో సరళమైన కన్నడభాషలో, పండితపామరులందరికీ అర్థమయ్యేటట్టు చెప్పడానికి పూనుకున్నారు. మాటల ద్వారా కాకుండా పాటల రూపంలో చెప్పాడు. అందువల్లనే పురందరదాసు నోటినుండీ వెలువడ్డ మాటలన్నీ పాటలయ్యాయి. ఆయన నోరుతెరిస్తే పదపద్యాల ధార పొంగి పొరలు తుంటుంది. ఎగిసిపడే సంగీత జలపాతం అవుతుంది. ఆయన కళ్ళతో చూచినదంతా నవనీతం చేస్తాడు. సమా జానికి అపురూపమైన జ్ఞాన సంపత్తును అందించాడు.

హరిదాస సాహిత్యం అంటే సాహిత్యం, సంగీతం, సంస్క ృతులతో కూడుకున్న త్రివేణీ సంగమం. అటువంటి సాహిత్యాన్ని రూపించడం సమృద్ధి చేయడం, జనప్రియం చేయడంలో పురందరదాసు కృషి, పట్టుదల మహోన్నత మైనది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా దాస సాహి త్యాన్ని సంఘటితం చేసిన కీర్తి పురందరదాసుది. ఎంతటి సుప్రసిద్ధ సంగీత విద్వాంసులకైనా సహా సంగీత ప్రపం చానికి మూలమైన వారు కర్నాటక సంగీత పితామహుడైన పురందరదాసు. ఆయన సంగీతం ద్వారా భక్తితో కూడు కున్న జ్ఞానాన్ని గంగాప్రవాహంలా సామాన్య ప్రజల ఇళ్ళకు పారించి హరిదాస సాహిత్యానికి, కర్నాటక సాహిత్యానికి బంగారుబాట వేశారు.

సమాజంలోని ప్రతి ఒక్క వ్యక్తిని మంచి నడవడికలతో అత్యుత్తమ జీవనం వైపు నడిపించడానికి కంకణం

BHAVAVEENA
Vol. 17, Issue. 3, March (1) - 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal Sl.No. 34
under Arts and Humanities Category

కట్టుకుని తన కీర్తనల ద్వారా మానవ విలువలను వ్యక్తీకరించాడు. అలాగే మానవుల మనస్సునూ, బుద్ధినీ శుభ్ర పరచి, హృదయాన్ని సంస్కరణ చేసి ఉత్తమ సంస్కారాన్ని అందించే అత్యుత్తమ సాహిత్యాన్నీ, సంగీతాన్ని సృష్టించి, కొత్త పరంపరను నిర్మించాడు.

హరిదాసుల జగత్తులో పురందరదాసు సంగీత ప్రపంచానికి గాలిలో గంధం వ్యాపించినట్టు వ్యాపించాడు. ఆయన చేతిలో తంబూరపట్టుకుని, కాళ్ళకు గజ్జెలు కట్టి అడుగులు వేస్తూ పెద్దతట్ట నెత్తుకుని భిక్షకోరుతూ సంచరించేవాడు. ఆయన హరిదాస సంస్కృతికి (నిదర్శనం) పట్టుగొమ్మ.

కర్నాటక దాససాహిత్యం నిండుకుండవంటిది. పురందరదాసు కర్నాటక సంగీతానికి గంగోత్రివంటివాడు. కర్నాటక సంగీత స్థాపనాచార్యుడుగాను, కర్నాటక సంగీత పితామహుడుగాను అతనికి అమితమైన గౌరవం దక్కింది. నవకోటి నారాయణుడైన ఆయన ఒక్కసారిగా హరిదాసుడయ్యాడు. తంబూర చేత బట్టి హరిని కీర్తించి, వైకుంఠం తలుపు తట్టాడు. మహావిష్ణువు ఆయన గానానికి ముగ్ధుడై అతనివైపు చూచాడు.

పురందరదాసు అసలుపేరు శ్రీనివాసనాయక. తల్లి రుక్మిణి, తండ్రి వరదప్పనాయక. భార్య సరస్వతిబాయి. ఇతను మహారాష్ట్రలోని పురందరఘడకు చెందినవాడు. తర్వాతి కాలంలో విజయనగరానికి దగ్గరివాడయ్యాడు. 1485 నుంచి 1565కాలంలో జీవించాడు.

శ్రీనివాసనాయక ఐశ్వర్యంలో నవకోటి నారాయణుడు. పరమపిసినారి. ఇతనిని పరీక్షించడానికి భగవంతుడు వృద్ధ బ్రాహ్మణుని వేషంలో మనవడి ఉపనయనానికి డబ్బును అప్పుగా అడుగుతాడు. శ్రీనివాసనాయక డబ్బులేదని ఆరునెలల పాటు అతనిని తన అంగడి దగ్గరకు తిప్పించుకుంటాడు. వృద్ధ బ్రాహ్మణుడు అలుపూ సొలుపూ లేకుండా ఇతని దగ్గరకు తిరిగి తిరిగి చివరకు అతని ఇంటికి వెళ్ళి సరస్వతీబాయిని దానం చేయమంటాడు. ఆమె తన సొత్తంటూ ఏదీ లేదు, నీకివ్వడానికి నా దగ్గర ఏముందని సమాధానం చెపుతుంది. అప్పుడు అతను మీ తల్లిదండ్రులు నీకవసరాలకని పెట్టిన ముక్కుపుల్లను చూపించి ఇవ్వమని అడుగుతాడు. ఆమె దయాగుణం కలది. వెంటనే ముక్కుపుల్లను తీసి ఇచ్చేస్తుంది. దాన్ని తీసుకున్న బ్రాహ్మణుడు పరుగు పరుగున వెళ్ళి శ్రీనివాస నాయకునికి ముక్కరను ఇచ్చి డబ్బులడుగుతాడు. అతను ముక్కరను బాగా పరిశీలించి ఇది తన భార్యదేనని పసిగట్టి, ఆ ముక్కరను అంగడిలోనే భద్రపరచి, వృద్ధునితో ఈ ముక్కర చాలా ఖరీదైనది. అంత డబ్బు ప్రస్తుతానికి అంగడిలో లేదు. ఇంటికెళ్ళి తీసుకువస్తానని చెప్పి వెళ్ళాడు. ఇంటికి వెళ్ళి భార్యను పిలిచి, ముఖం చూచి ముక్కర ఎక్కడ అని గద్దించాడు. ఆమె భయపడి స్నానం చేసేటప్పుడు అక్కడ తీసి వుంచానని చెప్పి, పూజగదిలోకి వెళ్ళి విషం తాగాలనుకుని గ్లాసును తీసింది. అందులో శబ్దం రాగా చూస్తే ముక్కర. ఆశ్చర్యంతో తీసుకెళ్ళి భర్తకు ఇస్తుంది. అతనికి అర్థం కాలేదు. ముక్కరను చేతిలో పట్టుకుని అంగడికెళ్ళి, భద్రపరచిన ముక్కరను చూస్తే లేదు. ఇదంతా విష్ణు మాయ అని తలచాడు.

ఇంటికెళ్ళి విషయాన్ని భార్యకు చెప్పాడు. ఆమె మీరెంత పుణ్యం చేసుకున్నారు. ప్రతిరోజూ ఆరునెలల పాటు భగవంతుడిని దర్శించారు. అలాగే నేను నీ భార్యనైనందుకు నేనెంత పుణ్యవంతురాలినని సంతోష పడ్డారు. తర్వాత ఆమె సలహా మేరకు తన యావదాస్తిని ఒక తులసిఆకును పెట్టి 'కృష్ణార్పణం' అని చెప్పి తన ధనాన్నంతా దానం చేశాడు.

విజయనగర రాజ్యానికి వెళ్ళి అక్కడ హంపి పట్టణంలో లోకపావనమనే వ్యాసరాయల మఠాన్ని దర్శించుకుని వ్యాసరాయల దగ్గర శిష్యత్వం స్వీకరిస్తాడు. వ్యాసరాయలు శ్రీనివాసనాయకునికి హరిదాస దీక్షను ఇచ్చి పురందరఘడ నుంచి రావడంవల్ల "పురందరదాసు" అని నామకరణం చేస్తాడు. హరిదాస దీక్ష తీసుకున్న పురందరదాసు ఊరూరు తిరిగి ప్రతిరోజూ ప్రజలకు రామనామపాయసం, కృష్ణనామ చక్కెర రుచులను వారి మనస్సుకు హత్తుకునే విధంగా చేశాడు.

వ్యాసరాయల మంత్రోపదేశంతో పురందరదాసు హరిదాస మార్గంలో నడిచి, హరినామ స్మరణతో మహా



BHAVAVEENA
Vol. 17, Issue. 3, March (1) - 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal Sl.No. 34
under Arts and Humanities Category

ప్రవాహాన్ని జనసముదాయంలోకి పొంగిపొరలింపజేశాడు. ప్రజల పాపాలను, దుఃఖాలను పోగొట్టాడు హరిదాసులు సాహిత్యపు మార్గంలో నడిచి ప్రజల హృదయాంతరాలలోనికి భక్తి భగీరథిని, జ్ఞానగంగను పంపించి పండిత పామరులను ఉత్తేజపరిచాడు.

వేదోపనిషత్తుల పండిత భాష సామాన్య ప్రజలకు అర్థం కాదు. వారు మాట్లాడుకునే వ్యవహారిక భాషలోనే కీర్తనలు రచించి, రక్తి కట్టించడం ఆయన గొప్పతనం, ఆయన భక్తుల మనస్సునందు ధైర్యం నింపి, బతుకులో విశ్వాసాన్ని ఇచ్చాడు. తీర్థ క్షేత్రాలను దర్శించుకుంటూ తిరుమలను ఎక్కాడు. భక్తుల హృదయాలలో భగవంతుని చిత్రాన్ని చెక్కాడు.

గురువు ఉపదేశించని జ్ఞానం స్నానం, గానం, మౌనం, మానం వంటివి ఉరగం ఉపవాసం వలె వుంటాయని తెలియజెప్పాడు.

నిజంగా సమాజ శ్రేయస్సు కోరినది పురందరదాసు. ఆయనది గురుదృష్టి. ఆ దృష్టితో చూచి భగవంతుడెప్పుడూ పేదల పాలిట వుంటాడన్న సత్యాన్ని తెలిపాడు. ముత్యాలు, రత్నాలు, వజ్ర వైఢూర్యాలను వీధి వీధిలో బల్లలతో అమ్ముతున్న శ్రీమంత సామంత విజయనగరంలోని రాజవీధులలో పురందరదాసు తంబూర వాయించుకుంటూ, జోలి భుజానికి తగలేసుకుని భిక్షాటనకు వెళ్ళిన ఆయన "భిక్షక్కె రాగి తందీరా! యోగ్య రాగి, భోగ్యరాగి, భాగ్యవంతరాగి" నీవు అని చెప్పాడు. అంటే మనిషికి "ఆరోగ్యమే మహాభాగ్యం"అని తేట తెల్లం చేశాడు. మనిషికి కావాల్సింది వజ్రవైఢూర్యాలు కాదు. చక్కటి ఆరోగ్యం అవసరమని, ఆ ఆరోగ్యం 'రాగి సంగటి' తింటే వస్తుందని, వాటివల్ల యోగ్యులు, భోగ్యులు, భాగ్యవంతులవుతారని చక్కగా తెలియజేశాడు. హరిదాసు హరికి దాసుడేకాని ఎప్పటికీ నరదాసుడు కాడని చెప్పాడు.

"వెంకటరమణ వేదాంత నిన్నయపాద
పంకజ, కండమేలె మంకు మానవర బేడిసువుదు"

అంటూ "పంకజ ముఖియరెల్లరు బందు లక్ష్మీ వేంకట రమణనిగె ఆరుతి ఎత్తిరే" అని తాను నమ్మిన దైవానికి నీరాజనం ఇచ్చాడు.

పురందరదాసు శ్రీనివాసునిలో విఠలుని దర్శించి కీర్తించిన మహాభక్తుడు. అభయప్రదాతగా నుతులందుకొన్న శ్రీ వేంకటేశ్వరుని పట్ల అచంచలమైన విశ్వాసంతో గుణగానం చేస్తూ "జీవితం నీటి బుడగలాంటిద"ని తెలియజేశాడు.

కలలో కనిపించిన స్వామిని తనలోనికి ఆహ్వానిస్తూ 'వెంకటరమణనె బారో శేషాచలవాసనె బారో పంకజనాభ పరమపవిత్ర శంకరమిత్రనె బారో' అన్నాడు. అలా అనడంలో శివకేశవులమధ్య ఎలాంటి అంతరం లేదన్నాడు.

తిరువేంకటేశ్వరుని ఆలయంలో పురందరదాసు అన్నమయ్యను దర్శించాడు. ఆయన సంకీర్తనలను విని సంతోషంతో శ్రీ వేంకటేశ్వరుని దర్శించినంత ఆనందంగా వుందని చెప్పాడు. అలాగే అన్నమయ్య కోరిక మేరకు పురందరుడు కూడా కన్నడ కీర్తనలను ఆలపించాడు. ఈ కీర్తనలలో పాండురంగ విఠలుని దర్శనం పొందిన అన్నమయ్య పరవశించి పోయాడు.

ప్రహ్లాదుడిని, ధ్రువుడిని, ద్రౌపదిని, అహల్యను, కుచేలుడిని కాపాడావు. మహాపాపియైన అజామిళుడిని కూడా కాపాడావు. వాడేమైనా నీకు మేనల్లుడా? అని నిక్కచ్చిగా ప్రశ్నిస్తూ నన్ను కూడా నీవే కాపాడు అని ప్రార్థించాడు.

"వినావేంకటేశం ననాథో ననాథః" అంటూ పురందర విఠలుని శ్రీ వేంకటేశ్వరుడిని అద్వైత భావంతో స్తుతించిన సంకీర్తనాచార్యుడు శ్రీ పురందరదాసు.